www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 195 శుక్రవారం, ఏప్రిల్ 10, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

**శాంతియుత నిరసనలతో ఖండించాలి**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**చిత్తూరు,ఏప్రిల్ 9 :** పత్రికల్లో, మీడియాల్లో ఏమైనా అసత్య ప్రసారాలు వస్తే వా టిపైన శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉం దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య మిగతా2లో...



## సామూహిక అత్యాచారం.. యువతి హత్య

**- ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన**

**వర్ధన్నపేట,ఏప్రిల్ 9 :** రాయపర్తి మండలంలో సామూహిక హత్యాచారం తీవ్ర కలకలం రేపింది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిపై నలుగురు యువకులు హత్యాచారానికి మిగతా2లో...

## సోషల్ మీడియా పోస్టింగ్‌లపై హైకోర్టు ఆగ్రహం

**- పోలీసులు కఠినంగా ఉంటే ఇలా జరిగేది కాదని వ్యాఖ్య**


2లో

## జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
- డిప్యూటి సిఎం భట్టి విక్రామర్క వెల్లడి

**ఖమ్మం,ఏప్రిల్ 9 :** కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్దంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్టును గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. మిగతా2లో...



## జీవన్‌రెడ్డికి బీఆర్ఎస్ సాదర ఆహ్వానం

- కేసీఆర్‌కు, జీవన్‌రెడ్డికి 40ఏండ్లకుపైగా స్నేహం : కేటీఆర్
- కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది : జీవన్‌రెడ్డి
- జగిత్యాలలో జీవన్‌రెడ్డితో కేటీఆర్ భేటీ
- 13 లేదా 27న కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకునే అవకాశం



**జగిత్యాల,ఏప్రిల్ 9** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలకపరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి సాదర స్వాగతం పలుకుతున్నట్టు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డితో గురువారం జగిత్యాలలోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. నాయకులు ఎల్.రమణ, కె.విద్యాసాగర్‌రావు, కొప్పుల ఈశ్వర్, కె.సంజయ్ కుమార్, పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి వెళ్లిన కేటీఆర్ జీవన్‌రెడ్డిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి పార్టీలోకి ఆహ్వానించారు. **జిల్లాలో ఘన స్వాగతం.. భారీ బైక్ ర్యాలీ** కేటీఆర్ జగిత్యాల రాకను పురస్కరించుకుని బీఆర్ఎస్ నియోజకవర్గ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశాయి. జగిత్యాల శివారులో పార్టీ నాయకులు మిగతా2లో...



## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

**భారీగా పోలింగ్ శాతం నమోదు**

**అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 9** అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం మిగతా2లో...

## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

- గతంలో కెసిఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా..?
- పొంగులేటిపై ఆరోపణలు కాదు..దమ్ముంటే చర్చకు రావాలి
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,ఏప్రిల్ 9 :**మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, మిగతా2లో...



## సెల్ఫీ పిచ్చి ముగ్గురు యువతుల ప్రాణాలు తీసింది

**- జలపాతం వద్ద సెల్ఫీ దిగుతూ ముగ్గురు మృత్యువాత**

**- మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స**

**అల్లూరి,ఏప్రిల్ 9 :** సరదాగా ఫోటోలు, సెల్ఫీలు తీసుకోవాలని యువత పడుతున్న ఆరాటం వారి ప్రాణాల మీదకు తెస్తోంది. సెల్ఫీ మాయలో పడి తమ వైపు పొంచి ఉన్న ముప్పును తెలుసుకోలేక అనేక మంది యువత ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎన్నో. మిగతా2లో...

## తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

**- మంత్రి సీతక్క వ్యాఖ్యలు**



**మహబూబాబాద్,ఏప్రిల్ 9 :** తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువారం మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడారు. మిగతా2లో...

## పొంగులేటి కాదు.. పొంగులూటీ

- బాంబులు పేలుతాయన్న బాంబులేటి
- అవినీతిని దాచిపెట్టేందుకు నానా తంటాలు
- క్రషర్‌లో జరిగిన అవినీతిని సిఎం స్వయంగా చెప్పారు
- నాదర్‌గుల్ భూములు ప్రభుత్వానివైతే ..హైడ్రా ఎందుకు వెళ్లలేదు
- గొల్లపల్లి రిజర్వాయర్ వ్యతిరేక రైతులకు హరీష్ సంఘీభావం


2లో

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు

# జీవన్‌రెడ్డికి బీఆర్ఎస్ సాదర ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి వందలాది బైకులతో భారీ ర్యాలీగా జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఇప్పటికే కేటీఆర్ ఆయనతో ఫోన్‌లో చర్చలు జరపగా, ప్రత్యక్షంగా భేటీ అయ్యి పార్టీలోకి అధికారికంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్‌రెడ్డి మధ్య 40ఏండ్లకు పైగా స్నేహం ఉందన్నారు. 2014కు ముందు కూడా పార్టీలోకి ఆహ్వానించామని, ఇప్పుడు మరోసారి ఆహ్వానించామని తెలిపారు. రెండ్రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలుస్తానని జీవన్‌రెడ్డి చెప్పారని అన్నారు. **27నెలలు క్షోభ : మాజీ మంత్రి జీవన్‌రెడ్డి** 27నెలలుగా చాలా క్షోభ అనుభవించానని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. ఇప్పుడు కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని, బీఆర్ఎస్‌తో పనిచేస్తే రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడొచ్చని అన్నారు. బీఆర్ఎస్ కంటే మెరుగైన పాలన కోసం కాంగ్రెస్‌కు ఓటేశారని, కానీ రాష్ట్రంలో అభివృద్ధి తిరోగమనంలో ఉందన్నారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో జీవన్‌రెడ్డి నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించగా, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఏప్రిల్ 13 లేదా 27 న కేసీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం.

# పొంగులేటి కాదు..పొంగులూటీ

**వనపర్తి,ఏప్రిల్ 9 :** పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్దాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరె డ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు..

ఇదంతా మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణదారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మా మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని మా అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో సీఎం చెప్పారు. అనుమతులు లేకుండా నడుపుతున్నారని రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారు. అంటే సీఎం చెప్పింది తప్పా.. మంత్రి పొంగులేటి చెప్పింది తప్పా.. అదేంటో తెలియాలన్నారు. నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చారు. నీ కంపెనీకి మైన్ లేదని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు. సీఎం తప్పు చెప్పారని మంత్రి పొంగులేటి ఎందుకు చెప్పలేదు. నువ్వు పొంగులేటి కాదు.. పొంగులూటీ అని దుయ్యబట్టారు. రెండున్నరేళ్లుగా ఎందుకు భూమి ని స్వాధీనం చేసుకోలేదు. ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తుంది. పేదల ఇళ్లపైకేనా హైడ్రా వెళ్తుందని హరీశ్ ప్రశ్నించారు.

# గోదావరి పుష్కరాల్లో ప్రత్యేక సదుపాయాలు

- పుష్కరాల ఏర్పాట్లపై సి.ఎస్ సమీక్ష



**హైదరాబాద్,ఏప్రిల్ 9** రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లపై చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నియమించిన ఈ.ఎన్.సి.లు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలని సూచించారు.

# శంషాబాద్‌లో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**హైదరాబాద్,ఏప్రిల్ 9 :**గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ డ్రగ్స్ దందాకు అడ్డుకట్ట పడటం లేదు. ఈగల్ టీం, పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీల్లో తరచూ డ్రగ్స్ పట్టుబడుతూనే ఉన్నాయి. శంషాబాద్ ఎయిర్ పోర్టులో మరోసారి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు కస్టమ్స్ అధికారులు. గురువారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో రూ. 4.6 కోట్ల విలువ చేసే 13.2 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి థాయ్ ఎయిర్ వేస్ ఫ్లైట్ లో వచ్చిన ప్రయాణికుడి బ్యాగ్ తనిఖీ చేయగా గాంజా లభ్యమైనట్లు తెలిపారు అధికారులు. అతడి నుంచి 13.2 కిలోల హైడ్రోఫోనిక్ గాంజా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు అధికారులు.ప్రయాణికుడితో పాటు డ్రగ్స్ నెట్వర్క్ నిర్వహిస్తున్న మరో నిందితుడిని కూడా అరెస్ట్ చేసినట్లు తెలిపారు కస్టమ్స్ అధికారులు. 2025-26 సంవత్సరంలో మొత్తం 160 కిలోల హైడ్రోఫోనిక్ గంజా స్వాధీనం చేసుకొని 30 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు కస్టమ్స్ అధికారులు.

# వరి కొనుగోలు మరో 2 నెలలు పెంచాలి

- కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ



**హైదరాబాద్,ఏప్రిల్ 9 :** వరి కొనుగోలు సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాసారు. ఈ సీజన్‌లో మరో రెండు నెలల గడవు పెంచాలని కోరారు. రబి 2024-25కు 5 లక్ష మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ టార్గెట్ పెట్టాలని..ఎఫ్‌సీఐ రా రైస్ టార్గెట్ తగ్గించాలని సూచించారు మంత్రి ఉత్తమ్. 8.45 లక్ష మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ ఇంకా పెండింగ్ ఉందని.. ఇప్పటికే గడువు ముగిసిన క్రమంలో మరో 60 రోజులు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఐదు శాతం బ్రోకెన్స్‌తో బాయిల్డ్ రైస్ సరఫరాకు మిల్లర్ల అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. 2025-26కు బాయిల్డ్ రైస్ టార్గెట్ 20 నుంచి 40 ఒ.ఓ-లకు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఉత్పత్తికి సరిపడా టార్గెట్లు లేవని రాష్ట్రం ఆందోళనలో ఉందని అన్నారు. కేంద్రం టార్గెట్లు తగ్గించడంతో నిల్వలు పెరుగుతున్నాయని.. రైతులకు భరోసా కల్పించేందుకు నిరంతర కొనుగోలు అవసరం ఉందని.. అదనపు ప్యాడీతో రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు.మరో 2 నెలల గడువు పెంచాలని కోరారు.

# వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

నాయుడు వ్యాఖ్యానించారు. అలాగే వాటికి ఖండనలు ఇచ్చి తమ నిరసనలు తెలప వచ్చన్నారు. అలా కాకుండా మీడియాపై భౌతిక దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడటం ఏ రాజకీయ పార్టీలకైనా తగదని అన్నారు. పత్రికా స్వేచ్ఛపై భౌతిక దాడులకు పాల్పడితే ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఆ చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. గురువారం చిత్తూరులోని ఎన్పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళ కళాశాల స్నాతకోత్సవానికి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. కళాశాల ఆవరణలో చిత్తూరు మాజీ ఎంపీ చంగల్రాయ నాయుడు సహకారంతో నూతనంగా నిర్మించిన మహిళ వసతి భవనానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లేనని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు.

# సోషల్ మీడియా పోస్టింగ్‌లపై హైకోర్టు ఆగ్రహం

**అమరావతి,ఏప్రిల్ 9 :** సామాజిక మాధ్యమాల పోస్టింగ్‌లపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2029లో మీరు చేసే విధ్వంసం కోసం ఎదురు చూస్తున్నట్లు ఫ్లెక్సీలు పెడతారా? అంటూ ఘాటుగా ప్రశ్నించింది. ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారంటే ఎంత ధైర్యం ఉండాలని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎవరిని విధ్వంసం చేస్తారు.. రాష్టాన్నా? రాష్ట్ర ప్రజలనా? అని ప్రశ్నించింది. సీఎంను అవమానించడ మంటే 5 కోట్ల ఆంధ్రులను అవమానించడం కాదా? వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడుతారా? అవమానించేలా మాట్లాడే హక్కు, పోస్టులు పెట్టే అధికారం ఎవరిచ్చారు అన ఇప్రశ్నించింది. వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి పరిస్థితి పునరావృతం అయ్యేదే కాదు. కోర్టులు, చట్టమంటే భయం కలిగేలా పోలీసుల చర్యలు ఉండాలి. పోలీసులు కఠిన ంగా ఉంటే 2024 తర్వాత కూడా పోస్టులు పెట్టే ధైర్యం ఎలా వస్తోంది? అభ్యంతరకర పోస్టుల కేసులను డీల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఏపీ హైకోర్టు ఆక్షేపించింది. వైకాపా సోషల్ మీడియా పూర్వ ఇన్‌ఛార్జ్ సజ్జల భార్గవ్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టు విచారించింది. ఈ కేసులో హైకో ర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేస్తూ ఉన్నత న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది.

# సెల్ఫీ పిచ్చి ముగ్గురు యువతుల ప్రాణాలు తీసింది

(మొదటి పేజీ తరువాయి)

అల్లూరి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. అనంతగిరి మండలం మూలగుమ్మిలో సెల్ఫీ దిగుతూ నలుగురు బాలికలు జలపాతంలో పడిపోయారు. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో బాలిక అంజలి పరిస్థితి విషమంగా ఉంది. బాలికను అనంతగిరి మండలం లుంగపర్తి ఆసుపత్రికి తరలించారు. మృతులు త్రిష (17), రత్నకుమారి (16), పవిత్ర (16)ను హుకుంపేట మండలం జుంబువలస వాసులుగా స్థానికులు గుర్తించారు. ఇటీవలే వీరంతా ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. సెల్ఫీ పిచ్చి వీరిని ప్రమాదంలోకి నెట్టేసింది. తాజాగా అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. సెల్ఫీ సరదా ముగ్గురు యువతుల ప్రాణాలను బలిగొంది. అనంతగిరి మండలం వాలాసి పంచాయతీ మల్లంగుమి గ్రామ సమీపంలో ఉన్న జలపాతం వద్ద నలుగురు యువతులు సరదాగా సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఇంతలోనే ప్రమాదవశాత్తు జలపాతంలో పడిపోయారు. వారిలో ముగ్గురు అమ్మాయిలు మృతి చెందగా... మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ముగ్గురమ్మాయిలు జలపాతం సమీపంలో నిలిచి ఉండగా.. మరొక అమ్మాయి సెల్ఫీ తీస్తుండగా ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు నలుగురు అమ్మాయిలను రక్షించేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే ముగ్గురు యువతులు మరణించారు. ఓ యువతిని రక్షించి ఆస్పత్రికి తరలించగా.. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులు బూర్జ పంచాయతీ జంబు వలస గ్రామానికి చెందిన త్రిష, పవిత్ర, రత్నకుమారిగా గుర్తించారు. అంజలి అనే మరో యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. యువతుల మృతితో జంబు వలస గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సామూహిక అత్యాచారం..యువతి హత్య

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడ్డారు. తమ కుమార్తె(21)పై బుధవారం రాత్రి రావూరు తండాకి చెందిన నలుగురు అత్యాచారం చేశారని యువతి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆ తర్వాత అత్యంత పాశవికంగా ఆమెను చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆమెను ఉరి వేసి చంపేశారని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. బాధితురాలు తీవ్ర రక్త స్రావంతో మృతిచెందిందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వర్ధన్నపేటలో మార్చురీ ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిరలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

(మొదటి పేజీ తరువాయి)

కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

(మొదటి పేజీ తరువాయి)

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు అందించే పౌష్టికాహార పంపిణీని కచ్చితంగా పర్యవేక్షించేందుకు స్మార్ట్ ఫోన్లు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా లబ్దిదారుల వివరాలు, ఆహార పంపిణీ వివరాలు నమోదు చేసి పారదర్శకత పెంచుతామని చెప్పుకొచ్చారు. ఆరేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం: డీసీపీ రితిరాజ్



**బాలానగర్ ఏప్రిల్ 10 ( పీపుల్స్ న్యూస్):**వేసవి ఎండల నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ రమేష్ రెడ్డి, ఐపీస్ పిలుపు మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు కూకట్పల్లి డీసీపీ (ఐపీఎస్) రితిరాజ్, ఐపీస్ పేర్కొన్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసినా తాగునీటి కేంద్రాన్ని డీసీపీ రితిరాజ్, బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి తోకలసి గురువారం ప్రారంభించారు. సైబర్రాబాద్ పోలీస్ శాఖ తరపున బాలానగర్ పోలీస్ సిబ్బంది చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని డీసీపీ అభినందించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ చలివేంద్రాలతో బాటసారుల దాహార్తి తీరుతుందని.. సేవాదృక్పథంతో పోలీసులు ముందుకు వెళ్లి సమాజంలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని, ప్రజల మన్ననలు పొందాలన్నారు. ప్రజలు ఎండలో తిరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ డిఐ సక్రమ్, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యం

**మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్**





**అడ్డగుట్ట,ఏప్రిల్ 9( పీపుల్స్ న్యూస్) :** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యమని మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. అడ్డగుట్ట ఆజాద్ చంద్రశేఖర్ నగర్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికింద్రాబాద్ ఎమ్మెల్యే తిగుళ్ల పద్మారావు గౌడ్ ప్రత్యేక చొరవతో బస్తీలో రూ.17 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పద్మారావు గౌడ్ సహకారంతో డివిజన్లో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయనిఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్,మనోహర్, మహమ్మద్ ,అయోధ్య, నర్సింగ్, దేవయ్య, మురళి, రమేష్, కొండయ్య, స్వరూప, జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి పేద విద్యార్థి కి అంతర్జాతీయ ప్రమానాలతో విద్య

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**ఎర్రుపాలెంలో 648 విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ**





**ఖమ్మం /ఎర్రుపాలెం/, ఏప్రిల్ 09/(పీపుల్స్ న్యూస్ )**విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం., గురువారం ఎర్రుపాలెం మండలం కేంద్రంలోని టి.జి.ఎస్.డబ్ల్యు. రెసిడెన్షియల్ స్కూల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థులు విద్యా సంస్థలకు చేరుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో కొంతమంది స్నేహితులు, అమ్మ ఫౌండేషన్ సహకారంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇది విద్యార్థులను చదువుకు ప్రోత్సహించేందుకు ఇచ్చే చిన్న బహుమతిగా అన్నారు.

విద్య ద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం తెలంగాణ ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట చదివే విధంగా డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మీడియం, క్రీడా మైదానాలు, ల్యాబ్, లైబ్రరీ వంటి సదుపాయాలతో ఈ పాఠశాలలు రూపొందుతున్నాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలల పనులు ప్రారంభమైనట్లు, మధిర నియోజక వర్గంలోని బోనకల్ మండలం సిరిపురం గ్రామంలో పాఠశాల వేగంగా నిర్మాణంలో ఉందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు జూన్ 2 నుండి అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభించనున్నట్లు, వారంలో మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి జావ అందించనున్నట్లు తెలిపారు. ఇకపై ఒక్క విద్యార్థి కూడా ఆకలితో ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పాఠశాలల్లో ఉచిత రవాణా, అల్పాహారం, భోజనం, యూనిఫాం, పుస్తకాలు, నాణ్యమైన విద్య అందించబడుతుందని తెలిపారు. గ్రామాల్లో ఉన్న రైతులు తమ పిల్లల చదువుల కోసం ఖర్చు చేస్తున్న డబ్బు ఇకపై ఆదా అవుతుందని చెప్పారు. ప్రజాపాలన తర్వాత డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రులకు గర్వకారణం కావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 8వ తరగతి నుండి 10వ తరగతి, ఇంటర్ చదువుతున్న బాలురు, బాలికలకు అమ్మ ఫౌండేషన్ ద్వారా మొత్తం 648 సైకిళ్లను డిప్యూటీ సీఎం చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్య అందించేందుకు భారీగా వ్యయం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోండి: విశ్వ సాయి టౌన్ షిప్ అసోసియేషన్ వినతి






**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 9 (పీపుల్స్ న్యూస్):**దుండిగల్ సర్కిల్ గండి మైసమ్మ పరిధిలోని విశ్వ సాయి టౌన్ షిప్ వెంచర్‌లో రోడ్డు స్థలాలను ఆక్రమించి చేపడుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని అసోసియేషన్ సభ్యులు అధికారులను కోరారు. ఈ మేరకు టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాసులను కలిసి వినతి పత్రం అందజేశారు. టౌన్ షిప్‌లో గతంలో అసోసియేషన్‌లో ఉన్న ఇద్దరు వ్యక్తులు రోడ్డు స్థలాన్ని కబ్జా చేసి కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారని సభ్యులు ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికే ప్రజావాణిలో మూడుసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాలపై ఏసీబీ అధికారులు దాడులు చేసినప్పటికీ, సంబంధిత అధికారుల పనితీరులో మార్పు కనిపించడం లేదని విమర్శించారు. నోటీసుల పేరుతో కాలయాపన చేస్తూ, సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాలను తొలగించాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అసోసియేషన్ సభ్యులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, జాయింట్ సెక్రటరీ వెంగమాంబ నాయుడు,సభ్యులు నరసింహులు, రవీందర్ రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# పోలీసులకు...సవాల్.!

**- కబ్జారాయుళ్ళ కదలికలపై నిఘా..?**

**- 307 లో ముచ్చటగా 3 కబ్జాదారులు!**







**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 9 (పీపుల్స్ న్యూస్)**

కుత్బుల్లాపూర్ రెవిన్యూ మండల పరిధిలోని గాజులరామారం సర్వే నంబర్ 307 మరోసారి భూకబ్జాల వ్యవహారం తెరపైకి వచ్చింది. ముఖ్యంగా సర్వే నెంబర్ 307లో జరుగుతున్న అక్రమ ఆక్రమణలు పోలీసులకు సవాల్‌గా మారినట్లు తెలుస్తోంది. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిపై కన్నేసిన ముగ్గురు కబ్జారాయుళ్లు అక్కడ తమ ఆధిపత్యం కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

సమాచారం ప్రకారం, ఈ ముగ్గురు వ్యక్తులు పలు మార్గాల్లో భూమిని ఆక్రమిస్తూ చిన్న చిన్న గదులు నిర్మించి వాటిని అద్దెకు ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రాత్రింబవళ్లు నిర్మాణాలు కొనసాగిస్తూ, ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

ఇప్పటికే ఈ వ్యవహారం పై పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు వెళ్లినప్పటికీ స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో చివరకు పోలీస్ శాఖ దృష్టికి విషయం వెళ్లినట్లు తెలుస్తోంది. పోలీసులు కూడా ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని కబ్జారాయుళ్ల కదలికలపై నిఘా పెట్టినట్లు సమాచారం.


అయితే, గతంలో కూడా ఇలాంటి కేసుల్లో కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే కబ్జాదారులు మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈసారి అయినా సంబంధిత శాఖలు కలిసి సమన్వయంతో పనిచేసి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికైనా పోలీస్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి సంయుక్తంగా చర్యలు తీసుకుంటారా? లేకపోతే మళ్లీ కబ్జారాయుళ్ల దౌర్జన్యానికి తలొగ్గుతారా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది..

**ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు...**

**రెవెన్యూ అధికారులతో ఒప్పందం అనుమానం**

హైదరాబాద్: ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కబ్జాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. స్థానికంగా సర్వే నెంబర్ 307 పరిధిలో కొందరు కబ్జారాయుళ్లు భారీ స్థాయిలో డంపింగ్ చేసి, రాత్రికి రాత్రే సుమారు 50 గుడిసెలను నిర్మించిన ఘటన కలకలం రేపుతోంది. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని "ల్యాండ్" పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.




సమాచారం ప్రకారం, ఈ స్థలాన్ని ఇప్పటికే తెలంగాణ పోలీస్ శాఖకు పంచనామా చేసి అప్పగించినప్పటికీ, సంబంధిత వ్యక్తులు అక్కడి నుంచి వెళ్లకుండా స్థలం మొత్తం తమదేనని ప్రజలను నమ్మిస్తున్నారు. దీంతో పదుల సంఖ్యలో అక్రమ గదులు నిర్మించి, వాటిని విక్రయించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఇదిలా ఉంటే, ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారులతో కూడా కబ్జారాయుళ్లు ఒప్పందం చేసుకున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం వల్లే ఇంత పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే అమాయక ప్రజలను మోసం చేస్తున్న కబ్జారాయుళ్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు.

# మందుబాబులకు కొత్త జీవితం - ఇక్కడ చేరారంటే తాగుడు మానేస్తారంతే!



వరంగల్: మద్యం, మత్తు పదార్థాలకు బానిసై ఎంతో మంది మంచి భవిష్యత్తుతో పాటు జీవితాలను కూడా నాశనం చేసుకుంటున్నారు. అలాంటి వారిని వరంగల్ నగరంలోని ఎంజీఎం ఆసుపత్రి డీ అడిక్షన్ విభాగంలో చేర్చితే ఊహించని మార్పు కనిపిస్తోంది. ఎంజీఎంలోని మానసిక వ్యాధుల ఓపీ (అవుట్ పేషెంట్) విభాగానికి రోజు సగటున 140 మంది వరకు వస్తుంటారు. అందులో సగటున 30 మంది ఆసుపత్రిలో చేరి, ట్రీట్?మెంట్ తీసుకుంటున్నారు. డీ అడిక్షన్ వార్డులో వ్యసనపరులు అడ్మిట్? అయ్యి చికిత్స పొందుతున్నారు.మద్యానికి, మత్తుకు అలవాటు పడిన వ్యక్తులను ఒక్కసారిగా కేంద్రంలో చేర్చడంతో వారిలో విపరీత మార్పులు సంభవిస్తాయి. సంబంధం లేకుండా కేకలు వేయడం, పక్కవారితో కారణం లేకుండా గొడవకు దిగడం, కొట్లాడటం వంటి లక్షణాలు బయటపడతాయి. ఈ సమయంలో సైకియాట్రిస్టుల పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. దీంతో పాటు ఆల్కాహాలిక్స్ ఎనానిమస్ ఫెల్లోషిప్ చికిత్స చాలా దోహదపడుతోంది.అలవాటు చేసుకుంటే వ్యసనమైంది : నగరంలో ఓ వ్యక్తికి రెండు ఇళ్లు, భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కిరాణ దుకాణం నడుపుతూ తనకేం తక్కువ అనే భ్రమలో తరచూ మద్యం తీసుకునే వాడు. ఆ అలవాటు కాస్తా వ్యసనమైంది. ఇంతలో అనుకోకుండా తన తండ్రి మరణించాడు. మద్యానికి బానిసయ్యాడని తల్లి తనకు ఆస్తి ఇవ్వనని తేల్చి చెప్పింది. దీంతో ఈ పరిస్థితులను తట్టుకోలేక మరింత మద్యం తాగాడు. చివరగా చూస్తే దుకాణం కూడా మూతబడింది.

భార్యతో వివాదాలు ఏర్పడ్డాయి. దిక్కుతోచని పరిస్థితిలో అప్పులు కూడా చేశాడు. పరిస్థితి చేతులు దాటేలోగా ఏదైనా చేయాలని అతడి భార్య అనుకుంది. అదే సమయంలో అతడి భార్యకు ఎంజీఎంలోని డీ అడిక్షన్ కేంద్రం గురించి తెలిసింది. మొదట బలవంతంగా భర్తను అందులో చేర్పించింది. అందులో చికిత్స పొంది ఆల్కాహాలిక్స్ ఎనానిమస్ ఫెల్లోషిప్లో చేరడంతో క్రమంగా మద్యానికి చెక్? పడింది. మద్యం మానేసి దాదాపు 8 ఏళ్లు అవుతుందని, ప్రస్తుతం ఓ లాయర్? వద్ద పని చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.సొంత ఖర్చులతో కార్యక్రమాలు : ఆల్కహాలిక్స్ ఎనానిమస్ ఫెల్లోషిప్ 1955లో ముంబయిలో ప్రారంభమైంది. క్రమక్రమంగా దాదాపు అన్ని రాష్ట్రాల్లో దీని గ్రూపులు ఏర్పడ్డాయి. వరంగల్ జిల్లాకు రెండు దశాబ్దాల క్రితం రాగా, వందల మంది ఇందులో మెంబర్లుగా చేరారు. వరంగల్, ఖిలా వరంగల్, హనుమకొండ, కాజీపేటల్లో గ్రూపులు ఉన్నాయి. ఇందులోని సభ్యులు తమ సొంత ఖర్చులతో కార్యక్రమాలు చేపట్టడం విశేషం. వ్యసనపరులందరూ ఒక్కచోట చేరి, తరచూ సమావేశాలు నిర్వహిస్తారు.తమ తమ అనుభవాలు, పరాభవాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక పరిస్థితి, వ్యాపార నష్టం, తాము కోల్పోయిన అన్ని విషయాలను మనస్ఫూర్తిగా ఒకరితో ఒకరు పంచుకుంటారు. వ్యసనం నుంచి దూరమైన వారు మిగతా వారికి ధైర్యం, చైతన్యం కల్పిస్తారు. ఈ ఫెల్లోషిప్లో 12 దశలు ఉంటాయి. వీటిని పూర్తిచేస్తూ మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకుంటూ ముందుకు వెళుతుంటారు. అసలు బాధిత కుటుంబ సభ్యులను కలిసి ఇంట్లో ఎలా వ్యవహరించాలి? ఈ ఫెల్లోషిప్ వల్ల కలిగే లాభాలను వివరించి వారిలో మంచి మార్పును తీసుకువస్తారు. స్వచ్ఛంద సంస్థ : ఆల్కహాలిక్స్ ఎనానిమస్ అనేది మద్యపాన వ్యసనం నుంచి బయటపడాలని కోరుకునే వ్యక్తుల అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ. ఇది ఒకరికొకరు మద్దతు ఇచ్చుకుంటూ, తమ అనుభవాలను పంచుకుంటూ మద్యపానానికి దూరంగా ఉండటానికి సహాయపడే ఓ చక్కటి వేదిక. ఇందులోని సభ్యులు తాము మద్యపానానికి దూరంగా ఉండటంతో పాటు, ఇతరులు కూడా ఈ వ్యసనం నుంచి కోలుకోవడానికి సహాయం చేయడమే దీని ప్రాథమిక ఉద్దేశం.

# తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవాలి: మంత్రి సీతక్క



మహబూబాబాద్, ఏప్రిల్ 9 : తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. (గురువారం) మహబూబాబాద్లో మంత్రి సీతక్క పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడారు.అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు అందించే పౌష్టికాహార పంపిణీని కచ్చితంగా పర్యవేక్షించేందుకు స్మార్ట్ ఫోన్లు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా లబ్ధిదారుల వివరాలు, ఆహార పంపిణీ వివరాలు నమోదు చేసి పారదర్శకత పెంచుతామని చెప్పుకొచ్చారు. ఆరేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# జీవన్ రెడ్డి ఎపిసోడ్పై మహేశ్ గౌడ్ రియాక్షన్




హైదరాబాద్, ఏప్రిల్ 9 : మాజీ మంత్రి జీవన్రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ చాలా చేసిందని ప్రస్తావించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం) గాంధీ భవన్లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు.అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలి..మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపిం చారు. జేబులు నింపుకొని తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచు కున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్.. భాగ్యనగరంలో కీలక మార్పులు



హైదరాబాద్, ఏప్రిల్ 9 : భాగ్యనగరంలోని కీలకమైన షేక్పేట్ ఫ్లైఓవర్ నుంచి మాసాబ్ ట్యాంక్ వరకు ట్రాఫిక్ కష్టాలను తీర్చి, ఈ మార్గాన్ని 'మోడల్ కారిడార్'గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా గురువారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఐపీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, ఐఏఎస్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. అధికారులందరూ కలిసి ఒకే బస్సులో ప్రయాణిస్తూ.. మార్గమధ్యలో ఉన్న బాటిల్ నెక్లు (ట్రాఫిక్ అడ్డంకులు), నీరు నిలిచే ప్రాంతాలు, ఆక్రమణలను స్వయంగా పరిశీలించి తక్షణ పరిష్కార మార్గాలను సూచించారు.పాదచారుల భద్రతకు పెద్దపీట:ఎస్డిఐ హాస్పిటల్ వద్ద, బృందావన్ కాలనీ రోడ్ నంబర్-1 వద్ద కొత్తగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిల (ఫీుాదీ)ను నిర్మించాలని నిర్ణయించారు. షేక్పేట్ నాలా వద్ద పెలికాన్ సిగ్నల్, జీబ్రా క్రాసింగ్లను ఏర్పాటు చేయనున్నారు.జంక్షన్ల పునర్నిర్మాణం:నానల్ నగర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు వీలుగా అక్కడ ఉన్న రోటరీ ) వెడల్పును తగ్గించి, రహదారిని విస్తరించాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు విస్తరణ: రేతిబౌలి నుంచి నానల్ నగర్ వరకు ఉన్న సెంట్రల్ మీడియన్ను, అడ్డంగా ఉన్న చెట్లను తొలగించి రోడ్డును వెడల్పు చేయనున్నారు. ఎన్.ఎమ్.డి.సి, డెల్ స్టోర్ ప్రాంతాల్లో మాస్టర్ ప్లాన్ ప్రకారం భూసేకరణ చేపట్టి రహదారి విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. వాహనాల రాకపోకలకు మార్గం సుగమం.. రహదారి మధ్యలో ఉన్న రామాలయం ఆర్చ్, బొడ్డురాయి, అలాగే షేక్పేట్ నాలా సమీపంలోని సమాధులను తొలగించి వాహనాల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని కమిషనర్లు ఆదేశించారు. మాసాబ్ ట్యాంక్ ఫ్లైఓవర్ వద్ద ఎత్తు పరిమితి బారియర్లు, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. మెహదీపట్నం వైపు ఉన్న ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ను తరలించి, పోచమ్మ బస్తీ నుంచి రోడ్ నెం.12కు నేరుగా వెళ్లేలా స్లిప్ రోడ్డును అభివృద్ధి చేయనున్నారు.ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం: సజ్జనార్ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా తక్షణమే చేయదగ్గ పనులు, దీర్ఘకాలిక పనులను గుర్తించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్, ఐపీఎస్ పేర్కొన్నారుఆ పనులను రెండేళ్లలో పూర్తి చేస్తాం: జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్నగరంలోని ట్రాఫిక్ పనుల నిమిత్తం ప్రతి జోన్కు రూ. 20 కోట్ల చొప్పున మొత్తం రూ. 120 కోట్లు కేటాయిస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ వెల్లడించారు. కేబీఆర్ పార్క్ వద్ద పెండింగ్లో ఉన్న పనులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.జోయల్ డెవిస్ ఐపీఎస్ (జాయింట్ సీపీ ట్రాఫిక్), జి ముకుంద రెడ్డి ఐఏఎస్ (జోనల్ కమిషనర్), ప్రియాంక ఆలా ఐఏఎస్ (జోనల్ కమిషనర్), కాజల్ ఐపీఎస్ (డీసీపీ ట్రాఫిక్), కె. శ్రీనివాస్ (చీఫ్ సిటీ ప్లానర్), ఎస్.రత్నాకర్ (చీఫ్ ఇంజనీర్), వేణుగోపాల్ రెడ్డి (అడిషనల్ డీసీపీ), డి. ధనలక్ష్మి (ఏసీపీ ట్రాఫిక్ గోల్కొండ) ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లంచాలతో దొరికిన ఎస్సై, సీఐ.. అవినీతిపై పోలీసులకు డీజీపీ శివధర్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్




శంషాబాద్ :ఎయిర్పోర్ట్ అవుట్పోస్ట్ పోలీస్ స్టేషన్లో లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు అడ్డంగా ఇద్దరు పోలీసులు దొరికిపోవడం.. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో గతంలో ఇలాంటి సంఘటనలను గుర్తు చేస్తూ.. మొత్తం పోలీస్ శాఖపైనే తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణ పోలీస్ బాస్ శివధర్ రెడ్డి.. మొత్తం పోలీస్ సిబ్బందికి లేఖ రాస్తూ అందులో కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు అక్రమ సంపాదనకు అలవాటు పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు చేశారు. అదే సమయంలో పోలీస్ యూనిఫామ్, అవినీతి రెండూ కలిసి ఉండలేవని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి రాసిన లేఖలో పలు విషయాలను ప్రస్తావించిన డీజీపీ శివధర్ రెడ్డి .. స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. లంచాలు తీసుకునే విషయంలో పోలీసుల తీరులో ఎలాంటి మార్పు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం శంషాబాద్ సీఐ, ఎస్సై ఏసీబీకి దొరికిపోయిన నేపథ్యంలో లంచాల విషయంలో బుధవారం మరోసారి పోలీసులకు డీజీపీ హెచ్చరికలు చేశారు. అవినీతికి దూరంగా ఉండండి.. ప్రజా సమస్యలు పరిష్కరించండి.. శాంతిభద్రతలు కాపాడండి అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.సాధారణంగా పోలీసులు లంచాలు తీసుకుంటున్నారని ప్రజల నుంచి ఏసీబీకి అనేక ఫిర్యాదులు వెళ్తూనే ఉంటాయి. దీంతో ఆయా పోలీసులపై ఏసీబీ అధికారులు పక్కా సమాచారంతో దాడి చేసి.. రెడ్ హ్యాండెడ్గా పట్టుకుంటారు. ఈ క్రమంలోనే ఇటీవల మంగళవారం రోజున హైదరాబాద్ నగర శివారులో ఉన్న శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పోలీస్ అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్లో ఇద్దరు లంచావతారులు ఏసీబీకి చిక్కారు.గతంలో నమోదైన ఒక నకిలీ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లకు సంబంధించిన కేసులో ప్రధాన నిందితుడిని ఇప్పటికే అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అయితే అతని కుటుంబ సభ్యులను అరెస్ట్ చేస్తామని బెదిరించిన ఎస్సై, సీఐ వారిని విడిచిపెట్టేందుకు రూ.15 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో బాధితులు దాన్ని రూ.2 లక్షలకు డీల్ చేశారు. అనంతరం ఏసీబీ అధికారులకు బాధితులు సమాచారం ఇవ్వగా.. లంచం ఇస్తున్న సమయంలో ఇద్దరు పోలీసులను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఆ తర్వాత ఆ ఇద్దరు పోలీసులను నాంపల్లి స్పెషల్ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఈ ఘటన నేపథ్యంలోనే తాజాగా డీజీపీ శివధర్ రెడ్డి సిబ్బందికి కీలక సూచనలు చేశారు.

# జనగణనలో సమాధానాలు ఇవ్వాల్సిందే.. తప్పుడు సమాచారమిస్తే 3 ఏళ్ల జైలుల



హైదరాబాద్, ఏప్రిల్ 9 : వచ్చే ఏడాది దేశవ్యాప్తంగా జనగణన ప్రారం భం కానుంది. ఈ నేపథ్యంలోనే జనగణనకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శ కాలు జారీ చేసింది. జనగణనలో భాగంగా వివరాలు సేకరించే ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరిగి అడిగే ప్రశ్నలకు ప్రజలంతా తప్పనిస రిగా సమాధానాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. జనాభా లెక్కించడం కోసం కావాల్సిన ప్రశ్నలను అడిగే అధికారం ఎన్యుమ రేటర్లు కలిగి ఉంటారని.. అలాంటి వారికి జవాబులు ఇవ్వకపోతే రూ.1000 ఫైన్ వేయనున్నట్లు తెలిపింది. ఇక జనగణనలో తప్పుడు సమాచారం ఇస్తే 3 ఏళ్ల జైలుశిక్ష విధించనున్నారు. జనగణనలో సమాచారం సేకరించే ఎన్యుమరేటర్లు విధులు నిర్వర్తించక పోయినా.. ప్రజలకు ఇబ్బంది కలిగించినా జైలుశిక్ష, జరిమానా ఉంటుందని స్పష్టం చేసింది.జనగణనకు సంబంధించి నిబంధనలకు కట్టుబడి ప్రతి ఒక్కరు సమాధానాలు చెప్పాలని ప్రభుత్వం తెలిపింది. జనగణన కోసం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను.. ఆయా శాఖల హెచ్ఓడీలకు రాష్ట్ర ప్రభుత్వం అందించింది. ఈ మార్గదర్శకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొంది. మతం, ఆచారం, సంప్రదాయం ప్రకారం.. మహిళలు తమ భర్తల పేర్లు చెప్పకూడదంటే కుదరని తేల్చి చెప్పింది.ఈ సందర్భంగా జనగణన వివరాల అవసరాన్ని రాష్ట్ర ప్రభుత్వం వివరించింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పాలసీలను తయారు చేసుకోవడానికి.. పునర్విభజనకు.. పంచాయతీ, స్థానిక సంస్థల వార్డులు, డివిజన్లను విభజించేందుకు ఈ జనగణనలో ఇచ్చి సమాచారమే కీలకమని తెలిపింది. అందుకే తప్పుడు సమాచారం ఇవ్వకుండా.. నిజమైన సమాచారాన్ని ఎన్యూవరేటర్లకు ఇవ్వాలని స్పష్టం చేసింది. ఎన్యూమరేటర్లను ఇళ్ల వరకు రానివ్వాలని.. తర్వాత ఏదైనా అవసరమైతే ఆ ఇళ్లకు ఏవైనా లేఖలు అతికించేందుకు గా ఉంటుందని తెలిపింది.

# జీవన్ రెడ్డి బీఆర్ఎస్లోకి వెళ్లి తప్పుడు నిర్ణయం తీసుకున్నారు




జగిత్యాల జిల్లా, ఏప్రిల్ 9 : జీవన్ రెడ్డి బీఆర్ఎస్లోకి వెళ్లి తప్పుడు నిర్ణయం తీసుకున్నారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. జీవన్ రెడ్డి పార్టీ మారి చాలా తొందరపడ్డారని తెలిపారు. జీవన్ రెడ్డి అంటే తనకు చాలా గౌరవమని చెప్పుకొచ్చారు. (గురువారం) జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నిశాంత్ కార్తికేయ బీజేపీలో చేరారు. పార్టీ కండువా కప్పి కమలం పార్టీలోకి ఎంపీ అరవింద్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడారు.బీఆర్ఎస్ అస్తిత్వం కోల్పోతుంది..జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీకి మంట పెడతారని సంజయ్ అని ఎద్దేవా చేశారు. మళ్లీ బీఆర్ఎస్లోకి వచ్చిన ఆశ్చర్యం లేదని విమర్శించారు. సంజయ్ ఫ్రస్టేషన్లో పనికిమాలిన స్టేట్మెంట్లు ఇస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ అస్తిత్వం కోల్పోతుందని.. ఆ పార్టీకి విధి విధానాలు కరువయ్యాయని ఎంపీ ధర్మపురి అరవింద్ ఎద్దేవా చేశారు.

# బీఆర్ఎస్లోకి జీవన్ రెడ్డి ఫిక్స్ ఇంటిముందు గులాబీ జెండాలు

హైదరాబాద్, ఏప్రిల్ 9 : గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించిన సీనియర్ నేత జీవన్ రెడ్డి.. 40 ఏళ్ల బంధానికి తెగదెంపులు చేసుకున్నారు. హస్తం పార్టీకి రాజీనామా చేసిన జీవన్ రెడ్డి.. తన అనుబంధాన్ని తెంచుకు న్నారు. ఈ నేపథ్యంలోనే తాను ఏ పార్టీలో చేరాలని అనుకోవడం లేదని తేల్చి చెప్పారు. అయితే జీవన్ రెడ్డి .. బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు గత కొన్ని రోజులుగా ఊహాగానాలు చక్కర్లు కొడుతూ ఉన్నాయి. ఇలాంటి తరుణంలోనే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. ఇవాళ జగిత్యాలలో పర్యటించడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ఆసక్తికరంగా మారింది. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి గుడ్బై చెప్పిన జీవన్ రెడ్డిని ఆయన నివాసంలోనే కేటీఆర్ కలవనున్నారు.



ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి ఇంటి వద్ద భారీగా బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు, జెండాలు ఏర్పాటు చేయడం ఆయన కారు ఎక్కనున్నారనే వార్తలకు మరింత బలం చేకూరుస్తోంది. జగిత్యాల పట్టణ శివారులో కేటీఆర్కు స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా ఏర్పాట్లు చేశాయి. అక్కడి నుంచి జీవన్ రెడ్డి నివాసానికి బైక్ ర్యాలీతో కేటీఆర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ నేతలు చేరుకోనున్నారు. జీవన్రెడ్డి ఇంటికి చేరుకున్న తర్వాత ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై చర్చించి.. ఆయనను బీఆర్ఎస్ పార్టీలోకి కేటీఆర్ ఆహ్వానించ నున్నారు.అయితే కేటీఆర్, జీవన్ రెడ్డి మధ్య ఇప్పటికే చర్చలు జరిగాయని.. ఇందులో భాగంగానే ఆయన జగిత్యాలలో పర్యటిస్తున్నట్లు తెలుస్తోంది. జీవన్ రెడ్డికి బుధవారమే కేటీఆర్ ఫోన్ చేసి.. పార్టీలో చేరాలని ఆహ్వానించినట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీలో గతంలో కే కేశవరావుకు ఇచ్చిన జనరల్ సెక్రటరీ పదవిని ఇప్పుడు జీవన్ రెడ్డికి ఇవ్వాలని గులాబీ పార్టీ ఆలోచన చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. అదే సమయంలో ఈనెల 13వ తేదీన లేదా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం అయిన ఏప్రిల్ 27వ తేదీన జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకునే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల్లో జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కేటీఆర్-జీవన్ రెడ్డి భేటీ తర్వాత.. దీనిపై మరింత స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలను పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు



**బాపట్ల:** బాపట్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. (గురువారం) ఉదయం భట్టిప్రోలు మండలం సూరేపల్లి చేరుకున్న సీఎం. అక్కడ ఏర్పాటు చేసిన గ్రామసభకు హాజరయ్యారు. ప్రభుత్వ స్టాళ్లను సందర్శి ంచారు. 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమ ంలో భాగంగా రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్య ప్రసాద్, మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు తదితరులు పాల్గొన్నారు.సూపర్ సిక్స్ పథకాలు అమలు: నక్కా ఆనందబాబుఅమరావతి గెజిట్ వచ్చాక సీఎం మొదటి పర్యటనగా బాపట్లకు వచ్చారని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని తెలిపారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వేమూరు నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని.. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆగిన అభివృద్ధి ఇప్పుడు మళ్లీ పట్టాలెక్కిం దన్నారు. సీఎం ఆలోచనల మేరకు ఉద్యాన పంటలు పెంచడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. మూత పడిన జంపని షుగర్ ఫ్యాక్టరీ స్థానంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలని.. ఈ ప్రాంతంలోని కాలువలు ఆధునీకరి ంచాలని సీఎంను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కోరారు.చంద్రబాబు వల్లే అమరావతి నిలబడింది: బాపట్ల ఎంపీతాను లోక్‌సభ ప్యానల్ స్పీకర్‌గా ఉన్నప్పుడు అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందిందని బాపట్ల ఎంపీ టి.కృష్ణ ప్రసాద్ అన్నారు. అన్ని పార్టీలు అమరావతి జై అంటే ఒక్క పార్టీ మాత్రమే వ్యతిరేకించిందని తెలిపారు. వైసీపీ అమరావతి బిల్లును వ్యతిరేకిస్తూ సభ నుంచి బాయ్ కాట్ చేసిందని విమర్శించారు.

# అమరావతికి కేంద్రం నుంచి శుభవార్త.. రూ.2,534 కోట్లతో ప్రాజెక్టు, డీపీఆర్ రెడీ

**అమరావతి, ఏప్రిల్ 9:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన కొద్దిరోజులకే మరో తీపికబురు అందింది. అమరావతిలో నిర్మిం చనున్న సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం చేసి కేంద్ర కేబినెట్ ఆమోదం కోసం సీపీడబ్ల్యూడీ పంపించింది. వచ్చే కెబినె ట్‌లో ఈ డీపీఆర్‌కు ఆమోదం తెలిపే అవకాశం ఉందంటున్నారు. మొత్తం రూ.2,534 కోట్లతో నిర్మాణం చేయనున్నారు. రూ.1299.08 కోట్లతో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్.. రూ. 1,234.91 కోట్లతో కేంద్ర ఉద్యోగుల నివాస సముదాయాలకు ప్లాన్ చేశారు. అమరావతిలో ఏర్పాటు చేయబోయే ఈ కామన్ సెంట్రల్ సెక్రటేరియట్‌లో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు.. అక్కడ పనిచేసే ఉద్యోగుల కోసం నివాస సముదాయాలు నిర్మించనున్నారు. గతంలోనే సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి సంబంధించి.. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర గృహ నిర్మాణ శాఖ ప్రతిపాదనల్ని



ఆమోదించిన సంగతి తెలిసిందే.అమరావతిలో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి సీఆర్డీఏ 22.53 ఎకరాల కేటాయించారు. సెక్రటేరియట్ 5.53 ఎకరాల్లో ఏర్పాటు చేయనుండగా.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయం కోసం 17 ఎకరాల్లో నిర్మాణం చేయనున్నారు. కేంద్ర కేబినెట్ ఈ డీపీఆర్‌కు ఆమోదం తెలిపితే.. ఆ వెంటనే అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయనున్నారు. అయితే ఇప్పటికే అమరావతిలో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ నిర్మిస్తామని హుడ్కో ప్రకటించిన సంగతి తెలిసిందే.. మొత్తం పదెకరాల్లో ఈ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.మరోవైపు ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబుతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం అమరావతిలోని సచివాల యంలో సమావేశమైంది. అమరావతి నిర్మాణ ప్రగతిని వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు ప్రశంసిం చారు. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న మౌలిక సదుపాయాలు, ఐటీ-విద్యుత్ రంగ సంస్కరణల వల్ల భారీగా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి అమరావతి గ్రోత్ ఇంజిన్ గా మారు తుందని.. మౌలిక సదుపాయాల అభివృద్ధితో వాణిజ్య కార్యకలాపాలకు అమరావతి కేంద్రంగా మారుతుందని ఆశిస్తున్నట్టు ప్రపంచ బ్యాంకు బృంద ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో చెప్పారు.

# వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో బొత్సనే చెప్పారు: మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి, ఏప్రిల్ 9:** తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు సేకరించిన వ్యక్తి జగన్ అని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మార్చుకుని ఒక్క అవకాశం అంటూ రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశాడని దుయ్యబట్టారు. సీఎం పదవి కోసం బాబాయి వైఎస్ వివేకాను హత్యచేసిన విషయం చిన్నపిల్లాడిని అడిగినా చెబుతారన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు తన చెల్లి పాదయాత్ర ఎలా చేసిందో చూశామ న్నారు. పార్టీ కోసం కష్టపడిన చెల్లెలికి ఆస్తిని కూడా ఇవ్వకుండా బయటకు పంపేసిన పరిస్థితి చూశామని ధ్వజమెత్తారు.వైఎస్ చనిపోయారని తెలియకము ందే సంతకాలు : " ఒక్క అవకాశమంటూ రాష్ట్రాన్ని జగన్ విధ్వం సం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయానికి ఎక్కడున్నారో జగన్ చెప్పాలి. ఇతర రాష్ట్రాల్లో



ఉండాల్సిన అవసరం జగన్‌కు ఎందుకో చెప్పాలి. వైఎస్ చనిపోయారని తెలియకముందే జగన్ సంతకాలు సేకరించారు. వైఎస్ మరణంపై చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారు. వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో బొత్సనే చెప్పారు. రాజశేఖర్‌రెడ్డి మరణానికి జగన్ కారణమనే అనుమానం వస్తోంది. పదవి కోసం తల్లి, చెల్లి, బాబాయ్, ఎవరినీ జగన్ వదలరని అందరికీ తెలుసు. జగన్‌ను సీఎం చేసేందుకు ఆయన చెల్లి ఎంతో కష్టపడింది. కష్టపడిన చెల్లిని ఇంటి నుంచి బయటకు గెంటేశారు. చెల్లికి సమాన వాటా ఇవ్వాలని చెబితే తల్లినీ బయటకు పంపిన వ్యక్తి జగన్" అని మంత్రి అచ్చెన్న ఆగ్రహం వ్యక్తం చేశారు." వైఎస్ చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలి. వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులా డుతారా?. ఏం జరిగిందో నిర్ధారణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేస్తారా?. రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయిం చారు, మళ్లీ అదే రిలయన్స్‌ను మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్యసమాజం లో ఎవరూ ఇలాంటి పనిచేయరని అనుకు న్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే, ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. మరణాన్ని గా మలచుకొని ఎలా ప్రవర్తించారో చూశాం.'

## వైసీపీ మాత్రమే అమరావతిని వ్యతిరేకిస్తోంది

**బాపట్ల జిల్లా, ఏప్రిల్ 9 :** ప్రపంచంలో తెలుగు వారంతా గర్వించే నగరం అమరావతి అని ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానిం చారు. దేశంలోని అన్ని పార్టీలు అమరావతినే రాజధానిగా కావాలన్నా రని పేర్కొన్నారు. ఒకే ఒక్క వైసీపీ మాత్రం అమరావతిని వ్యతిరేకిస్తోందని ధ్వజమెత్తారు. రాజధాని రైతుల పాదయాత్ర ఈ ప్రాంతం గుండా వెళ్లిందని చెప్పుకొచ్చారు. అప్పుడు రైతులకు తాము మద్దతిచ్చామని అన్నారు. (గురువారం) బాపట్ల జిల్లాలోని భట్టిప్రోలు మండలం సూరేపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామసభకు మంత్రి అనగాని హాజరై మాట్లాడారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో గంద రగోళం.జగన్ హయాంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో గందరగోళం చేశారని ఆగ్రహించారు. జగన్ ఫొటోతో ఉన్న పాస్ పుస్తకాలు మనకు అవసరమా అని ప్రశ్నించారు. రైతుల భూములను 21ఏ లో చేర్చి ఇబ్బందులకు గురి



చేశారని ఫైర్ అయ్యారు. కూటమి అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని ప్రస్తావించారు. రైతులకు ఇబ్బంది లేకుండా పాసుపుస్తకాలు ఇస్తున్నామని చెప్పారు. వైసీపీ హయాంలో సరిహద్దు రాళ్లపై జగన్ బొమ్మలు వేశారని ఎద్దేవా చేశారు. రైతులు భూమిని ఆత్మగౌరవంగా భావించారని.. అందుకే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని అన్నారు. తుగ్లక్ పార్టీని మరోసారి అధికారంలోకి రాకుండా జనం చూడాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు.

## అమరావతికి తరలించేది లేదు.. కర్నూలులోనే మూడు ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగింపు

**కర్నూలు:** కర్నూలులోనే వక్ఫ్ ట్రైబ్యునల్, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ) కార్యాలయాలు కొనసాగుతాయని ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఏపీ హైకోర్టులో రాష్ట్ర వక్ఫ్ ట్రైబ్యునల్ తరలింపుపై పిల్ దాఖలైంది.. కర్నూలులో ఉన్న వక్ఫ్ ట్రైబ్యునల్‌ను అమరావతికి తరలించేలా ఆదేశాలు ఇవ్వాలని 2021లో సామాజిక కార్యకర్త మహ్మద్ ఫరూఖ్ షిబ్లి హైకోర్టును కోరారు. ట్రైబ్యునల్ మినహా వక్ఫ్‌బోర్డు, తదితర మైనారిటీ సంస్థలన్నీ విజయవాడలో ఉన్నాయని పిటిషనర్ తరఫు లాయర్ కోర్టులో వాదనలు వినిపించారు.పరిపాలనా సౌలభ్యం కోసం ట్రైబ్యునల్‌ను అమరావతికి తరలించాలని పిటిషనర్ తరఫు లాయర్ కోరారు. వక్ఫ్ సంస్థలు, ఆస్తులు, వివాదాలకు సంబంధించిన ఎక్కువ కేసులు కర్నూలుతో పాటుగా చుట్టుపక్కల జిల్లాల్లో ఉన్నాయని ప్రభుత్వం తరఫున లాయర్ వాదించారు. హైకోర్టు కూడా వక్ఫ్ ట్రైబ్యునల్ కర్నూలులో ఉండటంలో న్యాయం ఉందని అభిప్రాయపడింది.. ఈ మేరకు షిబ్లీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం కొట్టేసింది.అంతేకాదు కర్నూలు




నుంచి అమరావతికి హెచ్ఆర్సీ, లోకాయు క్తలను తరలించాలని 2021లో హైకోర్టులో పిల్‌లు దాఖలయ్యాయి. ఈ క్రమంలో తాజాగా కర్నూలులో ఉన్న మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ), లోకాయుక్త అంశంపై ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు కార్యాలయాలను కర్నూలులోనే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తరఫున లాయర్ కోర్టుకు తెలిపారు. మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ)లో ఏపీ, తెలంగాణ మధ్య సిబ్బంది విషయమై విభజన జరగాల్సి ఉందన్నారు.

# దేశాన్ని నడిపించే వారే నిజమైన హీరోలు - వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలి: పవన్ కల్యాణ్

**అమరావతి, ఏప్రిల్ 9:** వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపుని చ్చారు. ఏయూ శతాబ్ది ఉత్సవ మెగాఫెస్ట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజకీ యంగా సరిగ్గా లేకపోతే తననైనా పక్కనపె ట్టాలని సూచించారు. వైజ్ఞానికంగా, మేధోప రంగా దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించిన మహనీయులనే నిజమైన హీరోలుగా యువత గుర్తించాలని పవన్ కల్యాణ్ సూచించారు. విశా ఖలో ఏయూ శతాబ్ది ఉత్సవాల మెగా కల్చరల్ ఫెస్ట్‌లో పవన్ ప్రసంగించారు. చదువులు పూర్తి చేసుకున్న యువత వ్యవస్థల్లో మార్పు తీసుకు వచ్చే బలమైన శక్తిగా ఎదగాలని పిలుపు నిచ్చారు.'దేశాన్ని మార్చే భావితరాన్ని తీర్చిది ద్దాలనే లక్ష్యంతోనే నేను రాజకీయాల్లోకి వచ్చా. చరిత్ర చదివినప్పుడు, భగత్‌సింగ్ గురించి తెలుసుకున్నప్పుడు దేశం కోసం ఎంతమంది చనిపోయారో తెలుసుకుంటే మనకు స్వార్థంగా ఉండాలనిపించదు. చాలా బాధ్యతగా భావిత రాల కోసం పని చేయాలి. అందరూ రాష్ట్రం ఏమైపోతుందోనని భయపడుతున్నప్పుడు ఇక్కడి బిడ్డల కోసం, చెల్లెమ్మల భవిష్యత్తు కోసం నిలబ



డ్డా. గెలుస్తామో, ఓడతామో తర్వాత విషయం పొలిటికల్‌గా పవన్ కల్యాణ్ సరిగా పని చేయక పోతే పక్కన పెట్టేయండి. యువత నేరుగా రాజకీయాల్లోకి రాకపోయినా ఒక భావజాలాన్ని పెంపొందించుకోవాలి. అది సక్రమంగా ఉండాలి. లేకపోతే ఒక తరమే నాశనమైపోతుం ది. 1970, 1980ల్లో సాధ్యంకాని భావజా లాన్ని నమ్మి చాలా మంది అడవుల్లో చనిపో యారు. అది నాకు చాలా బాధ కలిగించింది. ఈ విషయం 2014లో అయితే చెప్పేవాణ్ని కాదు. ఇప్పుడు నలిగి, దెబ్బతిని మాట్లాడు తున్నా. మనం కలిసే వ్యక్తుల్లో అందరూ నచ్చకపోవచ్చు. వారిలో మంచినే తీసుకోండి'. -పవన్ కల్యాణ్, ఉపముఖ్యమంత్రిఅరాచక ప్రభుత్వాన్ని ఎదుర్కోవడం కన్నా విద్యార్థులను ఎదుర్కోవడమే కష్టమని పవన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థుల వద్ద తెలివి కాకుండా మనసే వాడతానన్నారు. దేశాన్ని మార్చే భావితరాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే రాజకీ యాల్లోకి వచ్చినట్లు పవన్ చెప్పారు. యువత నేరుగా రాజకీయాల్లోకి రాకపోయినా ఒక భావజాలాన్ని పెంపొందించుకోవాలని సూచిం చారు.మన ఆలోచనలు, చర్యలే భవిష్యత్తును నిర్ణయిస్తాయి: దేశం ప్రధాని మోదీ నాయకత్వ ంలో వికసిత్ భారత్ లక్ష్యంతో వెళ్తుండగా, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం కొత్త ఆవిష్కరణలు, ఆలోచనలతో పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తుంని పవన్? అన్నారు. మన భవిష్యత్తును పరిస్థితులు కాదు, మన ఆలోచనలు, చర్యలే నిర్ణయిస్తాయన్నారు. యువత విజ్ఞానం, ఆలోచనలు సామాజిక సమస్యల పరిష్కార మార్గాలుగా రూపాంతరం చెందాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలను తిలకించిన ఆయన వారితో ఫొటోలు దిగారు. కార్యక్రమ ంలో ఏయూ వీసీ రాజశేఖర్, ఫెస్ట్ నిర్వాహ కులు విజయ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నేతల ప్రవర్తన, పనితీరు యువతకు ఆదర్శంగా ఉండాలి

**అమరావతి, ఏప్రిల్ 9:** ప్రస్తుతం సమాజంలో కనిపిస్తున్న రాజకీయాలను యువత ఏవగించు కుంటున్నారని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకా యల అయ్యన్నపాత్రుడు తెలిపారు. గోవాలో పశ్చిమ ప్రాంత కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సదస్సులో స్పీకర్ పాల్గొని ప్రసంగించారు. చట్టసభల్లో రభస చేయడానికి మాత్రమే పరిమితమై.. సభకు హాజరు కాకుండా జీతభత్యాలు తీసుకునే ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. వీళ్లు కళ్లేదురుగా కనిపిస్తుంటే యువతరానికి రాజకీయాలు అంటే గౌరవం ఎలా కలుగుతుందని ప్రశ్నించారు. ఈ ధోరణి మారాలంటే రాజకీయ నాయకుల నడవడిక మారాలని సూచించారు. చట్టసభల్లో వారి ప్రవర్తన, పనితీరు ఆదర్శప్రాయంగా ఉండాల న్నారు. విద్యార్థి దశలో రాజకీయాలకు దాదాపు తెరపడిందని స్పీకర్ తెలిపారు.రాజకీయ



ప్రయోగశాలగా ఉండే విశ్వవిద్యాలయాల నుంచి విద్యార్థులు రాజకీ యాల్లో ప్రవేశించడం దాదాపు శూన్యం అయి ందన్నారు స్పీకర్. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి ఎందరో నవతరానికి, వారసత్వం లేని వారికి రాజకీయ అవకాశాలు కల్పించారని గుర్తుచే శారు. చంద్రబాబు నాయుడు తొమ్మిదిసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారని తెలిపారు. మహిళా రిజర్వేషన్ అమలులోకి వచ్చిన తరువాత చట్టసభల్లో 33 శాతం సీట్లు 40 ఏళ్ల లోపు వయస్సు ఉన్న వారికోసం రిజర్వ్ చేయాలని సూచించిన స్పీకర్.. అప్పుడే కొత్త నీరు వస్తుందని అభిప్రాయపడ్డారు. భిన్నంగా ఆలోచించకపోతే యువతను రాజకీయాలవైపు ఆకర్షించడం, వారికి అవకాశాలు కల్పించడం సాధ్యం కాదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.గోవా గవర్నర్‌తో స్పీకర్ భేటీగోవాలో జరుగుతున్న కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ () వెస్ట్ జోన్ సదస్సుకు హాజరైన స్పీకర్ అయ్యన్నపా త్రుడు. గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. లోక్ భవన్‌లో జరిగిన ఈ భేటీలో మాజీ సీఎం ఎన్టీఆర్ రాజకీ య జీవిత చరిత్ర ఆధారంగా రమేష్ కందుల రచించిన 'మేవరిక్ మెస్సయ్య' () పుస్తకాన్ని గవర్నర్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివం శ్‌కుస్పీకర్ అయ్యన్నపాత్రుడు బహూకరించారు.

## ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై వైసీపీ దాడిని ఖండించిన ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు



**పశ్చిమ గోదావరి:** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై వైసీపీ శ్రేణుల దాడులను ఇప్పటికే పలువురు రాజకీయ ప్రముఖులు ఖండించారు. నిజాలను నిర్భయంగా చెబితే దాడులు చేయడాన్ని, పత్రికా స్వేచ్ఛను హరించడాన్ని సభ్యసమాజం ఊరుకోదని రాజకీయ నేతలు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహా కూటమి నేతలంతా ముక్తకంఠంతో దాడులను వ్యతిరేకించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సైతం ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై దాడిని ఖండించారు.తాజాగా వైసీపీ దాడులపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు స్పందించారు. నిరసనలు తెలిపే విధానాలు వేరే ఉంటాయని.. దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు. దాడులు చేయడమనేది నిరసనల్లో భాగంగా వైసీపీ భావిస్తోందని ఆయన అన్నారు. ఇలాగే గతంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం దాడి చేయడంతో వై నాట్ 175 కాస్త 11 అయ్యిందని ఆర్ఆర్ఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'మావిగన్' వస్తుంది, తాను తెస్తానని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అదే పనిగా చెబుతున్నారని ఆగ్రహించారు. ఏపీ అసెంబ్లీలో మావిగన్ బిల్లు పెడతానని జగన్ అంటున్నారని.. అది జరగదని డిప్యూటీ స్పీకర్ తేల్చిచెప్పారు.

# అస్సాం ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్ ఖాయం.. 100 సీట్లు సాధిస్తాం: కేంద్రమంత్రి సర్బానంద



**డిబ్రూగఢ్, ఏప్రిల్ 9:** అస్సాం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈ రోజు (ఏప్రిల్ 9) జోరుగా సాగుతోంది. కేంద్ర ఓడరేవులు, నౌకాయాన శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ తన స్వగ్రామమైన డిబ్రూగఢ్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే (చీణూ) కూటమి భారీ విజయాన్ని నమోదు చేయబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సుమారు 100 స్థానాలను కైవసం చేసుకుంటుందని సోనోవాల్ చెప్పారు. 'ఎన్నికల ప్రచారం ప్రారంభమైన మొదటి రోజు నుంచీ నేను ఇదే చెబుతున్నాను. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే మా కూటమి వంద సీట్లకు పైగా గెలవడం ఖాయం' అని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే తమను గెలిపిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు సామాజిక న్యాయాన్ని, మెరుగైన జీవన ప్రమాణాలను కోరుకుంటున్నారని, మోదీ ప్రభుత్వం ఆ దిశగా ఎంతో కృషి చేసిందని సోనోవాల్ అన్నారు. అస్సాంను అభివృద్ధి పథంలో నడిపించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను తమ ప్రభుత్వం కల్పించిందని, అందుకే ప్రజలు మోదీ నాయకత్వంపై అచంచలమైన విశ్వాసం కలిగి ఉన్నారని ఆయన వివరించారు. కాగా, అస్సాంలోని మొత్తం 126 నియోజకవర్గాలకు ఈరోజు పోలింగ్ జరుగుతోంది. ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభం కాగా, ఓటర్లు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఎన్నికల కమిషన్ గణాంకాల ప్రకారం, ఉదయం 11 గంటల సమయానికి సుమారు 39 శాతం పోలింగ్ నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.5 కోట్ల మంది ఓటర్లు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేస్తున్నారు. అస్సాంతో పాటు కేరళ, పుదుచ్చేరిలలో కూడా నేడు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. అస్సాంలో బీజేపీ వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని పట్టుదలగా ఉండగా, కాంగ్రెస్ తన పూర్వవైభవం కోసం గట్టిగా పోరాడుతోంది.

# తమిళనాడులో 14.59లక్షల మంది కొత్త ఓటర్లు



**చెన్నై:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5కోట్ల 73లక్షల 43వేల 291 మంది ఓటర్లు తమ హక్కు వినియోగించుకోనున్నారు. కాగా, రాష్ట్రంలో గత 2024 లోక్‌సభ ఎన్నికల అనంతరం కొత్త ఓటర్ల సంఖ్య 34 శాతానికి పెరిగి ప్రస్తుతం 14.59లక్షల మంది తొలిసారిగా ఓటేయ్యను న్నారు. ఒకే విడతగా పోలింగ్ నిర్వహిం చేందుకు ఈసీ అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసింది. రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పూర్తిచేసిన అనంతరం 5.65కో ట్ల మంది ఓటర్లతో జాబితా విడుదలైంది. ఆ తర్వాత తొలగించిన ఓటర్లలో మళ్లీ రీ వెరిఫి కేషన్ కోసం నమోదు చేసుకున్న 6.36లక్షల మందితో కలిపి మొత్తం 5.73కోట్ల మంది ఓట్లర్ల జాబితాను సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అర్చనా పట్నాయక్ విడుదల చేశారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలోని 234 నియోజకవర్గాల్లో 18 నుంచి 19యేళ్లు నిండిన కొత్త ఓటర్ల సంఖ్య గత లోక్‌సభ ఎన్నికల కంటే సుమారు 33.6 శాతానికి పెరిగినట్లు ప్రకటించారు. సర్ చర్యల వల్ల ఓటర్ల సంఖ్య ప్రస్తుతం 5.73కోట్లకు తగ్గినప్పటికీ కొత్త ఓటర్ల సంఖ్య 1.8 శాతం నుండి 2.5శాతానికి పెరిగింది. మొత్తం ఓటు హక్కు కలిగిన 5,73,43,291 మందిలో మహిళలు 2,93,04,905, పురుషు లు 2,80,30,658 కాగా, ఇతరులు 7,728 మంది ఉన్నారు.

# అస్సాం, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో భారీగా పోలింగ్..



**అస్సాం :** కేరళ , పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ భారీగా నమోదవుతోంది. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు బారుల ుతీరి తమ ఓటు హక్కును వినియోగిం చుకుం టున్నారు. మధ్యాహ్నం 3 గంట వరకు అస్సాంలో 75.91 శాతం, కేరళలో 62.71 శాతం, పుదుచ్చేరిలో 72.40 శాతం పోలింగ్ నమోదైంది. కేరళలో అయితే మొత్తం 2.71 కోట్ల మంది ఓటర్లలో ఏకంగా 62.71 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగి ంచుకోవడం గమనార్హం. దాంతో ఈసారి కేరళలో పోలింగ్ శాతం సరికొత్త రికార్డులు సృష్టించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో తుది ఓటింగ్ శాతం '80%' మార్కును దాటు తుందా.. లేదా..? అనే విషయంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎందుకంటే 1987 తర్వాత కేరళలో పోలింగ్ ఎన్నడూ 80 శాతం దాటలేదు. ఈ క్రమంలో కేరళ ఎన్నికల ప్రధాన అధికారి రతన్ యు ఖేల్కర్ ఈసారి 85 శాతం పోలింగ్‌ను లక్ష్యంగా నిర్దేశించారు. అయితే 1960లో నమోదైన 85 శాతం పోలింగే ఇప్పటివరకు ఆ రాష్ట్రంలో ఆల్ టైమ్ రికార్డుగా ఉన్నది. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఓటింగ్ సరళిలో స్పష్టమైన పెరుగుదల కనిపి స్తోంది. పినరయి విజయన్ తొలిసారి అధికార ంలోకి వచ్చిన 2016 ఎన్నికల్లో 77 శాతం, ఆయన రెండోసారి గెలిచిన 2021లో 75 శాతం పోలింగ్ నమోదైంది. అయితే ఈసారి ఉదయం నుంచే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద సంఖ్యలో బారులుతీరారు. సాధారణంగా కేరళలో పోలింగ్ శాతం పెరిగితే ఫలితాలు అనూ హ్యంగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తారు. ఈ నేపథ్యంలో పెరిగిన ఓటింగ్ శాతం ఎవరికి లాభిస్తుందనే దానిపై ప్రధాన పార్టీల్లో టెన్షన్ మొదలైంది. ఓటర్లలో పెరిగిన చైతన్యం, హోరాహోరీగా సాగిన ప్రచారమే ఈ భారీ ఓటింగ్‌కు కారణంగా తెలుస్తోంది.

# అక్కడ బూతులు మాట్లాడితే ఫైన్ లేదా శిక్ష- తిట్లే లేని తొలి గ్రామంగా గుర్తింపు




**మధ్యప్రదేశ్:** గ్రామం అంటే అందరూ కలిసి ఉండటమే కాదు అప్పుడప్పుడు చిన్న చిన్న వివాదాలు వంటివి కూడా జరుగుతుంటాయి. ఆ చిన్న వివాదాలకు బూతులు తోడైతే ఆ గొడవ పెద్దది అవుతుంది. కొన్ని సందర్భాల్లో అసభ్య పదజాలంతో కూడా గొడవలు పడుతుంటారు. కానీ ఇందుకు భిన్నంగా మధ్యప్రదేశ్‌లోని ఓ గ్రామం ఉంది. అక్కడ ప్రజలు అసలు బూతులే మాట్లాడారంట. ఒకవేళ ఎవరైనా బూతులు మాట్లాడితే వెంటనే జరిమానా లేదా శిక్షను విధిస్తారు. ఈ ప్రత్యేకతతో ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తో ంది. మధ్యప్రదేశ్‌లోని బురహాపుర్ జిల్లా బోర్‌సర్ రాష్ట్రంలోనే తొలి బూతు పదాల రహిత గ్రామంగా గుర్తింపు పొందింది. జిల్లా కేంద్రానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో సుమారు 6 వేల మంది జనాభా నివసిస్తున్నారు. ఇక్కడ ఎవరైనా బూతులు మాట్లాడితే వెంటనే జరిమానా విధించడం ప్రత్యేకతగా నిలిచింది. గ్రామంలో ఎవరైనా బూతులు రూ.500 జరిమానా విధిస్తారు. లేకపోతే ఒక గంటపాటు గ్రామంలో శుభ్రతకు సంబంధించిన పనులు చేయాల్సి ఉంటుంది. ఈ నియమం ధనిక, పేద తేడా లేకుండా అందరికీ వర్తించేలా అమలు చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ అంతర్‌సింగ్, ఉపసర్పంచ్ వినోద్ శిందే, అలాగే నటుడు అశ్విన్ పాటిల్ కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో సంస్కారాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందుకోసం గ్రామంలోని ప్రతి వార్డులో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఈ నియమాలను పర్యవేక్షిస్తున్నారు. అంతేకాకుండా నిబంధనలు కచ్చితంగా పాటించేలా చూస్తున్నారు. గ్రామమంతా పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఫ్రీ వైఫై, లైబ్రరీతో జ్ఞాన విస్తరణకేవలం బోర్‌సర్ బూతులు రహిత గ్రామంగానే కాదు, అభివృద్ధి వైపు కూడా అడుగులు వేస్తోంది. పిల్లల నుంచి యువత వరకు అందరికీ ఉపయోగపడేలా గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు చేశారు. అందులో ధార్మిక గ్రంథాలు, సాధారణ జ్ఞానం పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. అలాగే గ్రామంలో నాలుగు ప్రదేశాల్లో ఫ్రీ వైఫై ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరికి ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పించారు. హరిత గ్రామంగా మార్చాలనే లక్ష్యంగా కూడా పెట్టుకున్నారు. అందుకోసం ప్రతి ఇంటికి పచ్చదనం అనే కార్యక్రమం కింద గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేస్తున్నారు. అలాగే గ్రామంలో సేవాభావ కేంద్రం ప్రారంభించారు. దాతలు అందించిన వస్తువులను అవసరమైన వారికి అందిస్తున్నారు. మత, జాతి భేదం లేకుండా అందరూ ఈ సేవలను వినియోగించుకోవచ్చు. ముంబయి నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాక గ్రామస్థులు గొడవలు పడటం చూశానని నటుడు అశ్విన్ పాటిల్ అన్నారు. '10 సంవత్సరాలు ముంబయిలో ఉన్నా. ఆ తర్వాత స్వగ్రామానికి వచ్చినప్పుడు చిన్న చిన్న గొడవలు కూడా పెద్ద వివాదాలుగా మారడాన్ని చూశాం. వివాదాలను కారణం ఆ తిట్లే అని గుర్తించా. అప్పుడే నేను గ్రామ స్పరంచ్ అంతర్‌సింగ్, ఉపస్పరంచ్ వినోద్ శిందేతో సంప్రదించా. వారు ఒక సమావేశం ఏర్పాటు చేసి, అందరి సమక్షంలో ఒక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో ఎవరూ అసభ్య పదజాలం వాడకూడదని ఉత్తర్వు జారీ చేశారు. అన్నిచోట్లా పోస్టర్లు పెట్టారు' అని అశ్విన్ పాటిల్ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం అశ్విన్ పాటిల్ అనేక సూచనలు చేశారని ఉప సర్పంచ్ వినోద్ శిందే అన్నారు. యువతకు ఫ్రీ ఇంటర్నెట్ అందిస్తున్నారని, గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. అలాగే పిల్లల కోసం లైబ్రరీ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా మారిందని తెలిపారు.

# 'సీట్లు పెంచకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి'



**చెన్నై:** లోక్‌సభలో సీట్ల సంఖ్యను పెంచడానికి ప్రతిపా దించిన డీలిమిటేషన్ ప్రక్రియను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. దీనిని అధికార పునర్‌నిర్మాణంగా అభివర్ణించిన ఆయన, నారీ శక్తి వందన అధిని యంపైనా స్పందించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం 2011 జనాబ ా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే, ఉత్తర భారత రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయని ఆరోపించారు. అయితే, అదే సమయంలో లోక్‌సభలో దక్షిణ భారత రాష్ట్రాల వాటా సుమారు 24 శాతంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్‌కు డీఎంకే వ్యతిరేకం కాదని, అయితే సభలో సీట్లను పెంచకుండా ఈ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "ఇది సంస్కరణ కాదు, అధికారాన్ని పునర్నిర్మించడమే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రభుత్వం పార్లమెంటు పునాదులను క్రమపద్ధతిలో నాశనం చేస్తోంది. చర్చలకు, జవాబుదారీ తనానికి ఒక చైతన్యవంతమైన వేదికగా ఉండా ల్సిన పార్లమెంటు, తమ ప్రజల తరపున మాటా ్డటానికి సభ్యులకు కనీసం సరైన సమయం కూడా లభించడంలేదు. సీట్లను పెంచాలన్న ఈ ప్రతిపాదన 'కనిష్ఠ ప్రభుత్వం- గరిష్ఠ పాలన' అనే వారి సొంత నినాదానికి పూర్తిగా విరుద్ధం. ఇది కేవలం ఖర్చును పెంచి, పన్ను చెల్లింపుదా ులపై భారం మోపి, పార్లమెంటరీ పనితీరు నాణ్యతను నీరుగారుస్తుంది. భారతదేశాన్ని రాష్ట్రాల యూనియన్‌గా నిర్వచించే రాజ్యాంగ ంలోని ఆర్టికల్ 1 స్ఫూర్తికి కూడా ఇది విరుద్ధం. రాష్ట్రాల గొంతులను నొక్కడం, అర్థవంతమైన సంప్రదింపులను దాటవేయడం ప్రజాస్వామ్యం కాదు. ఇది భారతదేశ సమాఖ్య స్వభావాన్ని దెబ్బతీస్తోంది."--నరేంద్ర మోదీ, ప్రధానమం త్రిజనాభా సాధించిన రాష్ట్రాలకు శిక్షగా ఈ నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియను అభివర్ణించారు ముఖ్యమంత్రి స్టాలిన్. "ఈ ప్రక్రియ భారతీయ జనతా పార్టీ ఆధిపత్యం ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు అనుకూలంగా మారుస్తుంది. అదే సమయంలో దక్షిణ భారతదేశ గొంతును అణచివేస్తుంది. సీనియర్ నాయకుడు, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పినట్లుగా ఇది తటస్థ ప్రక్రియ కాదు. ఇది ఒక పథకం ప్రకారం జరుగుతున్న రాజకీయ పునర్? నిర్మాణం. దీనివల్ల ఉత్తరాది రాష్ట్రాలు దాదాపు రెట్టింపు ప్రయోజనం పొందనున్నాయి. అయితే, దక్షిణాది వాటా మాత్రం సుమారు 24 శాతం వద్ద నిలిచిపోయింది. జనాభా నియంత్రణలో విజయం సాధించినందుకు తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలను ఇది శిక్షించడం తప్ప మరేమీ కాదు. సిద్ధరామయ్య, పినరయి విజయన్, రేవంత్ రెడ్డితో సహా దక్షిణాది ముఖ్యమంత్రులు ఇది సమాఖ్యవాదాన్ని వక్రీకరించి, కొన్ని ప్రాంతాల్లో అధికారాన్ని కేంద్రీకరిస్తుందని హెచ్చరించారు." అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణ తీసుకురావడాన్ని స్టాలిన్ ప్రశ్నించారు. ఇది కేవలం ఎన్నికల లబ్ధి కోసం చేస్తున్న రాజకీయ ఎత్తుగడ అని ఆరోపించారు. "ఈ సమయం తీవ్రమైన అనుమానాలను రేకెత్తిస్తోంది. రాష్ట్ర ఎన్నికల మధ్యలో తీవ్ర ప్రభావం చూపే నిర్ణయాన్ని ఎందుకు ముందుకు తీసుకువచ్చారు 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు మహిళా ఓటర్లను ప్రభావితం చేయడానికి గతంలో చేసిన ప్రయత్నాల మాదిరిగానే, ఇప్పుడు కూడా ఇది మరో రాజకీయ ఎత్తుగడని నిస్సందేహంగా చెబుతున్నాను. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను మేము గట్టిగా సమర్థిస్తున్నాం. దీనికి మేము సంపూర్ణ మద్దతు ఇస్తాం. కానీ సీట్లను పెంచకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించిన రాష్ట్రాలను శిక్షించకుండా దీనిని అమలు చేయాలి. మీ ఉద్దేశం నిజాయితీగా ఉంటే దీనిని అమలు చేయడానికిఅడ్డురాదు." అని స్టాలిన్? అన్నారు.

# బారామతి బైపోల్స్.. తప్పుకున్న కాంగ్రెస్.. సునేత్ర పవార్ ఏకగ్రీవం !



**ముంబై:** మహారాష్ట్రలోని బారామతి నియోజకవర్గానికి జరగాల్సిన బైపోల్ ఎన్నికల నుంచి కాంగ్రెస్ పార్టీ తప్పుకున్నది. దీంతో ఎన్సీపీ నేత, డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల ఎన్సీపీ నేత అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిదే. ఈ నేపథ్యంలో బారామతిలో ఏప్రిల్ 23వ తేదీన ఉప ఎన్నిక జరగాల్సి ఉంది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తప్పుకోవడంతో.. సునేత్ర పవార్ ఎన్నిక ఏకగ్రీవం కానున్నది. పోటీ నుంచి తప్పుకోవాలని ఎన్సీపీ నేతలు శరద్ పవార్, సుప్రీయా సూలే.. కాంగ్రెస్ పార్టీని వేడుకున్నారు. జనవరిలో జరిగిన విమాన ప్రమాదంలో సునేత్ర పవార్ భర్త అజిత్ పవార్ ప్రాణాలు కోల్పోయారు. నెల రోజుల తర్వాత డిప్యూటీ సీఎంగా సునేత్ర పవార్ బాధ్యతలు స్వీకరించారు. పవార్ కుటుంబానికి బారామతి సీటు కంచుకోట. 1991 నుంచి అజిత్ పవార్ ఆ స్థానం నుంచి విజయం సాధించారు. అంతకన్నా ముందు బారామతి సీటు నుంచి శరద్ పవార్ ప్రాతినిధ్యం వహించారు. బారామతి ఎంపీగా ప్రస్తుతం సుప్రియా సూలే కొనసాగుతున్నారు. బైపోల్స్ నామినేషన్‌కు గురువారమే చివరి రోజు. అయితే బారామతి నుంచి తమ పార్టీ అభ్యర్థి అమర్ మోరే పోటీ చేయడం లేదని మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ హర్షవర్ధన్ సప్కాల్ తెలిపారు.

# నౌకల్లోనే ఉండండి, బయటికి రావద్దు



హర్మూజ్ జలసంధి లో చిక్కుకుపోయిన భారత నావికులకు కేంద్రం అత్యవసర అడ్వయిజరీ జారీచేసింది. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా నౌకల నుంచి బయటకు రావద్దని సూచించింది. ఈ మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (ఙ+ూ) ఒక ప్రకటన విడుదలచేసింది. భద్రతాకారణాల దృష్ట్యా ఇరాన్ దాని పరిసర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులు సున్నితమైన ప్రదేశాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నది. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని సూచించింది. ఎప్పటికప్పుడు భారత రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని కోరింది. నౌకలలో ఉన్న నావికులు వాటిలోనే ఉండాలని పేర్కొన్నది. అప్రమత్తంగా ఉంటూ.. అధికారులు జారీచేసే సూచనలను పాటించాలని కోరింది. కంపెనీ ప్రతినిధులు, అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉండాలని సూచించింది. దాదాపు 40 రోజుల భీకర దాడుల తర్వాత ఇరాన్-అమెరికా మధ్య రెండు రోజుల క్రితం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తొలగిపోలేదు.

# నారీశక్తిని బలోపేతం చేద్దాం: మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ



**న్యూ ఢిల్లీ :** నారీశక్తిని బలోపేతం చేద్దాం అంటూ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ఒక బ్లాగ్ చేశారు. చట్టసభ ల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తెచ్చేందుకు ఉద్దేశించిన బిల్లు ఆమోదానికి ఏప్రిల్ 16 నుంచి చారిత్రక పార్లమెంటు సెషన్ జరగబోతోందని ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు (ఏప్రిల్ 18 వరకు) ఈ సెషన్ వేదికగా చేయనున్న శాసనపరమైన ప్రక్రియల గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ అధినియం (106వ రాజ్యాంగ సవరణ చట్టం - 2023) కోట్లాది భారతీయ వనితల ఆకాంక్షలకు ప్రతిరూపమని మోదీ అభివర్ణించారు. మహిళలు పురోగమిస్తేనే సమాజం పురోగమిస్తుందనే భారతీయ నాగరికతా స్ఫూర్తికి ఎప్పటినుంచో మార్గదర్శకంగా ఉన్న ఒక సూత్రానికి ఈ చట్టం ప్రతీకగా నిలుస్తుందన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా ఐక్యతా భావనతో, సహకారాన్ని అందిం చాలని ప్రధానమంత్రి పిలుపు నిచ్చారు. నారీశక్తి బలోపేతానికి ఈ చట్టం అమలు అత్యవసరమని ఆయన చెప్పారు. దేశ ప్రయోజ నాలు, భావితరాల బంగారు భవిష్యత్, ప్రజాస్వామిక - రాజ్యాంగ విలువల బలోపేతం కోసం మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం అవసరమన్నారు. దేశ వికాసానికి దోహదపడే నారీశక్తిని బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఒక ప్రజాస్వామిక వ్యవస్థలోని నిజమైన బలం, కాలక్రమేణా పరిణామం చెంది మరింత సమ్మిళితం కాగల దాని సామర్థ్యంలోనే దాగి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. భారత జనాభాలో సగం మంది ఉన్న మహిళలు అందిస్తున్న సేవలు అపారమైనవని, అమూల్యమైనవని ప్రధాని కొనియాడారు. నేడు ప్రతీ రంగంలోనూ భారతీయ మహిళలు అద్భుతమైన విజయాలను సాధిస్తున్నారని తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి స్టార్టప్‌ల దాకా, క్రీడల నుంచి సాయుధ దళాల దాకా, సంగీతం నుంచి కళల దాకా భారతదేశ ప్రగతిలో అగ్రగామిగా నిలుస్తున్నారని మోదీ పేర్కొన్నారు.

# ఒక యుద్ధం..అనేక చేదు అనుభవాలు !



ట్రంప్, నెతన్యాహులు కలసి ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టడమే కాకుండా ఓ రకంగా చెప్పాలంటే ఫూల్స్‌ను చేశారు. ఇరాన్ వద్ద శుద్ధి చేసిన యురేనియం నిల్వలు ఉన్నాయని ప్రపంచాన్ని నమ్మించారు. అక్కడి నాయకత్వాన్ని మార్చాలని, తద్వారా యురేనియం స్వాధీనం చేసుకుంటామని అనుకున్నారు. కానీ ఈ రెండూ పక్కకు పోయి, ఇప్పుడు హర్మూజ్ జలసంధ తెరిస్తే చాలన్నట్లుగా వ్యవహారానికి దిగారు. ఇరాన్ బిగుసుకుని కూర్చోవడంతో హర్మూజ్ జలసంధి వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకునేందుకు అనూహ్యంగా పాక్‌ను ట్రంప్ రంగంలోకి దింపారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం స్వాధీనం చేసుకోవడం.. ఆ దేశంలో ప్రస్తుతం ఉన్న పాలకులను మార్చి తమకు అనుకూలంగా ఉండేవారిని నియమించడం.. అనే రెండు లక్ష్యాలతో అమెరికా, ఇజ్రాయెల్ ఆ దేశంపై యుద్ధాన్ని మొదలుపెట్టాయి. కానీ దాదాపు 40 రోజుల యుద్ధంలో అది నెరవేరలేదు. ఇరా÷- నేత కమేనీ మరణించినా, ఆయన కుమారుడు మరో నేతగా ముందుకు వచ్చారు. అక్కడి ప్రజలు కూడా అమెరికాకు లొంగలేదు. నలభై రోజులు గడిచాక పరిస్థితి చూస్తే.. ఆ రెండు లక్ష్యాలనూ సాధించడంలో ట్రంప్, నెతన్యాహులు పూర్తిగా విఫలమయ్యారనే చెప్పాలి. ప్రపంచం కూడా ఇది గుర్తించింది. వాస్తవంగా చెప్పాలంటే.. రూ.లక్షల కోట్లు ఖర్చు చేసి, వందలాది మంది ప్రాణాలను బలిగొని, ప్రత్యక్షంగా గల్ఫ్ ప్రాంతాన్ని దెబ్బతీయడానికి కారణమయ్యారు. ఇంధన కొరతకు కారణమయ్యారు. పరోక్షంగా,ప్రత్యక్షంగా ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీసారు. ట్రంప్ కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఇరాన్ క్షిపణులను ప్రయోగించడం.. చెక్కుచెదరని ఆ దేశ రాజకీయ నాయకత్వ సంకల్ప బలానికి, ఆ దేశ సైనిక సామర్థ్యానికి నిదర్శనమని రక్షణ రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక శక్తిమంతమైన దేశం చిన్నదేశంపై విరుచుకుపడి.. పూర్తిగా ఓడించలేకపోతే, అది ఆ చిన్నదేశం విజయం కిందే పరిగణించాలి. ఆ కోణంలో చూస్తే ఇరాన్‌ను ఈ యుద్ధంలో విజేతగానే చూడాలి. ఎందుకంటే సర్వనాశనం చేస్తామన్న ట్రంప్ తోక ముడిచారనే చెప్పాలి. స్వదేశంలో ట్రంప్ విపరీతమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అలాగని ఈ యుద్ధంలో ఇరాన్ సంపూర్ణంగా గెలిచిందని కూడా చెప్పలేం. ఎందుకంటే ఇరాన్ భారీగానే నష్టపోయింది. అది కుదురుకోవడానికి మరో దశాబ్దం పట్టవచ్చు. ఎందుకంటే.. ఎంతో మంది ఇరాన్ పౌరులు ఈ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. ఆ దేశంలోని మౌలికసదుపాయాలు, చమురు క్షేత్రాలు, పారిశ్రామిక కేంద్రాలు దారుణంగా దెబ్బతిన్నాయి. దేశ అగ్ర నాయకత్వాన్ని ఇరాన్ కోల్పోయింది. ఆ దేశ అణు కేంద్రాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్‌కన్నా ఎక్కువగా ఈ యుద్ధంలో నష్టపోయింది గల్ఫ్ దేశాలు. యూఏఈ, సౌదీ, కువైత్, ఇరాక్, బహరైన్‌లోని పలు ప్రాంతాలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒక్క యూఏఈపైనే ఇరాన్ దాదాపు 520 క్షిపణులు, 2000 కామికాజీ డ్రోన్లను ప్రయోగించింది. దీంతో, యూఏఈకి ఆర్థిక ఇంజన్లు అయిన దుబాయ్, షార్జా వంటివి తీవ్రంగా ప్రభావితమయ్యాయి. దుబాయ్ పర్యాటక, రియల్ ఎస్టేట్ రంగాలు కుప్పకూలాయి. అటు.. సౌదీ వద్దనున్న అత్యాధునిక అమెరికన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్.. ఇరాన్ దాడులను పూర్తిగా అడ్డుకోలేకపోయాయి. ఫలితంగా సౌదీలోని రాస్‌తనూరా వంటి చమురుశుద్ధి కర్మాగారాలు, పలు పారిశ్రామిక ప్రాంతాలు దెబ్బతిన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ కాస్త తగ్గి, చర్చలకు రావడానికి.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేసిన ఈ దాడులు కూడా ఒక కారణం. ఈ యుద్ధం వల్ల అమెరికా ఆర్థికంగా నష్టపోవడమే కాదు. ఆ దేశ పరపతి కూడా పోయింది. ఇకపై అమెరికా సైనికశక్తిని చూసి గతంలో భయపడినట్టుగా ఎవరూ భయపడే పరిస్థితి ఉండదు. ఇకపోతే యుద్ధం జరుగుతుండగా.. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్మూజ్ జలసంధిపై ఇరాన్ పట్టుబిగించి, రాకపోకలను కట్టడి చేయడంతో ఓ రకంగా చెప్పాంటే ట్రంప్‌కు ముచ్చెమటలు పట్టాయనే చెప్పాలి. అంతేగాకుండా ఇరాన్ ఎదురుదాడిని కూడా అమెరికా ఊహించి ఉండలేదు. నోటికొచ్చినట్టు మాట్లాడిన ట్రంప్.. ఇప్పుడు ర్మూజ్ జలసంధిని తెరవాలంటూ పదేపదే బెదిరింపులు జారీ చేశారు. అదీ జరగలేదు. యుద్ధం మొదలైనరోజే సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీ చనిపోయినా.. ఆయన కుమారుడు మొజ్తబాకు పట్టంగట్టి ఇరాన్ ఈ యుద్ధాన్ని కొనసాగించింది.

కాలక్రమంలో అగ్రనాయకులు ఎందరు మరణించినా.. యుద్ధాన్ని మాత్రం ఆపలేదు! ఓ రకంగా చెప్పాలంటే అమెరికాను సవాల్ చేసింది. ఒక దశలో తన దూకుడుతో అమెరికావిమానవాహక యుద్ధనౌకను సైతం వెనక్కి తగ్గేలా చేసింది. మా మీదకి దాడికి వస్తే.. ఈ ప్రాంతంలో నీ మిత్రదేశాలను నేను దెబ్బతీస్తా అని గల్ఫ్ దేశాలకు ముడిపెట్టి హెచ్చరించింది. దాడులు చేసి అమెరికాను నిలువరించ గలిగేలా ఎదురుదాడులతో బెంబేలు పెట్టింది. అత్యంత శక్తిమంతమైన అమెరికా సైన్యాన్ని, అత్యాధునిక సాంకేతికత కలిగిన ఇజ్రాయెల్‌ను ఎదుర్కొని ఇరాన్ తన ఉనికిని కాపాడుకుంది. బెరుకు లేకుండా యుద్ధం లోకి దిగింది. ఇప్పుడు లెబనాన్‌పై దాడులను ఆపకుంటే ర్మూజ్ తెరిచేది లేదని ఉడుంపట్టు పట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కలసి ఇరాన్‌లోని అణు కేంద్రాలను ధ్వంసం చేసి ఉండవచ్చు. కానీ ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను మాత్రం స్వాధీనం చేసుకోలేకపోయాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్మూజ్ జలసంధిపై ఇరాన్‌కు గతంలో లేని పట్టు ఇప్పుడు రావడానికి ఈ యుద్ధమే కారణ మైంది. ఇప్పుడా మార్గంలో టోల్ వసూలు ప్రతిపాదన ద్వారా దానిపై శాశ్వత నియంత్రణకు ఇరాన్ ప్రయత్నాలు చేస్తోంది. హోర్మూజ్ జలసంధిపై ఇరాన్ తన పట్టును కొనసాగించి, పూర్తిగా నియంత్రించ గలిగితే.. ఆ దారి గుండా ఎగుమతి, దిగుమతులకు యూఏఈ పూర్తిగా ఇరాన్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

---

## పాకిస్థాన్‌పై మాకు నమ్మకం లేదు

**• ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ సంచలన వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ,ఏప్రిల్9:** అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు పలికిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఒప్పందంలో మధ్యవర్తిత్వ పాత్ర పోషించిన పాకిస్థాన్‌పై తమకు నమ్మకం లేదని ఆ దేశ రాయబారి పేర్కొన్నారు. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ తాజాగా మాట్లాడుతూ.. శాంతి చర్చల్లో పాక్ పాత్రపై సందేహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను తాము విశ్వసించలేమని, అమెరికా తన స్వప్రయోజనాల కోసం ఆ దేశాన్ని మధ్యవర్తిగా ఉపయోగించు కోవాలని నిర్ణయించుకుందని తాను భావిస్తున్నట్టు అజార్ పేర్కొన్నారు. ఏదేమైనా ఇరాన్‌లో తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అమెరికాతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అమెరికా-మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ మద్దతు ఇస్తోందన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ఇరాన్ వరకే పరిమితం అని, లెబనాన్‌పై తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ రాయబారి వెల్లడించారు. ఇరాన్‌పై జరిపిన ఆపరేషన్‌కు, లెబనాన్‌కు ఎలాంటి సంబంధమూ లేదని తెలిపారు. దక్షిణ లెబనాన్ ప్రాంతం నుంచి హెజ్‌బొల్లా మౌలిక సదుపాయాలను పూర్తిగా తొలగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

---

## పాక్‌ను ముందు పెట్టి అమెరికా నాటకం

**ర్మూజ్ తెరుచుకునేలా కాల్పుల విరమణ**

**లెబనాన్‌పై దాడులతో మళ్లీ పీటముడి**



**న్యూఢిల్లీ,ఏప్రిల్9:** 40 రోజుల పాటు కొనసాగిన యుద్ధానికి తెర దించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య రాజీ కుదిరింది. రెండు దేశాల మధ్య రాజీ కుదర్చటాన్ని పాకిస్థాన్ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. తనను తాను శాంతిదూతగా చెప్పుకుంటోంది. ఇలాంటి సమయంలో బ్రిటన్‌కు చెందిన ది ఫైనాన్షియల్ టైమ్స్ న్యూస్ పేపర్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. అమెరికా ఒత్తిడి కారణంగానే పాకిస్థాన్ మధ్యవర్తిత్వం చేయడానికి ముందుకు వచ్చింది. ఇరాన్, అమెరికాల మధ్య రాజీ కుదిరితే హోర్మూజ్ జలసంధి మళ్లీ తెరుచుకుంటుందని అమెరికా భావించింది. అందుకే ఇరాన్‌ను యుద్ధం ఆపేలా ఒప్పించమని పాకిస్థాన్‌ను కోరింది. గత కొన్ని వారాల నుంచి ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచింది. అమెరికా ఒత్తిడి కారణంగానే బలవంతంగా ఇరాన్‌తో చర్చలకు పాకిస్థాన్ ఒప్పుకుంది. ఎంతో కష్టం మీద ఇరాన్‌ను రాజీకి ఒప్పించింది. అమెరికాకు సంబంధించినంత వరకు పాకిస్థాన్ మధ్యవర్తి కాదు.. ఇరాన్‌తో సంధి చేసుకోవడానికి ఓ మార్గం మాత్రమేనని ది ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఇజ్రాయెల్ కారణంగా అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విఫలం అయ్యేలా ఉంది. ఇజ్రాయెల్ లెబెనాన్‌పై మిస్సైల్ దాడులు చేసింది. ఈ దాడుల్లో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఇరాన్ హోర్మూజ్ జలసంధిని మళ్లీ మూసి వేసింది. దీంతో ట్రంప్ ఆగ్రహానికి గురయ్యారు. గురువారం ది ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు. 'అమెరికా ఈజ్ బ్యాక్. ఇప్పటికే బలహీనపడిన శత్రువును పూర్తిగా నిర్మూలించేందుకు సిద్ధంగా ఉన్నాం. హోర్మూజ్‌ను తెరవకపోతే దాడులు తప్పవు. ఒప్పందం కుదరకపోతే ఈసారి తీవ్రమైన దాడులు చేస్తాం. ఎన్నడూ లేని విధంగా ఇరాన్‌పై విరుచుకుపడతాం. ఇప్పటికే ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలున్నాయి. అణ్వాయుధాలను ఇరాన్ వదలాల్సిందేనని రాసుకొచ్చారు. అయితే ఇరాన్ కూడా పట్టుదలగానే ఉంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ మరోసారి హోర్మూజ్ జలసంధిని మూసివేసింది. అమెరికా, ఇరాన్‌లు బుధవారం రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించాయి. దీనిలో భాగంగా, ప్రపంచ ఇంధన సరఫరాలను పునరుద్ధరించేందుకు వీలుగా హోర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఇరాన్ అంగీకరించింది. అమెరికా తీసుకున్న నిర్ణయానికి ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు మద్దతు తెలిపారు. అయితే లెబనాన్‌తో కాల్పుల విరమణ ఉండదని చెప్పారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. పది నిమిషాల వ్యవధిలో లెబనాన్‌లోని ప్రలు ప్రాంతాలపై సుమారు 100 ఎయిర్ స్ట్రైక్స్ చేసింది. ఈ దాడుల్లో దాదాపు 180 మంది ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తోంది. 837 మంది గాయాల పాలయ్యారు. 1982 తర్వాత లెబనాన్‌పై జరిగిన అతిపెద్ద దాడి ఇదే కావడం గమనార్హం. లెబనాన్‌పై దాడులకు నిరసనగా ఇరాన్.. హోర్మూజ్ జలసంధిని తిరిగి మూసేసింది. మెరికా- ఇరాన్ మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో హిజ్బుల్లాను చేర్చలేదని పేర్కొంటూ, లెబనాన్‌లో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న సైనిక చర్యకు ట్రంప్ మద్దతు తెలిపారు. 'లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్యను ఒప్పందం నుంచి ఎందుకు మినహాయించార'ని ప్రశ్నించగా.. 'హిజ్బుల్లా కారణంగానే లెబనాన్‌ను ఒప్పందంలో చేర్చలేదు. అది కూడా త్వరలోనే పరిష్కారమవుతుంది. ఫర్వాలేదు' అని ట్రంప్ పేర్కొన్నారు.

---

## తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా..

**• సైనిక బలగాలు ఇరాన్ చుట్టూ కొనసాగుతాయి**

**• స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్**



**వాషింగ్టన్,ఏప్రిల్9:** అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు అక్కడే కొనసాగుతాయని తెలిపారు. ఇరాన్-అమెరికా మధ్య బుధవారం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైనవి ఇరాన్ పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయని ట్రంప్ పేర్కొన్నారు .యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తి స్థాయి ఒప్పందం అమలయ్యేంత వరకు సైనికులు వెనక్కి రారని ట్రంప్ తెలిపారు. ఒకవేళ ఒప్పందాన్ని ఇరాన్ పాటించకపోతే మునుపెన్నడూ చూడని స్థాయిలో విరుచుకుపడతామని హెచ్చరించారు. హోర్మూజ్ జలసంధి మార్గం సురక్షితంగా ఉండాలని, నౌకాయానం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా సైన్యం అక్కడే విశ్రాంతి తీసుకుంటూ, తమ తదుపరి మిషన్ కోసం ఎదురుచూస్తుందన్నారు. మరోవైపు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు భారీగా కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో కనీసం 254 మంది మరణించినట్టు వార్తలు వస్తున్నాయి. 1,100 మందికి పైగా గాయపడ్డారని సమాచారం. ముఖ్యంగా బీరుట్, దక్షిణ లెబనాన్ ప్రాంతాల్లో నష్టం మరింత తీవ్రంగా ఉందని వార్తలు వస్తున్నాయి.

---

## నెతన్యాహూకు స్వదేశంలో తీవ్ర వ్యతిరేకత

**కాల్పుల విరమణ ..రాజకీయ వైఫల్యం**

**ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్ విమర్శలు**

**టెలిఅవీవ్,ఏప్రిల్9:** యుద్ధ లక్ష్యాలను సాధించడంలో ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు విఫలమయ్యారని ఇజ్రాయెల్ ప్రతిపక్ష నాయకులు విమర్శలు గుప్పించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇజ్రాయెల్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్.. కాల్పుల విరమణ ఒప్పందాన్ని, ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ఆక్షేపించారు. ఇరాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని రాజకీయ వైఫల్యంగా అభివర్ణించారు. యుద్ధ లక్ష్యాలను సాధించడంలో నెతన్యాహు తీవ్రంగా విఫలమయ్యారని, ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ భద్రతకు ప్రమాదకరమని యైర్ లాపిడ్ పేర్కొన్నారు. 'మన చరిత్రలో ఇంతటి రాజకీయ విపత్తు ఎన్నడూ జరగలేదు. అహంకారం, నిర్లక్ష్యం, వ్యూహాత్మక ప్రణాళిక లేకపోవడం వల్ల నెతన్యాహు కలిగించిన రాజకీయ, వ్యూహాత్మక నష్టాన్ని పూడ్చుడానికి మనకు సంవత్సరాలు పడుతుంది' అని ట్వీట్ చేశారు. సైన్యం తమకు అప్పగించిన పనులన్నీ పూర్తి చేసిందని, ప్రజలు కూడా అద్భుతమైన స్థైర్యాన్ని ప్రదర్శించారని, అయితే నెతన్యాహు రాజకీయంగా, వ్యూహాత్మకంగా విఫలమయ్యారని విమర్శించారు. తాను నిర్దేశిరచుకున్న లక్ష్యాలలో దేనినీ నెతన్యాహు సాధించలేకపోయారన్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్మూలించడం లేదా తీవ్రంగా దెబ్బతీయడాన్ని



నెతన్యాహు యుద్ధానికి ప్రధాన లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని ఇజ్రాయెల్‌కు అస్తిత్వ ముప్పుగా అభివర్ణించారు. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి సామర్థ్యాలను నిర్వీర్యం చేయాలని, ఇరాన్ పాలనను బలహీనపరచాలని, దాని మిత్ర బృందాల నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకోవాలని నెతన్యాహు లక్ష్యాలుగా పెట్టుకున్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో నెతన్యాహు దారుణంగా విఫలమయ్యారని మాజీ ప్రధాని నాఫ్తాలి బెన్నెట్ విమర్శించారు. 'నాయకత్వం మనకు భ్రమలు కల్పించింది. వారి వాగ్దానాలన్నీ ఈ రాత్రి మన మొహం మీదే పేలిపోయాయి' అని బెన్నెట్ ట్వీట్ చేశారు. ఈ ఒప్పందం రాబోయే సంవత్సరాల పాటు ఇజ్రాయెల్ భద్రతను ప్రమాదంలో పడేసే ఒక సంపూర్ణ వైఫల్యం అని అభివర్ణించారు.

# ఇల్లందు మాంటిసోరి పాఠశాల ఇరువైపులా ప్రవేశ మార్గాన్ని రేకులతో దిగ్బంధనం చేసిన ఎగ్జిబిషన్ నిర్వాహకులు

- ఇబ్బందులకు గురైన విద్యార్థులు,తల్లిదండ్రులు
- ఎగ్జిబిషన్ నిర్వహించడానికి లీజుకు తీసుకున్నామన్న ఎగ్జిబిషన్ నిర్వాహకులు








**ఇల్లందు న్యూస్ :-** ఇల్లందు పట్టణ కేంద్రంలోని ప్రముఖ ఇంగ్లీష్ మీడియం మాంటిసోరి పాఠశాల ప్రవేశ మార్గాన్ని ఇరువైపుల రేకులతో మూసివేసి దిగ్బంధనం చేయడంతో విద్యార్థులను తీసుకెళ్లే తల్లిదండ్రులు, ఆటో వాహనముల డ్రైవర్లు పలు ఇబ్బందులకు గురైనారు. విషయము ఏమిటని అక్షర కలం దినపత్రిక ప్రతినిధి వివరాలు తెలుసుకోగా ఇల్లందు పట్టణ కేంద్రంలోని కళాంజలి థియేటర్, మేఘన డ్రింకింగ్ వాటర్, గ్యాస్ గోదాం పక్కన గల సుమారు ఒక ఎకరం స్థలం ఆవల నిర్మించిన మాంటిసోరి పాఠశాల విద్యార్థులు అనేక సంవత్సరాలుగా ప్రధాన రహదారి కి ఈ మార్గం గుండానే వేలాది మంది విద్యార్థులు వెళుతూ వస్తూ వుంటారు. ఈ నేపథ్యంలో గురువారం మాంటిసోరి పాఠశాల ప్రధాన ప్రవేశ మార్గం ఎదురుగా వెనుకకు వెళ్లే మరొక ప్రవేశం మార్గాన్ని ఎగ్జిబిషన్ నిర్వాకులు రేకు లతో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఎటు వెళ్లకుండా దిగ్బంధనం చేశారు. ఎగ్జిబిషన్ నిర్వహించుకోవడానికి మేఘన డ్రింకింగ్ యాజమాని అభిమన్యు ఎగ్జిబిషన్ నిర్వహించుకోవడానికి తమకు లీజుకు ఇచ్చాడని, దీంతో ఎగ్జిబిషన్ ప్రదర్శనకు సంబంధించిన సామాగ్రిని దిగుమతి చేసుకున్నామని, మాంటిసోరి పాఠశాల ప్రధాన ప్రవేశ మార్గం వెనుక వైపుమార్గాన్ని చుట్టూ రేకులతో ప్రహరీ గోడ మాదిరిగా నిర్మించుకున్నామని తెలిపారు. ఎగ్జిబిషన్ ప్రదర్శనకు సంబంధించి మునిసిపల్ నుండి అనుమతి తీసుకున్నారా అని అడిగినప్పుడు మున్సిపల్ అధికారులు అనుమతి ఇవ్వలేదని ఎగ్జిబిషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ విషయమే అక్కడే ఉన్న మేఘన డ్రింకింగ్ వాటర్ యాజమాని అభిమన్యుడిని వివరాలు అడిగేందుకు అక్షర కలం ప్రతినిధి సంప్రదించగా తమ స్థలంలో ఎగ్జిబిషన్ నిర్వహణకు లీజ్ కి ఇచ్చామని, కొద్దిగా ప్రవేశ మార్గాన్ని కొద్దిగా వదిలి తమ పనులు చేసుకోవాల్సిందిగా తెలిపామని ఆయన అన్నారు. ఈ స్థలంలో అన్ని హక్కులు గల తమకు ఎగ్జిబిషన్ ప్రదర్శనకు సంబంధించి అనుమతి కోసం మున్సిపల్ అధికారులను సంప్రదించగా అనుమతిని ఇవ్వకుండా మాంటిస్సోరి పాఠశాల యాజమాన్యంలో ఒకరు అభ్యంతరం తెలిపినట్టుగా తమ దృష్టికి వచ్చిందని దీంతో తమకు ఎగ్జిబిషన్ ప్రదర్శనకు అనుమతి ఇవ్వలేదని స్థల యాజమాన్యంలో ఒకరిగా ఉన్న అభిమన్యు పేర్కొన్నారు.

మాంటిసోరి పాఠశాల యాజమాన్యంలో ఒకరిగా ఉన్న డాక్టర్ సుధాకర్ను వివరణ కోరగా తమకు ఆ స్థలానికి సంబంధం లేదని ఎగ్జిబిషన్ ప్రదర్శనకు అనుమతి ఇవ్వకుండా మున్సిపల్ అధికారులకు ప్రజాప్రతినిధులకు తాము అభ్యంతరం చెప్పలేదని ఫిర్యాదు చేయలేదని డాక్టర్ సుధాకర్ తెలిపారు.

విద్యార్థులను తీసుకెళ్లే తల్లిదండ్రులకు పలు ఇబ్బందులకు గురైన వైనం.ద్విచక్ర వాహనంపై విద్యార్థులను తీసుకెళ్లే తల్లిదండ్రులు, ఆటోలో తీసుకెళ్లే ఆటో వాహనదారులు మాట్లాడుతూ పాఠశాల నడుస్తున్న క్రమంలో పాఠశాల ఆవరణలో చుట్టూ రేకులతో పాఠశాల నుండి ఎవరు బయటకి వెళ్లకుండా దిబ్బందనం చేయడం సరికాదని వాహన చోదకులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మాంటిసోరి పాఠశాలకు సెలవులు ఇచ్చాక ఎగ్జిబిషన్ ప్రదర్శనను నిర్వహించుకుంటే బాగుండేదని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఒకవైపు గ్యాస్ గోదాం, మరొకవైపు ఎగ్జిబిషన్ ప్రదర్శన నిర్వహిస్తే ఎగ్జిబిషన్ ప్రదర్శనలో పెద్దపెద్ద విద్యుత్ ఇన్వర్టర్లను మోటార్ల ను వాడటం ద్వారా షార్ట్ సర్ క్యూట్ అయి పక్కనే ఉన్న గ్యాస్ గోదాం ద్వారా పెద్ద విస్ఫోటనం జరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సిపిఐ సీనియర్ నాయకులు రఘుపతి 15వ వార్డు కౌన్సిలర్ సోనీ సుదర్శన్ కోరి తల్లిదండ్రుల తరఫున పేర్కొన్నారు. మాజీ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి బ్రదర్స్ ఎగ్జిబిషన్ నిర్వాహకులు నిర్మించిన రేకులను తొలగింప ప్రయత్నం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల సెలవులకుఇంకా 15 రోజులు మిగిలి ఉందని ఈ క్రమంలో పిల్లలకు ఎగ్జామ్స్ జరిగే నేపథ్యంలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తే విద్యార్థుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది నెలకొనే పరిస్థితిఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. మాంటిసోరి పాఠశాల సెలవులు ఇచ్చేంతవరకు ఎగ్జిబిషన్ ప్రదర్శనకు అనుమతి ఇవ్వకుండా చుట్టూ కట్టిన రేకులను తొలగింపజేసి విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు కలక్కుండా చూడాలని వారు కోరారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఆటో వాహనాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మాంటిసోరి పాఠశాల తల్లిదండ్రులు మున్సిపల్ చైర్ పర్సన్ కు, కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

# ఈనెల 11న ఇల్లెందు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలకు తరలి రండి బీసీ వైస్ ప్రెసిడెంట్ పులి పూర్ణచందర్



**ఇల్లందు న్యూస్:-** సింగరేణి బీసీ & ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమావేశంఇల్లందు ఏరియా సింగరేణి కాలరీస్ బీసీ & ఓబీసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉద్యోగులతో ముఖ్యమైన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ & ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ పులి పూర్ణచందర్ హాజరై సభను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి బీసీ & ఓబీసీ ఉద్యోగుల ఐక్యత, సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు.

మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఉత్సవానికి సింగరేణి బీసీ & ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్, ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో 11 ఏప్రిల్ 2026 (శనివారం) సాయంత్రం 6:00 గంటలకు సీ.ఈ.ఆర్ క్లబ్, జెకె కాలనీలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడనున్నాయని అత్యధిక సంఖ్యలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమానికి బీసీ ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఏరియా బీసీ వైస్ ప్రెసిడెంట్ పులి పూర్ణచందర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా బీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన గణపతి హోమం కార్యక్రమానికి హాజరైన చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులు



**ఇల్లందు న్యూస్ :-** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక రెండో వార్డులో గల శ్రీ హనుమాన్ ఆలయంలో గత మూడు రోజులుగా ఉమామహేశ్వర కళ్యాణం మహోత్సవంతో పాటు సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ హనుమాన్ ఆలయ కమిటి సభ్యులు ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను షాలువ కప్పి స్వీట్ ని అందించి ఘనంగా సన్మానించారు. శ్రీ గణపతి హోమం జరిగిన సందర్భంగా నిర్వాహకులు , ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# 129 మందికి కోటి 29 లక్షల,15వేల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనుకయ్య





**ఇల్లందు న్యూస్ :-** మొన్న బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకునే నిమిత్తం తక్షణ వైద్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా( సిఎంఆర్ఎఫ్) 103 మందికి సుమారు 34 లక్షల చెక్కులను అందించగా నేడు గురువారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన మేనమామ కట్నంగా షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 129 మంది నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు కోటి 29 లక్షల 14వేల ,964 రూపాయల చెక్కులను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని ఇది మహిళా ప్రభుత్వమని ప్రజలు ఆశీర్వదించి అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజలకు మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందని రానున్న కాలంలో ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు మరిన్ని పథకాలను అమలు చేయబోతున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో రాజీ పడకుండా నిరుపేదల అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసామని, చాలామంది గృహప్రవేశాలు సైతం చేసుకున్నారని మిగిలిన వారు త్వరితగతిన ఇళ్లను పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని కోరారు. మహిళల కోసం ఈ ప్రభుత్వం ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ప్రతి నిరుపేద ఇంటిలో రెండు వందల విద్యుత్ యూనిట్లను ఉచితంగా అందించిందని ఆయన తెలిపారు. నూతన రేషన్ కార్డుల మంజూరి, ఐదు లక్షల వరకు ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు పెంచి పేద ప్రజలకు మేలైన వైద్యాన్ని అందించేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన పేదలకు ఇల్లందు నియోజకవర్గంలో మరో నాలుగు వేల ఐదు వందల ఇండ్లను మంజూరు చేయనున్నామని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క నిరుపేదలు, సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థులు ఉచితంగా సన్నబియ్యం తినాలని రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఇల్లందు మునిసిపల్ వైస్ చైర్మన్ పెండాల రాజు, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, సీనియర్ కాంగ్రెస్ పట్టణ నాయకులు బోళ్ల సూర్యం, మడుగు సాంబమూర్తి, దళిత రత్న మేకల శ్యామ్,ఇల్లందు ఎమ్మార్వో సూర్యనారాయణ, ఆర్ఐ ముత్తయ్య, 24 వార్డుల వార్డు కౌన్సి లర్లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిరాకిల్ ట్రీగా పిలవబడే మునగ చెట్టు.. వీటి ఆకులతో ఉన్నో లాభాలు..



మునగ చెట్టును వైద్య పరిభాషలో మిరాకిల్ ట్రీ అని పిలుస్తారు. అంటే అదృష్టాలను తెచ్చి పెట్టే చెట్టు అన్నమాట. పేరుకు తగినట్లుగానే ఈ చెట్టు ఆరోగ్యం రూపంలో అదృష్టాన్ని ఇస్తుంది. మునగాకుల్లో అత్యంత శక్తివంతమైన పోషకాలు నిండి ఉంటాయి. అనేక ఆరోగ్య ప్రయోజనాల కారణంగా ఇవి విస్తృతంగా గుర్తింపు పొందాయి. వీటిలో విటమిన్ ఎ, సి, ఇ సమృద్ధిగా ఉండగా, మునగాకులోని విటమిన్ సి పరిమాణం నారింజ పండ్ల కంటే ఎక్కువగా, కాల్షియం పాల కంటే ఎక్కువగా ఉండటం ప్రత్యేకత. అందువల్ల ఇవి రోజువారీ ఆహారంలో చేర్చుకోవడానికి అత్యుత్తమ ఎంపికగా నిలుస్తాయి. పోషకాలతో నిండిన ఈ ఆకులు నిజంగా ఆహారంలో పెద్ద మార్పు తీసుకువచ్చే సామర్థ్యం కలిగి ఉన్నాయి. అంతేకాకుండా మునగాకు ఐరన్, ప్రోటీన్కు కూడా గొప్ప వనరుగా ఉండటం వల్ల భోజనంలో తప్పనిసరిగా ఉండాల్సిన పదార్థంగా మారింది.గుండె ఆరోగ్యానికి..పోషక విలువలతోపాటు ఇవి గుండె ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయని చాలా మందికి తెలియదు. రోజువారీ జీవితంలో మునగాకును చేర్చుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని అనేక మార్గాల్లో మెరుగుపరచుకోవచ్చు. మునగాకు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యంగా కొలెస్ట్రాల్ నియంత్రణలో సహాయపడుతుంది. పరిశోధనలు సూచిస్తున్నట్లుగా మునగాకు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో దోహదపడుతుంది. వీటిలో ఉన్న అధిక ఫైబర్, ప్లాంట్ స్టెరాల్స్ (ఫైటోస్టెరాల్స్) జీర్ణవ్యవస్థలో కొలెస్ట్రాల్ను బంధించి బయటకు పంపడంలో సహాయపడతాయి. దీని వల్ల ఎల్డీఎల్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్ స్థాయిలు తగ్గే అవకాశాలు ఉంటాయి. రక్తపోటు నియంత్రణలో కూడా మునగాకు కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో ఉన్న పొటాషియం, మెగ్నీషియం రక్తనాళాలను సడలించి సోడియం స్థాయిలను సమతుల్యం చేయడం ద్వారా హైపర్టెన్షన్ను నియంత్రించడంలో సహాయపడతాయి. అదనంగా క్వెర్సెటిన్, నియాజిమిసిన్ వంటి బయో యాక్టివ్ పదార్థాలు సహజ వాసోడైలేటర్లుగా పనిచేసి గుండెపై ఒత్తిడిని తగ్గిస్తాయి.

అనేక యాంటీ ఆక్సిడెంట్లు..మునగాకు యాంటీ ఆక్సిడెంట్లకు గొప్ప వనరు. ఇందులో 46 రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. వీటిలో విటమిన్ సి, బీటా కెరోటిన్ ముఖ్యమైనవి. ఇవి ఫ్రీ రాడికల్స్ను నిరోధించి ఆక్సిడేటివ్ స్ట్రెస్ను తగ్గిస్తాయి. ఆక్సిడేటివ్ స్ట్రెస్ గుండె కణజాలాన్ని దెబ్బతీసి గుండె వ్యాధులకు దారితీస్తుంది. కాబట్టి ఈ యాంటీ ఆక్సిడెంట్లు గుండెను రక్షించడంలో కీలకంగా పనిచేస్తాయి. రక్తంలో చక్కెర నియంత్రణలో కూడా మునగాకు ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా మధుమేహంతో బాధపడేవారికి ఇది సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడం గుండె ఆరోగ్యానికి ముఖ్యమైనది. నియంత్రణలో లేని మధుమేహం గుండె సంబంధిత సమస్యలకు కారణమవుతుంది. మునగాకు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. దీర్ఘకాలిక ఇన్ఫ్లమేషన్ గుండె సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణం. మునగాకులోని సమ్మేళనాలు ఈ ఇన్ఫ్లమేషన్ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది అనేక ఆరోగ్య సమస్యలను, ముఖ్యంగా గుండె వ్యాధులను నివారించడంలో ఉపయోగపడుతుంది.ఎన్నో రకాలుగా తీసుకోవచ్చు..

మునగాకును రోజువారీ ఆహారంలో చేర్చుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయి. తాజా లేదా పొడి మునగాకును స్మూతీలలో కలిపి తీసుకోవచ్చు. అరటిపండ్లు లేదా బెర్రీలతో కలిపితే రుచికరంగా ఉంటుంది. సూపులు, కూరలు లేదా స్టిర్-ఫ్రై వంటకాలలో చివర్లో కలిపితే పోషకాలు నిల్వ ఉంటాయి. సలాడ్లలో కూడా మునగాకు జోడించవచ్చు. ఎండబెట్టిన మునగాకుతో టీ తయారు చేసుకుని తాగవచ్చు. తాజా మునగాకు దొరకని పరిస్థితుల్లో పొడి లేదా క్యాప్సూల్ రూపంలో కూడా తీసుకోవచ్చు. అయితే నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే ఎంచుకోవాలి. అలాగే వైద్యుల సలహా తీసుకోవడం అవసరం. అదనంగా మునగాకును పిండి ముద్దలో కలిపి చపాతీలు లేదా పరాటాలు తయారు చేయవచ్చు. మునగాకును రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం గుండె ఆరోగ్యంతోపాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అయితే ఇప్పటికే రక్తపోటు లేదా మధుమేహానికి మందులు తీసుకుంటున్న వారు, మునగాకును వినియోగించే ముందు వైద్యులను సంప్రదించాలి. ఎందుకంటే ఇది మందుల ప్రభావాన్ని పెంచి చక్కెర లేదా రక్తపోటు స్థాయిలను అధికంగా తగ్గించే ప్రమాదం ఉంది.

# వేసవిలో దేశంలోని పలు రాష్ట్రాల్లో చాలా మంది తాగే సహజసిద్ధమైన పానీయాలు ఇవి..



వేసవి తీవ్రత పెరిగినప్పుడల్లా వేసవి పానీయాలను గుర్తు చేసుకుంటారు. చల్లదనం కోసం ఐస్ లాటేలు, కృత్రిమ రంగులతో ఉన్న సోడా డ్రింక్స్ కాదు, నేల నుంచే వచ్చిన సహజ పానీయాలే ఉత్తమం. పచ్చి మామిడి, పుదీనా కలిపిన పానీయం నుంచి జీలకర్ర, కరివేపాకుతో చేసిన మజ్జిగ వరకు.. ప్రతి ప్రాంతానికీ ప్రత్యేకమైన వేసవి పానీయాలు ఉన్నాయి. ఇవి ఆయుర్వేద సూత్రాలపై ఆధారపడి, స్థానిక వాతావరణానికి అనుగుణంగా రూపుదిద్దుకుని తరతరాలుగా లభిస్తున్నాయి. దేశంలో వేసవి కాలంలో ఎక్కువగా తయారు చేసే అత్యంత ప్రాచుర్యం పొందిన కొన్ని వేసవి పానీయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఆమ్ పన్నా, జల్జీరా, ఠండాయి..ఆమ్ పన్నాను ఉత్తర భారత్ లో ఎక్కువగా తయారు చేస్తారు. పచ్చి మామిడితో చేసే ఈ పానీయం వేసవిలో అత్యంత ప్రాచుర్యం పొందింది. ఇది పుల్లగా, చల్లగా ఉండి శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్ ను అందిస్తుంది. ఎండ దెబ్బ నుంచి రక్షణ కలిగించడంలో ఇది సహాయ పడుతుంది. జల్జీరాను రాజస్థాన్, ఉత్తర భారత్ లో ఎక్కువగా తయారు చేస్తారు. జీలకర్ర, చింతపండు, పుదీనా కలిపి తయారు చేసే ఈ పానీయం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. భోజనం ముందు తాగితే ఆకలి పెరుగుతుంది, వేసవిలో శరీరానికి చల్లదనం ఇస్తుంది. అలాగే రాజస్థాన్, యూపీల్లో ఠండాయిని ఎక్కువగా తయారు చేస్తారు. పాలు, బాదం, సుగంధ ద్రవ్యాలతో తయారయ్యే ఠండాయి శరీరానికి చల్లదనం ఇవ్వడమే కాకుండా పోషకాలను కూడా అందిస్తుంది. ముఖ్యంగా పండుగల సమయంలో ఎక్కువగా తీసుకుంటారు.సత్తు షర్బత్, కోకమ్ షర్బత్, మజ్జిగ..సత్తు షర్బత్ బిహార్, యూపీల్లో ఎక్కువగా తయారు చేసే పానీయం. సత్తు (వేపిన శనగ పిండి)తో చేసే ఈ పానీయం ప్రోటీన్, ఫైబర్ అధికంగా కలిగి ఉంటుంది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచి, ఎక్కువసేపు ఆకలి లేకుండా ఉంచుతుంది. అదే విధంగా మహారాష్ట్ర, గోవాల్లో కోకమ్ షర్బత్ ను ఎక్కువగా తయారు చేస్తారు. కోకమ్ పండుతో చేసే ఈ పానీయం గులాబీ రంగులో ఉండి, జీర్ణాశ యంలో వేడిని తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియకు కూడా మంచిది. ఇక దేశవ్యాప్తంగా చేసే పానీయాల్లో మజ్జిగ / చాస్ ఒకటి. మజ్జిగ భారతదేశంలో ప్రతి ప్రాంతంలో కనిపించే సాధారణ పానీయం. ఇది ప్రోబయోటిక్ గుణాలు కలిగి ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీలకర్ర, అల్లం వంటి పదార్థాలతో కలిపితే ఇంకా ప్రయోజనకరంగా ఉంటుంది.

బేల్ షర్బత్, నన్నారి షర్బత్, సోల్కడీనీ..

వేసవిలో ఎక్కువగా తయారు చేసే పానీయాల్లో బేల్ షర్బత్ కూడా ఒకటి. దీనిని తూర్పు భారత్ లో ఎక్కువగా తయారు చేస్తూ ఉంటారు. బేల్ పండుతో చేసే ఈ పానీయం సహజంగా తీపిగా ఉండి శరీరాన్ని చల్లబరుస్తుంది. వేసవిలో ఇది శక్తినిస్తుంది. నన్నారి షర్బత్ ను దక్షిణ భారత్ లో తయారు చేస్తూ ఉంటారు. నన్నారి వేరు నుంచి తయారయ్యే ఈ పానీయం శరీరానికి చల్లదనం ఇచ్చి, చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. కొంకణ్ ప్రాంతంలో సోల్కడీనీ ఎక్కువగా తయారు చేస్తారు. కొబ్బరి పాలు, కోకమ్ కలిపి చేసే ఈ పానీయాన్ని భోజనం తర్వాత తీసుకుంటే జీర్ణక్రియకు సహాయపడుతుంది. శరీరానికి తక్షణ చల్లదనం ఇస్తుంది. నుంగు షర్బత్ ను తమిళనాడు, కేరళలో తయారు చేస్తూ ఉంటారు. తాటి ముంజలు (ఐస్ ఆపిల్)తో చేసే ఈ పానీయం సహజంగా తీపిగా ఉండి వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. ఇలా దేశంలోని ఈ సంప్రదాయ వేసవి పానీయాలు కేవలం దాహం తీర్చడానికే కాదు,

# తోబుట్టువులు

**(10 ఏప్రిల్ "అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం" సందర్భంగా)**

దేవుడు ఇచ్చిన ప్రసాదం వలె..
కన్నోళ్ల జన్యువులను పంచుకొని..
పేగుబంధాలను పెనవేసుకొని..
రక్త సంబంధాలను పేనుకొని..
జీవితకాల ప్రాణ మిత్రుల వలె..
చెట్టుకు వేరు, చేపకు నీరు వలె..
జీవితాంతం నేనున్నాను అంటూ..
ఆపదలో ఆత్మీయ నేస్తంగా..
తన కోసం నిత్యం ప్రార్థనలు చేస్తూ..
భవనాన్ని నిలిపే గట్టి పిల్లర్ల వలె...
నీ రక్తానికి నా రుధిర ధారలంటూ..
నీ కష్టాన్ని నేను మోస్తానంటూ..
నీ వేడుకలో భాగమవుతానంటూ..
నీ బాధలో నా కళ్లు చెరువులవుతూ..
కుటుంబానికి పవిత్రతను ఆపాదిస్తూ..
అమ్మనాన్నలకు గర్వకారణంగా నిలుస్తూ..
పోరుగింటి వారికి ఈర్ష్యాజనకంగా..
తమకు అపురూప గర్వకారణంగా..
నిలుస్తాయి తోబుట్టువుల బంధాలు
పవిత్ర ప్రేమలకు అవే నిలువెత్తు సాక్షాలు !

మధుపాళీ

# మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ జీవో 65 ప్రకారం జీతాలు చెల్లించాలి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు**




**పటాన్ చెరు** :మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ జీవో 65 ప్రకారం 16600 జీతాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం ఇంద్రేశం మున్సిపల్ కమిషనర్ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఇంద్రేశం మున్సిపల్ ఏర్పడి దాదాపు పది నెలలు కావస్తున్న మున్సిపల్ జీవో ప్రకారము కార్మికులకు జీతాలు చెల్లించడం లేదన్నారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ కాలంలో తీసుకుంటున్న వేతనాలతోనే మున్సిపల్ అధికారులు సరిపెడుతున్నారని ఆరోపించారు. వచ్చే 9,500తోనే మున్సిపల్ కార్మికులు కుటుంబాలను పోషించుకుంటున్నారని, ఈ వేతనాలు కూడా ప్రతి నెల 10వ తేదీలోపు చెల్లించకుండా మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రతి నెల ఆరవ తేదీ లోపు మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించే విధంగా సంబంధిత కమిషనర్ చర్యలు చేపట్టడంతోపాటు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంద్రేశం మున్సిపల్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం ఊహించడమేమిటని ప్రశ్నించారు. ఐడి కార్డులు, సబ్బులు నూనెలు ఇతర చట్టపరమైన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని, బచ్చుగూడెం వార్డు పరిధిలో గత మూడు నెలల క్రితం అర్జున్, చిన్న కంజర్ల వార్డు పరిధిలో ఖదీర్ ఎలక్ట్రిషన్ కార్మికులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇప్పటివరకు వారికి రావలసిన ఇన్సూరెన్స్ డబ్బులను ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులు చనిపోయిన సందర్భంలో చావు కార్యక్రమాలకు 30 వేల రూపాయలు ఇచ్చే విధంగా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో కార్మికుల పక్షాన ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఇంద్రేశం కమిటీ అధ్యక్షులు పోచయ్య, మల్లేశం, నర్సింలు, శ్రీనివాస్, సుధాకర్, ఆంజనేయులు, వెంకటేష్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.





**ఏలూరు జిల్లా**
:జంగారెడ్డిగూడెం.మండే ఎండలు, వడగాడ్పుల నేపథ్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయటం ఒక మంచి పరిణామం అని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో గురువారం పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రారంభించారు. ప్రయాణికులు, పాదచారులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం పట్టణ మండల కూటమి నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# సంపన్నకారి తో వ్యాపారవేత్తలు కండి ఎమ్మెల్యే రోషన్ కుమార్.



**ఏలూరు జిల్లా**
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు సేర్ఫ్ సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభించిన సంపన్నకారీ పథకం ఆర్థిక అభివృద్ధికి చేయూత అందించగలదని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం చింతలపూడి తాలూకా ప్రత్యేక అధికారి సుబ్బారావు మరియు వెలుగు సిబ్బందితో ఆయన సమావేశం అయ్యారు. సంపన్నకారి పథకం ద్వారా ఎంపిక కాబడిన మహిళలకు 12 నుండి 15 లక్షల వరకు గ్రాంట్ రూపంలో లేదా నాలుగు లక్షల వరకు స్వల్ప వడ్డీ పై రుణ సహాయం పొందవచ్చునని ఈ పథకాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థిక సాలంబన పొందాలని రసం కుమార్ పిలుపునిచ్చారు.మేరకు నియోజవర్గం లోని నాలుగు మండలాల నుండి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు.

# టిడిపి పార్టీ నాయకులు బో ల్లిన.పుల్లారావు సతీమణి అనారోగ్యని కి గురైన సంగతి తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించచన ఎమ్మెల్యే రోషన్ కుమార్.

**ఏలూరు జిల్లా**
లింగపాలెం మండలం ములగలంపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పుల్లారావు సతీమణి ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో సమాచారం తెలుసుకున్న శాసనసభ్యులు రోషన్ కుమార్ బుధవారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. పుల్లారావు సతీమణి ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని రావడంతో వారి గృహానికి వెళ్లి ఆమె ఆరోగ్యం గురించి తెల్సుకున్నారు,ఆమె త్వరగా కోలుకొని సాధారణ స్థితికి రావాలని ఆకాంక్షించారు.



# భారత్‌లో హోమియోపతి వైద్యానికి ఆదరణ

**(10 ఏప్రిల్ "ప్రపంచ హోమియోపతి దినోత్సవం" సందర్భంగా)**

ప్రజారోగ్య పరిరక్షణలో హోమియోపతి వైద్య విధానాలను వ్యాప్తి చేయడానికి, హోమియో వైద్య అభివృద్ధికి, సవాళ్లను అధిగమించడానికి, సాధారణం ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 10 ఏప్రిల్‌న "ప్రపంచ హోమియోపతి దినోత్సవం" నిర్వహించకపోవడం ఆనవాయితీగా మారింది. హోమియో వైద్య వ్యవస్థాపకుడు, పితామహుడు అయిన డా క్రిస్టియన్ శామ్యూల్ హానిమాన్ జన్మదినం 10 ఏప్రిల్ 1755 సందర్భంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం నిర్వహించడం కొనసాగుతున్నది. ప్రకృతి ప్రసాదించే మొక్కలు, ఖనిజాలు, జంతువుల నుంచి సేకరించిన ఔషధాలతో వ్యాధులకు హోమియో చికిత్సలు చేస్తారు. హోమియోపతి వైద్య విధానానికి ప్రధాన సూత్రంగా "లైక్ లౌస్ లైక్" అనే భావాన్ని తీసుకుంటారు. హోమియోపతి అనగా హోమియో (ఒకే రకమైన), పతోస్ (వ్యాధి) అనే గ్రీక్ భాష అర్థాలు ఉన్నాయి.

భారతంలో హోమియోపతికి ప్రజాదరణ:
హోమియోపతి వైద్య విధానం భారతంలో 1973లో ప్రభుత్వ గుర్తింపుతో బహుళ ప్రచారం పొందడం, 2014 తర్వాత అల్లోపతి వైద్యంతో పాటు "ఆయుష్ (ఆయుర్వేద, యోగా, యునానీ, సిద్ధ యోగా, నాచురోపతి, హోమియోపతి)" అంత్రికడత్వ శాఖను ప్రారంభించి హోమియో వైద్య విధానానికి పట్టం కట్టడం జరిగింది. శరీర వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తూ వ్యాధి మూలాలను కనుగొని ఔషధ చికిత్సను చేయడం, ఎలాంటి ఔషధ దుష్ప్రభావాలు లేకుండా ఉండడం హోమియో ప్రత్యేకతగా తీసుకోవాలి. మన దేశంలో అనేక అనేక హోమియో వైద్య కళాశాలలు, హోమియో ఆసుపత్రులు ప్రారంభించడం జరుగుతున్నది. హోమియోపతి వైద్యం ద్వారా చర్మ, జీర్ణకోశ, ఎలర్జీ, మైగ్రెయిన్, మానసిక ఒత్తిడి, కీళ్ల నొప్పులు, నీరసం, రుతుస్రావం ముందు అనారోగ్యం, దీర్ఘకాలిక అలసట, అస్తమా, వినికిడి రోగాలు, బీపీ, జలుబు లాంటి వ్యాధులకు సమర్థవంతంగా చికిత్సలు చేస్తారు. దేశవ్యాప్తంగా 100 మిలియన్ల ప్రజలు హోమియో చికిత్సలు పొందుతుండగా, 2 లక్షల హోమియో డాక్టర్లు సేవలు అందిస్తూ, ప్రతి ఏట 12,000 మంది వైద్యులు హోమియో రంగంలోకి అడుగిడుతున్నారు.

ప్రపంచ హోమియో దినం రోజుల హోమియో వైద్య శిబిరాలు, సెమినార్లు, సింపోజియాలు, కార్యశాలలు, హోమియో వైద్యులను సన్మానంచడం లాంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ప్రపంచ హోమియోపతి దినోత్సవం-2026 ఇతివృత్తంగా "హోమియోపతితో సామరస్యం - హద్దులు దాటి వైద్యం చేయడం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. సహజమైన, సరళమైన, సురక్షితమైన, ప్రభావితమైన హోమియోపతితో ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా రోగం మూలలను కనుగొని స్వస్థత చేకూర్చుతున్న ప్రపంచ హోమియోపతి వైద్యులకు, హోమియో వైద్యం పొందుతున్న రోగులకు ప్రపంచ హోమియోపతి దినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# తోబుట్టువులు - దేవుడిచ్చిన ఆత్మీయ రక్త సంబంధీకులు

**(10 ఏప్రిల్ "అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం" సందర్భంగా)**

డిజిటల్ యుగంలో మానవ సంబంధాలు పునర్నిర్వహించబడుతున్నాయి. న్యూక్లియర్ ఫ్యామిలీ కల్చర్ పెరుగుతున్నది. నాడు "ఇద్దరు లేదా ముగ్గురు బిడ్డలను కనండి" అన్న కుటుంబ నియంత్రణ నినాదం నేడు "ఒక్కరు లేదా అసలే వద్దు" అనే దుస్థితికి చేరడం చూస్తున్నాం. వివాహ బంధం, మంగళ సూత్రం భారమని తలిచి డేటింగ్, సహజీవన సంసారులు, సిచువేషన్‌షిప్ సంబంధాలు పెరిగాయి. సింగిల్ పేరెంట్ సంస్కృతి ఫ్యాషన్ అయిపోతున్నది. ఒక్క సంతానమే తల్లితండ్రులకు భారం అయిపోతున్నది. కుటుంబం అంటే అమ్మ నాన్నతో పాటు ఒక అబ్బాయి లేదా అమ్మాయి మాత్రమే అయిపోతున్నారు. ఈ ఏఐ యుగపు కుటుంబాల్లో ఇద్దరు లేదా అంత కన్న ఎక్కువ సంతానం ఉండడం అరుదైపోతున్నది. నేడు తోబుట్టువులు ఉన్న కుటుంబాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. తోబుట్టువులు ఉన్న కుటుంబాలు పిల్లల ఆటపాటలతో ఉల్లాసంగా ఉండడం, తోబుట్టువుల మధ్య రక్త సంబంధం పెనవేసుకుపోవడం, ఒకరినొకరు ప్రాణాలకు మిన్నగా త్యాగగుణంతో జీవించడం చూస్తున్నాం. అదే విధంగా ఒక వయస్సు దాటిన పిదప తోబుట్టువుల మధ్య రక్త సంబంధాలు రక్తపాతం వరకు కూడా వెళ్లడం చూస్తున్నాం.

అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవ ప్రాధాన్యం:
తోబుట్టువుల మధ్య పవిత్ర రక్త సంబంధం ఉండడం, ఒరకినొకరు ప్రేమగా చూసుకోవడం, సోదరికి సోదరుడు జీవిత కాల రక్షకుడిగా ఉండడం లాంటి విషయాలను అవగాహన పర్చడానికి ప్రతి ఏట 10 ఏప్రిల్‌లన "అంతర్జాతీయ లేదా ప్రపంచ లేదా జాతీయ తోబుట్టువుల దినం (నేషనల్ లేదా వరల్డ్ సిబ్లింగ్స్ డే)"ను పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రతి ఒక్కరి జీవితంలో అమ్మ నాన్న తర్వాత అతి ప్రేమ కలిగిన ఆత్మీయ బంధువులుగా తోబుట్టువులు నిలుస్తున్నారు. హిందూ సమాజం సోదరసోదరీమణుల మధ్య రక్త సంబంధ విలువను తెలుపులకు "రక్షాబంధన్" లేదా "రాఖీ పండుగ"ను తోబుట్టువుల దినం మరో రూపంలో పవిత్రంగా నిర్వహించుకుంటున్నాం. చిన్నతనంలో సోదరి సున్నితమైన ప్రేమను రుచి చూడని సోదరుడు, నేనున్నాననే అనంత ధైర్య రక్షణ గొడుగు పట్టే సోదరుడి తెగువ చూడని సోదరి ఉండదు.

అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవ చరిత్ర:
1995లో తన సోదరుడు, సోదరిని చిన్న వయస్సులోనే కోల్పోయిన అమెరికన్ "క్లాడియా ఇవర్ట్" తన సోదరి లిసెట్టె పుట్టిన రోజున 10 ఏప్రిల్‌న "తోబుట్టువుల దినం ఫౌండేషన్" ఏర్పరిచి తోబుట్టువుల దినం జరుపుకోవడం ప్రారంభించాడు. అనంతరం అమెరికాలో ఒబామా చొరవతో "జాతీయ తోబుట్టువుల దినం", తర్వాత 1998 నుంచి ఐరాస నేతృత్వంలో "అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం" పాటించుట కొనసాగుతున్నది.వయస్సు పెరగడంతో పాటు ప్రాధాన్యాలు, చదువుల మార్గాలు, వివాహాలు జరగడం, ఉద్యోగ ఉపాధుల పేరుతో విడివిడిగా వేరు వేరు ప్రాంతాల్లో జీవించడం కొనసాగుతూనే అనువంశిక ఆస్తి తగాదాలతో గొడవలు పడడం లాంటి అవాంఛనీయ విభేదాలు కూడా పొడచూపడం తరుచుగా గమనిస్తున్నాం.

తోబుట్టువుల అపురూప రక్త సంబంధం:
శరీరంలో కాళ్లు సోదరులను, చేతులు సోదరీమణులను పోలి ఉంటాయి. అమితమైన ప్రేమలు కలిగిన తోబుట్టువులు ఉన్న ఇల్లు బలమైన మానవ రక్త సంబంధాలు కొలువైన కోవెలగా నిలుస్తున్నది. మన మనస్తత్వం అణువణువున తెలిసిన వ్యక్తులుగా తోబుట్టువులు నిలుస్తారు. భార్యాభర్తల బంధాలను పోలిన బంధాలుగా తోబుట్టువుల సంబంధాలు నిలుస్తున్నాయి. మనం ఏ వయస్సులో ఉన్నా చిన్నతనపు రోజులను గుర్తు చేసే వారు తోబుట్టువులు మాత్రమే. సోదరి లేని సోదరుడి జీవితం ప్రేమలు కొరవడిన యాంత్రిక జీవితంగా నిలుస్తుంది. సోదరికి జీవితకాల హీరో సోదరుడు మాత్రమే. జీవితాంతం మన గురించి మంచిని ఆలోచించే వ్యక్తులుగా తోబుట్టువులు మాత్రమే నిలుస్తారు. సోదరుడికి చిన్న నొప్పి తగిలినా సోదరి కళ్లు కుళాయి వలె కన్నీళ్ల వరదలు పారిస్తుంది. తోబుట్టువులు అత్యుత్తమ స్నేహితులుగా లేదా శత్రువులుగా ఉండడం చూస్తున్నాం.

అంతర్జాతీయ తోబుట్టువుల దినం వేడుకలు:
అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల్లో ప్రతి కుటుంబంలో సోదరసోదరీమణులు కలిసి సంతోషంగా గడపడం, వారి మధ్య పవిత్ర బంధాన్ని వ్యక్తం చేసుకోవడం, స్వల్ప విబేధాలను పరిష్కరించుకోవడం, రక్త సంబంధాల విలువను అవగాహన పర్చడం, తోబుట్టువులు అందరు కలిసి తమ వయస్సును మరిచి బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో సరదాగా గడపడం, కుటుంబ సభ్యులు పిక్నిక్ రూపంలో బయటకు వెళ్లి గడపడం, ఆటపట్టించిన సందర్భాలను నెమరు వేసుకోవడం, తమ పవిత్ర బంధాన్ని జీవితాంతం కొనసాగించడానికి ప్రతిన బూనడం, తోబుట్టువులు కలిసి తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ సన్మానించుకోవడం, తోబుట్టువులు తమ విభేదాలను మరిచి తిరిగి ఏకం అయ్యే రోజుగా మార్చుకోవడం లాంటి పవిత్ర కార్యక్రమాలు నిర్వహించవచ్చు.

జన్యువులను పంచుకొని పుట్టిన తోబుట్టువులు జీవితకాల ప్రేమలను పంచుకోవడానికి ప్రయత్నాలు చేయాలి. పొడ చూపిన స్వల్ప విభేదాలను పరిష్కరించుకుంటూ రక్త సంబంధ బలాన్ని ప్రదర్శించాలి. తోబుట్టువుల దినం ఆనందాల విందులు పంచి పెట్టే వేడుకలుగా మారాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# 40-రోజుల యుద్ధ విధ్వంసం - యుద్ధ చరిత్రను తిరగరాస్తున్న ఇరాన్

28 ఫిబ్రవరి 2026 రోజున ఇరాన్ సుప్రీమ్ లీడర్ అయోతుల్లా అలీ ఖమేనీ హత్యతో ప్రారంభమైన అమెరికా/ఇజ్రాయిల్ - ఇరాన్ యుద్ధం చూస్తుండగానే 40 రోజులకు చేరింది. అమెరికా-ఇజ్రాయిల్ దళాల "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" మిలిటరీ దాడులకు ఇరాన్ తగు సమాధానాలు ఇస్తున్నది. చావనైనా చేస్తాం కాని ఓటమి అంగీకరించమంటూ ఇరాన్ ప్రకటనను కుమ్మరిస్తున్నది. యుద్ధ చరిత్రను ఇరాన్ తిరగరాస్తున్నది. తమ దేశ రక్షణకు ఐక్యతే అసలైన ఆయుధం, హార్మోజ్ జలసంధి వజ్రాయుధం అని రుజువు చేస్తున్నది.

ముందు నుయ్యి వెనక గొయ్యి చందంగా ట్రంప్ :
యుద్ధ ముగింపు దిశగా అమెరికా ప్రయత్నాలు జరుగుతున్నా ఇజ్రాయిల్ దాడులు మాత్రం ఆగడం లేదు. ఇరాన్ ప్రతిఘటన ప్రపంచాన్ని నివ్వెరపరుస్తోంది. అమెరికన్ ట్రంప్‌కు చల్లచెమటలు పడుతున్నాయి. పిల్లిని ఎలుక తరుముతుంది. పామును కప్ప కరుస్తానంటోంది. మానసిక రోగి టెంపరి ట్రంప్ క్షణక్షణ ప్రకటన ప్రపంచ మానవాళిని తికమక పెడుతున్నాయి. ట్రంప్ అత్యాధునిక ఆయుధాలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల యుద్ధనీతి ముందు వెలవెలబోతున్నాయి. వేల కొద్ది జనులు ప్రాణాలు కోల్పోయారు. పౌర సమాజం నేల మట్టం అవుతున్నది. పాకిస్థాన్ - చైనా మధ్యవర్తిత్వాలతో జరుగుతున్న 15 - రోజుల కాల్పుల విరమణ ప్రకటనలు పూర్తిగా కార్యరూపం దాల్చడం లేదు. హార్మోజ్ జల సంధి గేట్లు తెరవలేదు. ట్రంప్ మానసిక వైకల్యంతో చేస్తున్న అర్థంపర్థం లేని మాటల తూటాలు తుస్సుమంటున్నాయి. అమెరికాలో 60 శాతానికి పైగా ప్రజలు ట్రంప్ చర్యలను వ్యతిరేకిస్తున్నారు. ముందు నుయ్యి వెనక గొయ్యి చందంగా మారింది డొనాల్డ్ ట్రంప్ సైనిక ప్రభుత్వం. 10 - సూత్రాల ఆధారంగా తాత్కాలిక యుద్ధ ముగింపు ప్రకటనలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి.

'సూపర్ వార్ క్రిమినల్'గా ట్రంప్ :
"సూపర్ వార్ క్రిమినల్"గా డొనాల్డ్ ట్రంప్ రుజువు చేసుకుంటున్నాడు. అమెరికా ఆధిపత్యానికి, అహంకారానికి అడ్డుకట్ట పడుతున్నది. పిల్లిని గదిలో బంధించి కొడితే ఏం అవుతుందో నేడు ప్రపంచానికి తెలుస్తున్నది. ఎదురు తిరిగిన పిల్లి తెగువ ఖరీదు అర్థం అవుతున్నది. అగ్రరాజ్యం కాళ్ల బేరానికి రాక తప్పడం లేదు. ఇరాన్ పోరాట పటిమ రాబోయే యుద్ధాలకు గీటురాయిగా నిలుస్తున్నది. అమెరికా-ఇజ్రాయిల్ భారీ వైమానిక దాడులకు ధీటైన సమాధానంగా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు బుద్ధి చెబుతున్నాయి. హార్మోజ్ జలసంధిని మూసివేసి అమెరికాకు ఊపిరాడకుండా చేయడంలో ఇరాన్ సఫలీకృతం అవుతున్నది. ఇప్పటి వరకు అమెరికా-ఇజ్రాయిల్ 3,000లకు పైగా దాడులు, ఇరాన్ 1,500లకు పైగా దాడులు చేశాయి. ఈ యుద్ధ మైదానంలో ఇప్పటి వరకు 15 దేశాలకు చెందిన 3,800 మరణాలు మానవాళికి కంట్ నీరు తెస్తున్నాయి. ఎనర్జీ మౌళిక వనరులు, చమురు రవాణా, చమురు రిఫైనరీలు విధ్వంసానికి బూడిదగా మారిపోయాయి. హార్మోజ్ జల సంధి కేంద్రంగా యుద్ధం కొనసాగుతున్నది. చెంప దెబ్బ కొట్టి నొప్పిగా ఉందా అంటూ ట్రంప్ జాలి పలుకులు పలుకుతున్నాడు. అంతర్జాతీయ యుద్ధ నీతి గీతాలు దాటుతున్నాడు. సందులో సడేమియా అంటూ ఇజ్రాయిల్ బాంబుల మోతలు మోగిస్తున్నది. గల్ఫ్ దేశాలు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని కాలం గడుపుతున్నారు. హార్మోజ జల సంధిని మూసి వేసిన ఇరాన్ యుద్ధనీతి ప్రపంచంలో అస్థిరతను తట్టి లేపుతున్నది. ప్రపంచ దేశాలు చమురు కొరతతో హాహాకారాలు చేస్తున్నారు. ఇరాన్ తెగువ, యుద్ధ తెలివి ముందు అమెరికా/ఇజ్రాయిల్ సైనిక దాడులు వెసవెలబోతున్నాయి. యూఎస్ అత్యాధునిక ఆయుధాలు, బాంబులు, యుద్ధ విమానాలు కుప్పకూలిపోతున్నాయి.

3వ ప్రపంచ యుద్ధమే జరిగితే...!
40 రోజుల యుద్ధంతో పశ్చిమాసియాలే యుద్ధ మేఘాలు, హార్మోజ్ జలసంధి మూసివేతతో ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరా గొలుసులు తెగిపోయాయి. తీవ్రమైన ఆర్థిక అనిశ్చితికి దారి తీస్తున్నది. ప్రముఖ జ్యోతిష్యులు నోస్ట్రడామస్ భవిష్యవాణిలో చెప్పినట్లు 3వ ప్రపంచ యుద్ధమే జరిగితే విశ్వ మానవాళి సర్వనాశనం కావడం ఖాయంగా తోస్తున్నది. స్టాక్ మార్కెట్లు వణికిపోతున్నాయి. వంటింటి మంటలు ఆరిపోతున్నాయి. ప్రపంచ దేశాల్లో ధరల సెగ పెరుగుతోంది. జీడిపీకి చమురు సెగ తగులుతుంది. యుద్ధ మంటలు వంటింటికి చేరాయి. గత నాలుగు ఏండ్లుగా రష్యా-ఉక్రెయిన్, దాదాపు రెండున్నరేళ్లుగా ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధాలు కొనసాగుతూనే ఉన్నాయి. తన నిబంధనలతో ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని తీసుకువచ్చి తన ఉనికిని, శక్తిని చాటుకుంటున్నది. ఏ దేశానికైనా ఆయుధ సంపత్తి కన్న పౌరుల ఐక్యత, దేశభక్తి అత్యంత ముఖ్యమని రుజువు చేస్తున్నది.

ఇప్పటికైనా అమెరికన్ ట్రంప్, ఇజ్రాయిలీ నెతన్యాహు ద్వయం యుద్ధ ముగింపుకు ముందుకు రావాలి. ఇరాన్ సహితం ఒక అడుగు వెనక్కి వేసి కాల్పుల విరమణ, యుద్ధ ముగింపుకు అంగీకరించాలి.ఇరువర్గాలు ఆమోదయోగ్య పరిష్కారానికి అంగీకరించాలి. అమెరికా పొగరుబోతు తను వీడాలి. చీమలు కూడా పామును బాధించగలవని తెలుసుకోవాలి. ఇజ్రాయిల్ తలపొగరు తగ్గాలి. ప్రపంచ శాంతికి ఇరుపక్షాలు ఆజ్యం పోయాలి. అంతర్జాతీయ స్థాయిలో మానవీయత బతికే ఉందని రుజువు చేయాలి. ప్రపంచంలో యుద్ధమే లేని ప్రశాంత రోజులు రావాలి. నేడు ప్రధానంగా జరుగుతున్న మూడు యుద్ధాలకు ముగింపు పలకాలని ప్రతి విశ్వ పౌరుడు కోరుకుంటున్నాడు. ట్రంప్, నెతన్యాహులకు సద్బుద్ధి కలగాలని మన ఇష్టదైవాలను వేసుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# శ్రీరాంపురంలో 'స్వచ్ఛ రథం' ప్రారంభం -- చెత్త నిర్వహణలో వినూత్న ప్రయత్నం


**తడి, పొడి చెత్త వేరు చేసి సేకరణ -- ప్లాస్టిక్, పేపర్‌కు ధరలు నిర్ణయం**





**కాకినాడ జిల్లా** శ్రీరాంపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వచ్ఛ రథం" కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించారు. గ్రామంలో చెత్తను తగ్గించి, పరిశుభ్రతను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారు.ఈ సందర్భంగా సోమేశ్వర రావు మాట్లాడుతూ ఈ స్వచ్ఛ రథం ద్వారా గ్రామస్తులు తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాల్సి ఉంటుంది. ముఖ్యంగా పేపర్లు, ప్లాస్టిక్ బాటిళ్లు వంటి వ్యర్థాలకు ఖరీదు నిర్ణయించి, వాటిని కొనుగోలు చేసే విధానం అమలు చేస్తున్నారు. అదేవిధంగా షాంపూ ప్యాకెట్లు, సబ్బు కవర్లు, టీ పొడి ప్యాకెట్లు వంటి ప్లాస్టిక్ వ్యర్థాలను కేజీల లెక్కన సేకరిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో చెత్త తగ్గడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి సోమేశ్వరరావు కోరారు.గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, తమ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ బెట్టింగ్, జూదంపై కేంద్రం ఉక్కుపాదం- 300కి పైగా వెబ్‌సైట్లు, యాప్‌లు బ్లాక్




అక్రమ జూదం, బెట్టింగ్‌కార్యకలాపాలపై కఠిన చర్యలు చేపట్టిన ప్రభుత్వం శుక్రవారం 300కి పైగా వెబ్‌సైట్లు, యాప్‌లను నిలిపివేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్, స్లాట్లు, రౌలెట్, లైవ్ డీలర్ టేబుల్స్ వంటి క్యాసినో గేమ్స్, పీర్-టు-పీర్ బెట్టింగ్ ఎక్స్ఛేంజ్ వేదికలు, సట్టా-మట్కా నెట్‌వర్క్‌లు, రియల్-మనీ కార్డ్ గేమ్స్‌తో అనుసంధానించి ఉన్నాయి.
ప్రభుత్వం ఇప్పటి వరకు మొత్తం 8,400 చట్టవిరుద్ధమైన వెబ్‌సైట్‌లు, యాప్‌లను నిరోధించింది. వీటిలో అత్యధికంగా సుమారు 4,900 వెబ్?సైట్?లు, యాప్?లను ఆన్‌లైన్ గేమింగ్ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నిషేధించారు.ఈ చట్టాన్ని గతేడాది పార్లమెంట్ ఆమోదించగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో ఇది చట్టంగా మారింది. ఈ చట్టానికి 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025' అని పేరు పెట్టారు. ఆన్‌లైన్ రియల్-మనీ గేమ్‌లపై పూర్తి నిషేధాన్ని విధిస్తూనే, ఇ-స్పోర్ట్స్ అండ్ సోషల్ గేమ్‌లలో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే ఈ కొత్త చట్టం ముఖ్య ఉద్దేశం.అదృష్టం, నైపుణ్యం లేదా రెండింటి కలయికతో కూడిన ఆన్‌లైన్ మనీ గేమ్?లకు అనుమతి లేదని ఈ చట్టం స్పష్టంగా పేర్కొంటుంది. అటువంటి ఆటలకు ప్రకటనలు చేయడం, ప్రోత్సహించడం లేదా మరే రూపంలోనైనా సౌకర్యాలను కల్పించడంపై కూడా నిషేధం విధించారు.బ్యాంకులు, చెల్లింపు వ్యవస్థలు ఈ కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలను ప్రాసెస్ చేయకుండా నిరోధించారు. ×ు యాక్ట్, 2000 ప్రకారం, చట్టవిరుద్ధమైన ప్లాట్‌ఫారమ్‌లను నిరోధించే అధికారం అధికారులకు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉల్లంఘనలకు పాల్పడినవారిపై కఠినమైన జరిమానాలు కూడా నిర్దేశించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:మొదటిసారి పట్టుబడినప్పుడు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రూపాయల జరిమానా లేదా ఈబు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రూపాయల జరిమానా లేదా ఈబలను నిరోధించే అధికారం అధికారులకు ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉల్లంఘనలకు పాల్పడినవారిపై కఠినమైన జరిమానాలు కూడా నిర్దేశించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:మొదటిసారి పట్టుబడినప్పుడు, సంబంధిత వ్యక్తికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, ఒక కోటి రెండూ విధించవచ్చు.రెండోసారి నేరం చేసినట్లయితే, కనీసం మూడేళ్ల జైలు శిక్ష (దీనిని ఐదేళ్ల వరకు పొడిగించవచ్చు), కనీసం ఒక కోటి రూపాయల జరిమానా (దీనిని రెండు కోట్ల రూపాయల వరకు పెంచవచ్చు) శిక్షగా విధించవచ్చు.
ఇటువంటి ఆటలను ప్రచారం చేస్తే, గరిష్ఠంగా రెండేళ్ల జైలు శిక్ష లేదా 50 లక్షల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు.
మరోసారి నేరం రుజువైతే లేదా నేరస్తుడిగా తేలితే శిక్ష, జరిమానా రెండింటినీ మరింత పెంచవచ్చు.ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ఉక్కుపాదం మోపింది. చట్టవిరుద్ధంగా కార్యకలాపాలు సాగిస్తున్న సుమారు 300 ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వెబ్‌సైట్లు, మొబైల్ అప్లికేషన్లను నిషేధిస్తూ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. దేశంలో యువత భవిష్యత్తును, ప్రజల ఆర్థిక భద్రతను దెబ్బతీస్తున్న ఇటువంటి ప్లాట్‌ఫారమ్‌లపై కఠిన చర్యలు తీసుకోవడంలో భాగంగా ప్రభుత్వం తాజా క్రాక్‌డౌన్ చేపట్టింది. రిపబ్లిక్ వరల్డ్ కథనం ప్రకారం.. నిషేధానికి గురైన వాటిలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ సైట్లు, స్లాట్లు, రౌలెట్, లైవ్ డీలర్ టేబుల్స్‌ను అందించే క్యాసినో యాప్‌లు, పీర్-టు-పీర్ బెట్టింగ్ ఎక్స్ఛేంజీలు, సట్టా, మట్కా నెట్‌వర్క్‌లతో పాటు డబ్బుతో ఆడే పేకాట, ఇతర కాసినో గేమ్స్ ఉన్నాయి

# చార్మినార్ వద్ద రోహింగ్యాలు తమ జెండా ఎగరవేశారా..?







రోహింగ్యాల గురించి సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. రోహింగ్యాలను హైదరాబాద్ చార్మినార్‌ను ముడిపెట్టి ఈ వీడియో వైరల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైరల్ వీడియోలోని నిజమెంత అనే సంగతిని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా పరిశీలించాం. ఫ్యాక్ట్ చెకింగ్‌లో వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా తేలింది.రోహింగ్యాల గురించి సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అవుతోంది. రోహింగ్యాలను హైదరాబాద్ చార్మినార్‌ను ముడిపెట్టి ఈ వీడియో వైరల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైరల్ వీడియోలోని నిజమెంత అనే సంగతిని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా పరిశీలించాం. ఫ్యాక్ట్ చెకింగ్‌లో వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా తేలింది.రోహింగ్యాల అంశం మన దేశంలో ఎప్పుడూ వార్తల్లో నానుతూనే ఉంటుంది. ఇప్పుడు కూడా మరోసారి తెరపైకి వచ్చింది. రోహింగ్యా ముస్లింలు మయన్మార్‌లో శతాబ్దాలుగా నివసిస్తున్నారు. అయితే మయన్మార్‌లో వారికి సరైన గుర్తింపు లేదు. శతాబ్దాలుగా వివక్షను ఎదుర్కొంటూనే వస్తున్నారు. 1982 నుంచి వారికి మయన్మార్ పౌరసత్వం లభించలేదు. దీంతో మయన్మార్‌లో వారికి ప్రాథమిక హక్కులు, రక్షణ లభించలేదు. ఈ నేపథ్యంలో మయన్మార్ వీడి ఇతర దేశాలలో తలదాచుకోడానికి రోహింగ్యాలు ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. మయన్మార్‌లోని రఖైన్‌లో భారీ హింస తర్వాత.. 2027 ఆగస్టు నుంచి రోహింగ్యాల వలస ప్రారంభమైంది. మయన్మార్‌ను వీడి లక్షలాది మంది రోహింగ్యాలు బంగ్లాదేశ్, భారత్ సహా పొరుగు దేశాలలో ఆశ్రయం పొందుతున్నారు. మనదేశంలో సుమారుగా 40,000 మంది రోహింగ్యాలు జమ్మూ, హైదరాబాద్ , ఢిల్లీలలో ఉన్నట్లు లెక్కలు చెప్తున్నాయి. అయితే వారికి ఇక్కడ ఎలాంటి పత్రాలు కూడా లేవు.
క్లెయిమ్ ఏంటీ?అయితే హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద రోహింగ్యాలు బంగ్లాదేశ్ జెండాను ప్రదర్శించారంటూ నెట్టింట వీడియో వైరల్ అవుతోంది. "హైదరాబాద్ లో రోహింగ్యాలు! ఇది మ్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. ఫలక్‌నుమాలోని దర్గా క్వాద్రీ చమన్ నుంచి అలియాబాద్ - శాలిబండ - మొఘల్‌పురా మీదుగా చార్మినార్ సమీపంలోని మక్కా మసీదు వరకు మిలాద్ ఉన్ నబీ ర్యాలీ సాగింది. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు చిన్న చిన్న ఊరేగింపుల ద్వారా ప్రధాన ఊరేగింపులోకి చేరారు.మరోవైపు ఫ్యాక్ట్ చెకింగ్‌లో భాగంగా పాలస్తీనా జెండా కోసం గూగుల్ సెర్చ్ చేసినప్పుడు., వైరల్ వీడియోలో ఉన్న జెండా.. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో వాడిన జెండా ఒకటేనని తెలిసింది. అలాగే వైరల్ వీడియోలోని జెండాను బంగ్లాదేశ్ జెండాతో పోల్చితే, పూర్తిగా భిన్నంగా ఉంది. కావున వైరల్ వీడియె జెండా...! ఎవరేం పీకలేరు!" అంటూ ఓ వ్యక్తి జెండా ఎగరేస్తున్న వీడియో వైరల్ అవుతోంది.దీనికి తోడు మరికొన్ని పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ క్యాప్షన్స్ ద్వారా వైరల్ వీడియోలో ఉన్నది రోహింగ్యా ముస్లింలు అనే వాదనను నెట్టింట ప్రచారం చేస్తున్నారు.అసలు నిజమేంటి?అయితే వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేదిగా ఫ్యాక్ట్ చెకింగ్‌లో తేలింది. వైరల్ వీడియోలోని వ్యక్తి రోహింగ్యా జెండా లేదా బంగ్లాదేశ్ జెండాను ప్రదర్శించలేదు. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో పాలస్తీనా జెండాను ప్రదర్శించాడు.
ఎలా తెలిసిందంటే?వైరల్ వీడియో కీ ఫ్రేములను గూగుల్ రివర్స్ ఇమేజ్ సెర్చ్ చేసినప్పుడు .. ఆ వీడియోను షేర్ చేసిన కొన్ని సోషల్ మీడియా పోస్ట్‌లు కనిపించాయి. 'ష్ట్రవ శ్రీశీర్ నవఝునవ శీట 90o' అనే ్రాతీశీఎవంంఅశీఅ, టైటిల్‌తో వీడియో పబ్లిష్ చేశారు.అలాగే 2025, ఫిబ్రవరి 15న ఫేస్‌బుక్ పోస్ట్‌లో అదే వీడియోను షేర్ చేశారు. " మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో, పాలస్తీనియన్ జెండాలు కనిపించాయి. భారతదేశ జెండాలు కనిపించలేదు. ఈ అసమానత కొన్ని విలువల గురించిన ప్రశ్నలను లేవనెత్తుతోంది అంటూ క్యాప్షన్ రాసుకొచ్చారు.హాన్స్ ఇండియాలో ప్రచురించిన కథనం ప్రకారం, మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు 2024 సెప్టెంబర్‌లో నిర్వహించారు. మర్కజీ మిలాద్ జూలూస్ కమిటీ ఓల్డ్ సిటీలో ఈ ర్యాలీ నిర్వహించింది.ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. నుమాలోని దర్గా క్వాద్రీ చమన్ నుంచి అలియాబాద్ - శాలిబండ - మొఘల్‌పురా మీదుగా చార్మినార్ సమీపంలోని మక్కా మసీదు వరకు మిలాద్ ఉన్ నబీ ర్యాలీ సాగింది. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు చిన్న చిన్న ఊరేగింపుల ద్వారా ప్రధాన ఊరేగింపులోకి చేరారు.ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వేల మంది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు.
మరోవైపు ఫ్యాక్ట్ చెకింగ్‌లో భాగంగా పాలస్తీనా జెండా కోసం గూగుల్ సెర్చ్ చేసినప్పుడు., వైరల్ వీడియోలో ఉన్న జెండా.. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో వాడిన జెండా ఒకటేనని తెలిసింది. అలాగే వైరల్ వీడియోలోని జెండాను బంగ్లాదేశ్ జెండాతో పోల్చితే, పూర్తిగా భిన్నంగా ఉంది. కావున వైరల్ వీడియోలో రోహింగ్యాలు బంగ్లాదేశ్ జెండాను ఎగురవేశారనే వాదన తప్పుదోవ పట్టించేది. ఆ వ్యక్తి ఊపిన జెండా పాలస్తీనా జెండా అని రోహింగ్యాలకు చెందినది కాదని తేలింది.
దీని ప్రకారం హైదరాబాద్‌లోని చార్మినార్ దగ్గర రోహింగ్యా వర్గానికి చెందిన వ్యక్తులు బంగ్లాదేశ్ జెండాను ఊపారన్న వైరల్ వీడియో తప్పుదోవ పట్టించేది. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపులో పాల్గొన్న వ్యక్తి పాలస్తీనా జెండాను ప్రదర్శిస్తే.. దానిని రోహింగ్యాల జెండా అంటూ తప్పుదోవ పట్టిస్తున్నారని ఫ్యాక్ట్ చెకింగ్ ద్వారా ధ్రువీకరిస్తున్నాం.

# ఫటాఫట్ బ్రేక్‌ఫాస్ట్



ఉరుకులు పరుగుల జీవితంలో చాలామంది చేసే అతిపెద్ద పొరపాటు బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయడం. రాత్రంతా ఖాళీ కడుపుతో ఉన్న మన శరీరానికి ఉదయం పూట సరైన పోషకాలు అందడం ఎంతో అవసరం. ముఖ్యంగా ప్రొటీన్ అధికంగా ఉండే అల్పాహారం తీసుకోవడం వల్ల కండరాల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, రోజంతా ఉత్సాహంగా పని చేయడానికి కావాల్సిన శక్తి లభిస్తుంది. కానీ, బ్రేక్‌ఫాస్ట్ తయారీకి టైమ్ వేస్ట్ అని చాలామంది బ్రంచ్‌కు మొగ్గు చూపుతున్నారు. కానీ, పదకొండు కొట్టే దాకా కడుపు మాడ్చుకోవం సరికాదని ఆహార నిపుణులు అంటున్నారు. అల్పాహారం తయారీకి సమయం వృథా అనే కదా మీ బాధ! ఈ వెరైటీలు ఫటాఫట్ చేసుకోవచ్చు. ప్రొటీన్ కంటెంట్ ఎక్కువగా ఉండే ఈ పదార్థాలను బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకుంటే.. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం.పనీర్ బుర్జీ: పనీర్ ప్రొటీన్‌కు నిలయం. ఇది చాలా త్వరగా జీర్ణం కావడమే కాకుండా రుచిగా కూడా ఉంటుంది. ఒక కప్పు తురిమిన పనీర్, ఒక చిన్న టమాటా, పచ్చిమిర్చి, పసుపు, ఉప్పు, కొద్దిగా నూనె లేదా నెయ్యి సిద్ధం చేసుకోవాలి. పాన్‌లో కొద్దిగా నూనె వేసి పోపు దినుసులు వేసి, తర్వాత టమాటాలు వేసి మగ్గనివ్వాలి. అందులో పసుపు, పచ్చిమిర్చి వేసి, తురిమిన పనీర్, ఉప్పు కలపాలి. 3-4 నిమిషాల పాటు వేయిస్తే పనీర్ బుర్జీ సిద్ధమవుతుంది.గ్రీక్ యోగర్ట్-నట్స్ బౌల్: వంట చేసే సమయం కూడా లేని వారికి ఇది బెస్ట్ ఆప్షన్. ఇది కేవలం ఐదు నిమిషాల్లోనే సిద్ధం చేసుకోవచ్చు. 1 కప్పు గ్రీక్ యోగర్ట్ (పెరుగు), బాదం పప్పులు, చియా విత్తనాలు, ఒక అరటిపండు, కొద్దిగా తేనె ఉంటే చాలు ఈ వెరైటీ రెడీ చేసుకోవచ్చు. ఒక గిన్నెలో పెరుగు తీసుకుని, పైన అరటిపండు ముకలు, బాదం, చియా విత్తనాలు వేసి చివర్లో కాస్త తేనే కలుపుకొంటే చాలు. చిటికెలో బ్రేక్‌ఫాస్ట్ సిద్ధంగా ఉంటుంది.శనగపిండి అట్లు: శాకాహారులకు శనగపిండి ఒక అద్భుతమైన ప్రొటీన్ వనరు. ఒక కప్పు శనగ పిండి, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, పసుపు, నీరు పక్కన పెట్టుకోండి. శనగపిండిని గంట జారుడుగా కలుపుకొని అందులో ఉల్లిపాయలు, మిర్చి, పసుపు మిక్స్ చేసకోండి. పెనంపై కొద్దిగా నూనె వేసి అట్లు పోసుకోవాలి. రెండు వైపులా ఎర్రగా కాల్చుకుంటే పోషకాలతో కూడిన బ్రేక్ ఫాస్ట్ రెడీ.మొలకలు-ఉడికించిన గుడ్డు: ఒక కప్పు మొలకెత్తిన గింజలు, రెండు ఉడికించిన గుడ్లు, నిమ్మరసం, మిరియాల పొడి, ఉప్పుతో దీనిని చేసుకోవచ్చు. ఒక గిన్నెలో మొలకలు తీసుకుని, నిమ్మరసం, ఉప్పు, మిరియాల పొడి కలపాలి. పైన ఉడికించిన గుడ్డు ముకలను పెట్టుకుని తింటే చాలాసేపటి వరకు ఆకలి వేయదు.సకినాల పిండి కలపడం ఒక కళ అయితే.. వాటిని చుట్టడం బ్రహ్మవిద్యే! అది అన్ని చేతులకూ చిక్కదు. ఎన్ని మెలికలు తిప్పామన్నది ఇక్కడ ముఖ్యం కాదు. అరచేతిలో పిండిని ఎంత కోమలంగా పట్టుకున్నామన్నది ఇంపార్టెంట్. పిండిముద్దను మూడువేళ్ల మధ్యగా బుజ్జగిస్తున్నట్టు జారవిడుస్తూ, మణికట్టుతో మాయాజాలం చేస్తూ.. వస్త్రంపై సకినం చుట్టాలి. పొందికగా అల్లుతూ, పద్ధతిగా చుట్టాలి. ఇలా చుట్టడంలో పట్టున్న పెద్దమ్మకు సంక్రాంతి సమయంలో తీరిక ఉండదు. వాడకట్టంతా ఆమె జాడ కోసం ఎదురుచూస్తుంటుంది. ఆమె అనుగ్రహం కోసం పడిగాపులు కాస్తుంటారు జనాలు. పెద్దమ్మకు తీరిక ఉన్న రోజునే మూకుడు పెట్టుకుంటామని బతిమాలుకుంటారు. 'మీ ఇంట్లో మూకుడున్న రోజు.. మేమంతా సాయంగా వస్తామ'ని మాటిస్తారు. 'ఇంట్లో పని ముగించుకున్న తర్వాత వస్తాలే!' అని ఆమె అన్నదో లేదో.. దణ్నం పెట్టేసి.. పిండి సిద్ధం చేయడానికి పోలోమని వెళ్లిపోతారు.ఆ పెద్దమ్మ రావడంతోనే.. అంతా అలెర్ట్ అవుతారు. ఆ కళ గల మనిషి... పాత సినిమాల్లో అన్నపూర్ణమ్మ టైపు మెత్తటి మనస్తత్వం ఉన్నదైతే, వీళ్లకు పెద్ద రిలీఫ్. ఎన్నైనా సకినాల పర్వం సజావుగా ముగిస్తే అదే పదివేలు.సకినాలు మూకుడు నుంచి దించగానే.. కాస్త దోరగా, ఇంకాస్త మెత్తగా కటుకులా మారాయేమో అని దడ పుట్టిస్తాయి. కాస్త వేడి చల్లారాక గానీ, అసలు బురబురలు మొదలుకావు. బోల్డ్‌గా చుట్టేస్తే బోలుగా వస్తాయనుకుంటే పొరపాటు. అలాగని పీలగా చుడితే.. అసలుకే ఎసరొస్తుంది. అతి మందం కాకుండా, మరీ మంద్రంగా కాకుండా... ఖరహరప్రియ జన్యమైన మధ్యమావతి రాగంలా కరాగ్రం నుంచి పిండిముద్ద ముద్దుగా దిగాలి. ఆ రాగంలోని ఐదు స్వరాల్లా ఐదు చుట్లు లయ తప్పకుండా శ్రుతిలో తిప్పాలి. అప్పుడు.. అదే రాగంలో అన్నమయ్య కట్టిన అదివో అల్లదివో శ్రీహరివాసం కీర్తనంత గొప్పగా సకినాలు సిద్ధమవుతాయి.

# జెన్ జీల నయా ట్రెండ్ - ట్రావెలింగ్‌లోనూ తమదైన మార్క్?!



ఈ తరం యువత విహారయాత్రల్లోనూ కొత్తదనం వెతుక్కుంటున్నారు. సందర్శక ప్రాంతాలకు వెళ్లామా, చూసొచ్చామా అని కాకుండా, ప్రత్యేకమైన ఇష్టాయిష్టాలు, అభిరుచులను పరిగణనలోకి తీసుకొని విహారయాత్రలకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ట్రావెలింగ్ లోనూ కొత్త ట్రెండ్స్ కొనసాగుతున్నాయి. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!
టెక్ డ్రైవ్ ట్రావెల్ : ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్లాలనుకుంటే ముందుగానే ఇంటర్నెట్, గూగుల్ యాప్?, ఏఐని ఉపయోగించి అక్కడ చూడాల్సిన ప్రాంతాలను వర్చువల్?గా చూసేస్తున్నారు. ఆ మేరకు ట్రావెలింగ్?కు ప్లాన్ చేస్తున్నారు. ఆయా ప్రాంతాలకు వెళ్లినప్పుడు గైడ్? లేదా స్థానికుల నుంచి సాయం తీసుకోకుండా యాప్స్ ద్వారా భాషను అర్థం చేసుకుంటున్నారు.
***ఆఫ్ గ్రిడ్ :*** బాగా ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాలను చూడటానికే చాలామంది ఆసక్తి చూపిస్తుంటారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయితే, జెన్? జీలు మాత్రం అలాంటి ప్రాంతాలకు వెళ్లడానికి ఆసక్తి చూపట్లేదు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందని, ఎవరికీ పెద్దగా తెలియని చోట్లకి వెళ్లాలనుకుంటుఎన్నారు.చిన్న వయసులోనే చర్మం ముడతలు పడుతోందా? – ఈ నేచురల్? టిప్స్? పాటిస్తే
**ప్యాషన్** : హాలిడేస్ వచ్చాయని ఏదో ఒక ప్రాంతానికి వెళ్లొద్దామనే ఆలోచనను పక్కన పెట్టేస్తున్నారు. వారి ఇష్టాయిష్టాలు, అభిరుచికి తగిన ప్రాంతాన్ని వెతికి మరీ వెళ్తున్నారు. కొందరైతే సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకోవడానికి, ప్రశాంతతం కోసం కొన్ని ప్రదేశాలను ఎంపిక చేసుకని మరీ విహారయాత్రలకు వెళ్తున్నారు.
**క్వైట్‌కేషన్** : వృత్తి ఉద్యోగాల్లో పని ఒత్తిడికి గురవుతున్న వారంతా ప్రపంచానికి, డిజిటల్ వినియోగానికి దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో సేదతీరాలని భావిస్తున్నారు. అందుకే, ప్రజలు ఉండని ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు ఎంచుకుంటున్నారు. అన్ని ఒత్తిళ్లను పెట్టి విశ్రాంతి తీసుకుంటున్నారు.
**రోడ్ ట్రిప్స్** : రైలు, విమానాల్లో విహారయాత్రకు వెళ్లడం ఓల్డ్? ఫ్యాషన్ అంటున్నారు జెన్?జీ. ఈ తరం యువత ఎంత దూరమైనా సొంత బైకులు, కార్లులో వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. దారి పొడవునా కొత్త ప్రదేశాలను సందర్శిస్తూ తమను తాము తెలుసుకోవాలని భావిస్తున్నారు.
**సెట్ జెట్టింగ్** : సినిమాల్లో చూపించే కొన్ని లొకేషన్స్ అందరిని అబ్బురపరిచేలా ఉంటాయి. కథలు, నవలల్లోని ప్రాంతాల గురించి వివరిస్తుంటారు. అలాంటి ప్రాంతాలను చూడటానికి ఈ తరం యువతీ యువకులంతా ఆసక్తి చూపిస్తున్నారు. టైం దొరికితే చాలు, ఆయా ప్రాంతాలకు బ్యాగ్ సర్దుకొని బయలుదేరుతున్నారు.
అడ్వెంచర్ ఈ తరం యువత సాహసకృత్యాలు చేసేందుకు బాగా ఇష్టపడుతున్నారు. అందుకే, రోజూ చేసే పనులకు బ్రేక్ ఇచ్చి అడ్వెంచర్ ట్రావెలింగ్ చేస్తున్నారు. ట్రెక్కింగ్, హైకింగ్, మౌంటెన్ క్లైంబింగ్, స్కూబా డైవింగ్, స్కై డైవింగ్.. ఇలా సాధారణ జీవితానికి భిన్నంగా, కొత్త ప్రదేశాలను సందర్శించడం లేదా కొత్త పనులు చేయడం వల్ల కలిగే అనుభూతిని ఆస్వాదిస్తున్నారు.

# ఢిల్లీ క్యాపిటల్స్‌ను ముంచిన ఐపీఎల్ రూల్..



ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. గెలవాల్సిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో కేవలం 1 పరుగు తేడాతో ఢిల్లీ ఓడిపోయింది. అయితే, ఈ ఓటమికి కేవలం ఆటగాళ్ల ప్రదర్శన మాత్రమే కాదు, ఐపీఎల్‌లోని ఒక విచిత్రమైన నియమం కూడా కారణమని ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. మాజీ క్రికెటర్లు సైతం ఈ నిబంధనపై మండిపడుతున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్ 10వ ఓవర్లో ఒక వింత సంఘటన జరిగింది. నితీష్ రాణా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఎల్బీడబ్ల్యూ అప్పీల్ రావడంతో అంపైర్ అవుట్ ఇచ్చాడు. అయితే, ఆ సమయంలో రాణా ఒక పరుగు పూర్తి చేశాడు. కానీ నితీష్ రాణా రివ్యూ తీసుకోగా, బంతి గ్లోవ్స్‌కు తగిలిందని తేలింది. డీఆర్ఎస్‌లో అంపైర్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని నాటౌట్ ప్రకటించాడు. ఇక్కడే అసలు సమస్య మొదలైంది. ఐసీసీ నియమం ప్రకారం అంపైర్ అవుట్ అని వేలు ఎత్తగానే ఆ బంతి డెడ్ అయినట్లు లెక్క. దీంతో రాణా తీసిన ఆ ఒక్క పరుగును స్కోరు బోర్డులో చేర్చలేదు. ఒకవేళ ఆ రన్ ఇచ్చి ఉంటే మ్యాచ్ టై అయ్యేది లేదా ఢిల్లీ గెలిచేది. ఈ నిబంధనను మార్చాలని ఎప్పటి నుంచో మొత్తుకుంటున్నా, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ పట్టించుకోకపోవడం ఇప్పుడు ఢిల్లీకి శాపంగా మారింది. కేవలం రూల్ మాత్రమే కాదు, ఆఖరి ఓవర్లో డేవిడ్ మిల్లర్ తీసుకున్న నిర్ణయం కూడా అందరినీ విస్మయానికి గురిచేసింది. ఢిల్లీ గెలవాలంటే చివరి ఓవర్లో 13 పరుగులు కావాలి. మిల్లర్ అప్పటికే మంచి ఊపులో ఉన్నాడు. చివరి రెండు బంతులకు 2 పరుగులు అవసరమైన దశలో.. ప్రసిద్ధ్ కృష్ణ వేసిన ఐదో బంతిని మిల్లర్ ఆడాడు. కానీ విచిత్రంగా ఆయన పరుగు తీయడానికి నిరాకరించాడు. తనే స్ట్రైకింగ్‌లో ఉండి చివరి బంతికి ఫోర్ లేదా సిక్స్ కొట్టి గెలిపించాలనే అతివిశ్వాసంతో ఆయన పరుగు తీయలేదు. కనీసం ఆ రన్ తీసుంటే స్కోరు సమమయ్యేది. చివరి బంతికి 2 పరుగులు కావాలి. మిల్లర్ కనీసం బంతిని తాకలేకపోయాడు. కనీసం బై రన్ తీసి మ్యాచ్‌ను టై చేద్దామని నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న కుల్దీప్ యాదవ్ వేగంగా పరిగెత్తాడు. కానీ వికెట్ కీపర్ జోస్ బట్లర్ అప్రమత్తంగా ఉండి కుల్దీప్‌ను రన్ అవుట్ చేశాడు. దీంతో గెలుపు ముంగిట ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ ఒక్క పరుగు తేడాతో ఓటమిని చవిచూసింది. 210 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చివరి వరకు పోరాడినప్పటికీ, అదృష్టం ఢిల్లీ వైపు లేదు. ఈ మ్యాచ్ ఫలితం తర్వాత ఐపీఎల్ నిబంధనలపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అంపైర్ తప్పుడు నిర్ణయం వల్ల ఒక పరుగు కోల్పోవడం ఏ రకమైన న్యాయమని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ప్రముఖ స్టాండప్ కమెడియన్ అభిజిత్ గంగూలీ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు.

# డేవిడ్ మిల్లర్‌కు అండగా సునీల్ గవాస్కర్



ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్‌కు భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అండగా నిలిచారు. మ్యాచ్ గెలిపించాలనే అతని ఉద్దేశాన్ని తప్పుబట్టలేమని సన్నీ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో బుధవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఒక్క పరుగు తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఢిల్లీ విజయానికి చివరి రెండు బంతుల్లో రెండు పరుగులు అవసరం కాగా.. ఐదో బంతిని లెగ్ సైడ్‌కు ఆడిన డేవిడ్ మిల్లర్ సింగిల్‌కు నిరాకరించాడు. దాంతో నాన్ స్ట్రైకర్ కుల్దీప్ యాదవ్ క్రీజు వరకు వచ్చి వెనక్కి వెళ్లిపోయాడు. ఆఖరి బంతిని మిల్లర్ కనెక్ట్ చేయలేకపోవడంతో సింగిల్‌కు ప్రయత్నించిన కుల్దీప్ యాదవ్ రనౌట్ అయ్యాడు. దాంతో గెలవాల్సిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఒక్క పరుగు తేడాతో ఓటమిపాలైంది. డేవిడ్ మిల్లర్ చేసిన తప్పిదం కారణంగానే ఢిల్లీ క్యాపిటల్స్ ఓటమిపాలైందని అతనిపై ఫ్యాన్స్ మండిపడ్డారు. మిల్లర్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడని కూడా ఆరోపించారు. మిల్లర్ ఆ సింగిల్ తీసి ఉంటే మ్యాచ్ డ్రా అయ్యేదని, ఆ తర్వాత కుల్దీప్ అయినా సూపర్ ఓవర్‌కు దారి తీసేదని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఈ మ్యాచ్‌లో డేవిడ్ మిల్లర్ గాయంతోనే ఆడి 20 బంతుల్లో 41 పరుగులతో అజేయంగా నిలిచి ఢిల్లీ క్యాపిటల్స్‌ను గెలుపు అంచులకు చేర్చినప్పటికీ, చివరి అడుగులో తడబడ్డాడు. అయితే మిల్లర్‌పై వస్తున్న విమర్శలను సునీల్ గవాస్కర్ తప్పుబట్టారు. సూపర్ ఫామ్‌లో ఉన్న మిల్లర్.. మ్యాచ్‌ను తానే పూర్తి చేయగలనని నమ్మాడని గవాస్కర్ అభిప్రాయపడ్డారు. మిల్లర్ ఉద్దేశాన్ని తప్పుబట్టలేమని పేర్కొన్నారు. అధికారిక బ్రాడ్‌కాస్టర్ జియో హాట్‌స్టార్ షోలో మాట్లాడుతూ.. మిల్లర్‌కు అండగా నిలిచారు.'డేవిడ్ మిల్లర్ తన సామర్థ్యాన్ని నమ్మాడు. అతను అద్భుతంగా బంతిని హిట్ చేశాడు. మ్యాచ్‌ను ముగించగలనని అనుకున్నాడు. అతని ఉద్దేశాన్ని మనం తప్పుపట్టలేం. సిద్ధ్ కృష్ణ సరైన ఎత్తులో అద్భుతమైన స్లో బౌన్సర్‌ను వేయడంతో బంతిని కనెక్ట్ చేయడం కష్టమైంది. ఒత్తిడిలో ఇలా జరగడం సర్వ సాధారణం.'అని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. గేమ్ అవేర్‌నెస్ ఎంత ముఖ్యమో వివరించిన గవాస్కర్.. 1986లో ఆస్ట్రేలియాతో జరిగిన టై టెస్ట్‌ను గుర్తు చేసుకున్నారు. ఆ మ్యాచ్‌లో రవిశాస్త్రి కీలక సమయంలో సింగిల్ తీసి స్కోరును సమం చేశాడని చెప్పారు. 'ఇక్కడే గేమ్ అవేర్‌నెస్ చాలా కీలకం అవుతుంది. 1986లో ఆస్ట్రేలియాతో జరిగిన ఆ టై టెస్ట్‌లో రవిశాస్త్రి సరైన సమయంలో సింగిల్ తీసి స్కోర్‌లను సమం చేసిన తీరు నాకు గుర్తుకు వస్తుంది' అని వ్యాఖ్యానించారు. ప్రస్తుత మ్యాచ్ విషయంలో.. మిల్లర్ సింగిల్ తీసి మ్యాచ్‌ను టై చేయాల్సింది. ఆ తర్వాత కుల్దీప్ యాదవ్ సింగిల్ తీసి మ్యాచ్ గెలిపించేవాడు. క్రీజులోకి రాగానే కుల్దీప్ యాదవ్ చేసింది ఇదే. క్విక్ సింగిల్ తీసి మిల్లర్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. కుల్దీప్‌పై మి

# తప్పుడు బంతితో అతన్ని డకౌట్ చేశా

## గుజరాత్ టైటాన్స్ స్పిన్ సెన్సేషన్ రషీద్ ఖాన్



గుజరాత్ టైటాన్స్ స్పిన్ సెన్సేషన్, అఫ్గాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ తిరిగి ఫామ్ అందుకున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో రషీద్ ఖాన్(3/17) వికెట్లతో గుజరాత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ విన్నర్, ఇన్ ఫామ్ బ్యాటర్ సమీర్ రిజ్వీతో పాటు నితీష్ రాణా, కెప్టెన్ అక్షర్ పటేల్‌లను రషీద్ తన స్పిన్‌తో బోల్తా కొట్టించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.సమీర్ రిజ్వీని క్లీన్ బౌల్డ్ చేసిన విధానం ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. సుదీర్ఘ విరామం తర్వాత మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చడంపై రషీద్ ఖాన్ సంతోషం వ్యక్తం చేశాడు. సమీర్ రిజ్వీని రాంగ్ డెలివరీతో బోల్తా కొట్టించానని చెప్పిన రషీద్.. అక్షర్ పటేల్ వికెట్ కోసం ముందే ప్లాన్ చేశానని వెల్లడించాడు.'ఈ మ్యాచ్ సాగిన విధానం చాలా సంతోషాన్నిచ్చింది. ఈ ఉత్కంఠ పోరులో గెలవడం మరింత ఆనందాన్ని ఇచ్చింది. ఈ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు నాకు చాలా ప్రత్యేకం. గత 7-8 నెలల విరామం తర్వాత రీఎంట్రీ ఇవ్వడం, మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేయడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం నా శరీరం బాగా సహకరిస్తోంది. నా ఆత్మవిశ్వాసం కూడా రెట్టింపు అయ్యింది. సరైన ప్రదేశాల్లో బంతులు వేస్తూ రెండు వైపులా స్పిన్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను.ఈ మ్యాచ్‌లో నా బెస్ట్ వికెట్ సమీర్ రిజ్వీని ఔట్ చేయడమే. చాలా రోజుల తర్వాత నాకు ఇలాంటి వికెట్ దక్కింది. ఒక లెగ్ స్పిన్నర్‌గా.. రాంగ్ డెలివరీ(గూగ్లీ)తో బ్యాటర్‌ను బోల్తా కొట్టించి వికెట్ తీయడం అనేది ఎప్పుడూ గొప్ప అనుభూతే. ఇది నాకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది.అక్షర్ పటేల్ వికెట్ కోసం ప్రాక్టీస్‌లోనే ప్లాన్ చేశాను. నేను ఆఖరి ఓవర్ వేస్తున్నప్పుడు అక్షర్ పటేల్ క్రీజులో ఉంటే.. రిస్క్ తీసుకోవాలనుకున్నాను. అతను బౌండరీ బాదినా.. వికెట్ తీయడమే ముఖ్యమని భావించాను. సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బంతిని వేయడంతో అతని వికెట్ దక్కింది. ఇది అత్యంత ఉత్కంఠభరితమైన మ్యాచ్‌ల్లో ఒకటి. గత నాలుగైదు ఏళ్లుగా గుజరాత్ టైటాన్స్ జట్టు ఇలాంటి క్లోజ్ గేమ్స్‌లో భాగమవుతూనే ఉంది. దాంతో చివర్లో భావోద్వేగాలను అదుపు చేసుకోగలిగాం. ప్రతి బంతిపై ఏకాగ్రత పెట్టడం, మన వంతు వంద శాతం కష్టపడటం, బ్యాటర్ కొట్టడానికి కష్టమయ్యే బంతులు వేయడంపైనే మేం దృష్టి పెట్టాం.

# ఐపీఎల్‌లో సరికొత్త రూల్!



సాధారణంగా ఐపీల్ మ్యాచ్‌ల సమయంలో డగౌట్‌లో ఉండే ఆటగాళ్లు పదే పే మైదానంలోకి రావడం చూస్తూనే ఉంటాం. డ్రింక్స్ అందించడానికో, బ్యాట్లు మార్చడానికో, లేదా కోచ్ చెప్పే సమాచారాన్ని చేరవేయడానికో వస్తూ ఉంటారు. అయితే దీని వల్ల మ్యాచ్ సమయం వృథా అవుతుందని గ్రహించిన బీసీసీ సరికొత్త రూల్స్ తీసుకొచ్చింది. ఇందులో భాగంగా మ్యాచ్ ప్లేయింగ్ కండిషన్స్‌లో మార్పులు చేసింది. బీసీసీఐ తాజాగా ఫ్రాంచైజీలకు పంపిన సమాచారం ప్రకారం... మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇచ్చిన టీమ్ షీట్‌లో చెప్పిన 16 మంది ఆటగాళ్లకు మాత్రమే అంటే 11మంది జట్టు సభ్యులు ఐదుగురు సబ్‌స్టిట్యూట్లకు మాత్రమే మైదానంతో సంబంధం ఉంటుంది. ఈ 16 మందిలో లేని మిగతా స్క్వాడ్ సభ్యులలు ఎవరూ కూడా ఆట జరుగుతున్న సమయంలో మైదానంలోకి అడుగు పెట్టడానికి లేదు. సాధారణంగా రిజర్వ్ ప్లేయర్లు డ్రింక్స్ లేదా సమాచారాన్ని తీసుకెళ్తుంటారు. కానీ కొత్త రూల్స్ ప్రకారం టీమ్ షీట్‌లో లేని ఆటగాళ్లు డ్రింక్స్, బ్యాట్లు లేదా ఎలాంటి సందేశాలు పట్టుకొని రావడానికి లేదు. మ్యాచ్ జరుగుతున్న టైంలో కేవలం ఐదుగురు సబ్‌స్టిట్యూట్ ఆటగాళ్లు మాత్రమే మైదానం చుట్టూ తిరగడానికి అనుమతి ఉంటుంది. మిగిలిన వారు కచ్చితంగా డగౌట్‌కే పరిమితం కావాలి. వారు బౌండరీ లైన్, ఎల్ఈడీ అడ్వర్టైజింగ్ బోర్డుల మధ్య తిరగడానికి లేదు. మైదానం లోపల లేదా బౌండరీ పరిసరాల్లో ఉండే సబ్‌స్టిట్యూట్ ఆటగాళ్లు కచ్చితంగా టీమ్ ట్రైనింగ్ బిబ్స్ ధరించాలి. ఇది వారి ఆడుతున్న ఆటగాళ్ల నుంచి వేరుగా గుర్తించడానికి సహాయపడుతుంది. ఈ కొత్త మార్పులు ఇప్పటికే ఉన్న మ్యాచ్ ప్లేయింగ్ కండిషన్స్‌లోని క్లాజ్ 11.5.2, 24.1.4లకు అదనంగా చేర్చారు. క్లాజ్ 11.5.2 ప్రకారం వికెట్ పడినప్పుడు లేదా బౌండరీ వద్ద మాత్రమే సమయం వృథా కాకుండా డ్రింక్స్ అందించాలి. అంపైర్ల అనుమతి లేకుండా కూల్స్ డ్రింక్స్ మైదానంలోకి తీసుకురాకూడదు. క్లాజ్ 24.1.4 ప్రకారం మ్యాచ్‌లో ఆడని ఆటగాళ్లు మైదాన ప్రాంతంలో ఉన్నప్పుడు తప్పనిసరిగా బిబ్స్ ధరించాలని స్పష్టం చేస్తుంది. ఈ రూల్ వల్ల జట్ల వ్యూహాలై ప్రభావం పడే అవకాశం ఉంది.

# చెన్నై జట్టును తక్కువ అంచనా వేయలేం



## సన్‌రైజర్స్ స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్

ఐపీఎల్ 2026 సీజన్ రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే 13 మ్యాచ్‌లు ముగియగా, జట్ల మధ్య పోరు హోరాహోరీగా మారుతోంది. ఈ క్రమంలో ఏప్రిల్ 18న హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ , చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య బిగ్ ఫైట్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు అందరి ఫోకస్ ఎంఎస్ ధోనీపైనే ఉంది. గాయం కారణంగా ధోనీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ నేపథ్యంలో సన్‌రైజర్స్ స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ చెన్నై జట్టుపై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధోనీ లేకపోవడం సీఎస్‌కే బలాన్ని తగ్గిస్తుందని తాను భావించడం లేదని క్లాసెన్ స్పష్టం చేశారు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఐపీఎల్‌లో అద్భుతమైన రికార్డు ఉందని, వారు ఎప్పుడూ పటిష్ఠమైన జట్టుగానే బరిలోకి దిగుతారని హెన్రిచ్ క్లాసెన్ పేర్కొన్నారు. "ధోనీ మైదానంలో లేనంత మాత్రాన ఆ జట్టు బలహీనపడదు. వారి సెటప్‌లో ఉన్న ప్రతి ఆటగాడు ప్రతిభావంతుడే. విదేశీ ఆటగాళ్లతో పాటు స్వదేశీ కుర్రాళ్లు కూడా మ్యాచ్‌ను గెలిపించగలరు" అని క్లాసెన్ అభిప్రాయపడ్డారు. జియోస్టార్ ప్రెస్ రూమ్‌లో జరిగిన ఇంటర్వ్యూలో ఆయన సీఎస్‌కే జట్టుపై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ధోనీ లేకపోవడం వల్ల తమ పని సులభం అవుతుందని తాము అనుకోవడం లేదని ఆయన తెలిపారు.చెన్నై సూపర్ కింగ్స్ జట్టును మరో కీలక ఆటగాడి రాకతో మరింత బలం పెరిగినట్లయ్యింది. దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్ గాయం నుంచి కోలుకుని జట్టుతో చేరబోతున్నాడని క్లాసెన్ వెల్లడించారు. ధోనీలాగే బ్రెవిస్ కూడా ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడటం వల్ల మొదటి మూడు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. బ్రెవిస్ మిడిల్ ఆర్డర్‌లో వస్తే చెన్నై బ్యాటింగ్ మరింత బలోపేతం అవుతుందని, అది తమ బౌలర్లకు సవాల్‌గా మారుతుందని క్లాసెన్ చెప్పుకొచ్చారు. క్లాసెన్ తన సొంత దేశపు ఆటగాడైన బ్రెవిస్ సామర్థ్యం గురించి మేనేజ్‌మెంట్‌ను హెచ్చరించారు.చెన్నై జట్టు టాప్ ఆర్డర్ గురించి మాట్లాడుతూ క్లాసెన్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ప్రస్తుత కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, కొత్తగా జట్టులో చేరిన సంజు శామ్సన్ ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో పరుగులు చేయలేదు. అయితే ఇలాంటి క్లాస్ ప్లేయర్లు ఎప్పుడైనా ఫామ్ అందుకునే అవకాశం ఉందని, వారు ఫామ్ లోకి వస్తే ఆపడం చాలా కష్టమని అన్నారు. వారు తమపై జరిగే మ్యాచ్‌లో కూడా ఫెయిల్ కావాలని తాము కోరుకుంటున్నామని, తద్వారా చెన్నైని ఒత్తిడిలోకి నెట్టవచ్చని క్లాసెన్ నవ్వుతూ వ్యాఖ్యానించారు.

# క్వార్టర్స్‌కు ఆయుష్



నింగ్బొ (చైనా) : బ్యాడ్మింటన్ ఆసియా చాంపియన్‌షిప్స్‌లో మూడో రోజు భారత్‌కు నిరాశే ఎదురైంది. రెండో రోజు ఏకపక్ష విజయాలతో ప్రిక్వార్టర్స్ చేరిన సింగిల్స్ షట్లర్లలో యువ సంచలనం ఆయుష్ శెట్టి మినహా మిగిలినవారంతా రెండో రౌండ్‌కే ఇంటిబాట పట్టారు. హెచ్ఎస్ ప్రణయ్, పీవీ సింధు, ఉన్నతి హుడా నిరాశపరిచారు. పురుషుల సింగిల్స్‌లో ప్రపంచ 20వ ర్యాంకర్ ఆయుష్.. 21-16, 21-12తో తనకంటే మెరుగైన ర్యాంకు (20) కల్గిన చైనీస్ తైపీ షట్లర్ చియు జెన్‌ను ఓడించాడు.భుజం గాయం నుంచి కోలుకుని ఇటీవలే రీఎంట్రీ ఇచ్చిన ప్రణయ్.. 12-21, 19-21తో వెంగ్ హాంగ్ యాంగ్ (చైనా) చేతిలో అపజయం పాలయ్యాడు.రెండుసార్లు ఒలింపిక్ విజేత సింధు.. 18-21, 8-21తో రెండో సీడ్ వాంగ్ జియి (చైనా) జోరు ముందు నిలువలేకపోయింది. ఉన్నతి హుడా 17-21, 9-21తో మియజకి (జపాన్) చేతిలో చిత్తైంది. మిక్స్‌డ్ డబుల్స్ ప్రిక్వార్టర్స్‌లో ధృవ్ కపిల, తనీషా క్రాస్టో జంట 13-21, 14-21తో నాలుగో సీడ్ మలేషియా జోడీ చెంగ్ టాంగ్ జీ, తౌ ఈ వీ చేతిలో ఓడింది. మహిళల డబుల్స్‌లో ప్రియా, శృతి కూడా రెండో రౌండ్‌కే నిష్క్రమించారు.

# నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్

## ఉత్తమ నటులుగా నాగచైతన్య, రష్మిక

భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్ 2026 విజేతలను ప్రకటించారు. ప్రతి ఏడాది దేశంలోని పలు భాషల చిత్ర పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఈ అవార్డులు, ఈసారి కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలుగు విభాగంలో యువసామ్రాట్ నాగచైతన్య 'తండేల్' సినిమాలో తన నటనకు గాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో ఉత్తమ నటిగా అవార్డు అందుకోనుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ తెలంగాణ గద్దర్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా గుర్తింపు పొందగా, ఇప్పుడు ఎఔఅంలో కూడా అదే కేటగిరీలో విజేతలుగా నిలవడం విశేషం. ఇక తెలుగు విభాగంలో ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి గాను ఎంపికయ్యారు. అదే సినిమాలో నటించిన మాస్టర్ రేవంత్ (బుల్లిరాజు)కు ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు లభించింది. హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకే బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలోనూ అవార్డు రావడం విశేషం. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా రామ్ జగదీష్ ('కోర్ట్') ఎంపికయ్యారు. ఇతర భాషల్లో కూడా పలువురు ప్రముఖులు అవార్డులు సొంతం చేసుకున్నారు. తమిళంలో దుల్కర్ సల్మాన్ ఉత్తమ నటుడిగా, సిమ్రాన్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. కన్నడలో రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో ఉత్తమ నటుడు, దర్శకుడు అవార్డులు అందుకోగా, అదే సినిమా ఉత్తమ చిత్రంగా కూడా నిలిచింది. మలయాళంలో నివిన్ పౌలీ ఉత్తమ నటుడిగా నిలిచారు. హిందీలో రణవీర్ సింగ్ ఉత్తమ నటుడిగా, యామీ గౌతమ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 16న ముంబైలో జరగనుంది. ఈ వేడుకకు టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి మరియు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ హోస్టులుగా వ్యవహరించనున్నారు. సీనియర్ నటి రేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.






# 'డెకాయిట్'తో కొంచెం రొమాన్స్ .. మరి కొంచెం యాక్షన్ : మృణాల్!

వెండితెరపై బంగారు తీగలా కనిపించే హీరోయిన్స్ ను చూస్తూ ప్రేక్షకులు కదలడం మరిచిపోతుంటారు .. ఒక్కోసారి కథను కూడా మరిచిపోతుంటారు. హీరోయిన్స్ గ్లామరస్ గా కనిపించాలనే ఆడియన్స్ కోరుకుంటారు. ఇక పాత్రను బట్టి వాళ్ల నటన కనెక్ట్ కావడం .. కాకపోవడం జరుగుతూ ఉంటుంది. అయితే హీరోయిన్స్ మాత్రం గ్లామరస్ గా కనిపించడం కంటే, కాస్త బరువైన .. లోతైన పాత్రలను చేయడానికే ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు. అలాంటి ఒక డిఫరెంట్ రోల్ తనకి 'డెకాయిట్'లో లభించినందుకు మృణాల్ ఠాకూర్ చాలా మురిసిపోతోంది. అడివి శేష్ జోడీగా ఆమె చేసిన ఈ సినిమా, రేపు విడుదలవుతోంది. ఈ సినిమాలో తన పాత్ర చాలా లోతైనదిగా కనిపిస్తుందని ఆమె ఇంటర్వ్యూలలో చెబుతూ వచ్చారు. ఒక పాపకు తల్లిగా తాను కనిపిస్తాననీ, బరువైన ఆ పాత్ర సహజత్వానికి చాలా దగ్గరగా ఉండటం వలన, వెంటనే ఆ పాత్రలో లీనమైపోయేదానినని అన్నారు. ఇక ఈ సినిమాలో రొమాన్స్ తో పాటు యాక్షన్ దృశ్యాలలోను తాను నటించానని చెప్పారు. ఈ రెండింటిలో రొమాన్స్ సీన్స్ లో చేయడమే తనకి కష్టంగా తోచిందని అన్నారు. మృణాల్ ఠాకూర్ లో మంచి నటి ఉందనే విషయాన్ని 'సీతారామం' నిరూపించింది. ఆ సినిమా ఆమెకి సక్సెస్ తో పాటు, మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆ తరువాత ఆమె చేసిన సినిమాలేవీ మళ్లీ ఆ స్థాయిలో మాట్లాడుకునేలా చేయలేకపోయాయి. 'ది ఫ్యామిలీ స్టార్' ఆమె అభిమానులను బాగా నిరాశపరిచింది. ఆ తరువాత ఆమె నుంచి వస్తున్న ఈ సినిమా, భారీ హిట్ అందుకోవడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది.

# రేణు దేశాయ్‌పై అసభ్యకర కామెంట్..

## గుంటూరు వ్యక్తి అరెస్ట్




నటి రేణు దేశాయ్ సోషల్ మీడియా రీల్‌పై అసభ్యకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్య పోస్ట్ చేసినందుకు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన ఓ వ్యక్తిని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న వేధింపులపై రేణు దేశాయ్ ఇటీవల చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు.

చెన్నయ్య రుంజాల అనే వ్యక్తి తన యూట్యూబ్ ఖాతా నుంచి రేణు దేశాయ్ రీల్‌ను చూసి, దానిపై అనుచిత వ్యాఖ్య చేసినట్లు సైబర్ క్రైమ్ పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించారు. నిందితుడు గుంటూరులో ఉన్నట్లు తెలుసుకుని, అక్కడికి వెళ్లి అతడిని అదుపులోకి తీసుకుని గచ్చిబౌలిలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో నిందితుడు తన ఫోన్ నుంచే ఆ కామెంట్ పెట్టినట్లు అంగీకరించాడు.

ఆన్‌లైన్‌లో తనపై అసభ్యకరంగా మాట్లాడుతున్న వారిపై, తన వ్యక్తిగత జీవితంలోకి చొరబడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రేణు దేశాయ్ ఈ నెల ప్రారంభంలో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో విడాకులైనప్పటి నుంచి తాను వేధింపులు ఎదుర్కొంటున్నానని ఆమె గతంలో తెలిపారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అసభ్యకరమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయవద్దని అధికారులు హెచ్చరించారు. అభ్యంతరకరమైన కంటెంట్ పోస్ట్ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సైబర్ నేరాల గురించి 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# రాకాలో అల్లు ద్విపాత్రాభినయనం

## రమ్యకృష్ణ కూడా కీ రోల్




అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పుకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది. ఈ చిత్రంలో దీపిక పదుకొణెళి ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరోవైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుక్‌పై స్పందించిన రమ్యకృష్ణ.. 'పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి' అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం విడుదలైన రూపం ప్రతినాయక పాత్రదేనని చెబుతున్నారు. ఈ చిత్రంలో ఒకరి కంటే ఎక్కువ కథానాయికలు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. సమంత రూత్ ప్రభు, రష్మిక మంధాన పేర్లు వినిపిస్తున్నప్పటికీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇక 'రాకా' అనే పదానికి రాక్షసుడు, పౌర్ణమి చంద్రుడు వంటి అర్థాలున్నాయి. ఈ చిత్రంలో నాయకుడి లోపల ఉన్న చీకటి, విధ్వంసక శక్తిని చూపించేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. విజ్ఞానకథాంశం, అసాధారణ శక్తుల నేపథ్యంతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారు.


--------

# హారర్ కామెడీతో కొరియన్ కనకరాజు

వరుణ్ తేజ్ కథానాయకుడిగా రానున్న చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితికా నాయక్ కథానాయిక. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ కథకి ఇండియా – కొరియా నేపథ్యాన్ని జోడించి రూపొందిస్తున్న చిత్రమిది. తమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇస్తూ టీమ్ ఫన్నీ వీడియోను విడుదల చేశారు. ఏప్రిల్ 11న ఈ పాటను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సాంగ్స్ 'ఓజీ' స్థాయిలో ఉండాలని తమన్‌తో వరుణ్‌తేజ్ సరదాగా చెప్పారు.




# పెద్దిలో పాట కోసం నాయికాన్వేషణ



రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలోని ప్రత్యేకగీతాన్ని త్వరలోనే తెరకెక్కించ నున్నారు. అందుకు సంబంధించిన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆ గీతంలో రామ్‌చరణ్‌తో కలిసి ఆడిపాడే కథానాయికని ఎంపిక చేయడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఇప్పటికే పలువురు కథానాయికల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా... తెలుగమ్మాయి మానస వారణాసి కూడా ఈ రేసులోకి వచ్చింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ఆకట్టుకున్నారు మానస వారణాసి. చిత్రబృందం పరిశీలనలో ఆమె పేరు ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా విడుదల తేదీపైన త్వరలోనే స్పష్టత రానుంది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com